తా. బృహస్పతి కన్యకజన్మలగ్నమునకైనను, జన్మచంద్రలగ్నమునకైనను ౮ - ౧౨ - ౧ - స్థానములయందున్నఁ గన్యక విధవ యగుననియును, వరునిజన్మలగ్నమునకు 3 - ౬ - స్థానములయందున్న మృతభార్యావంతుఁడగుననియు, ౪ - ౧౦ - స్థానములయందున్న దంపతులు దుఃఖవంతులగుదురనియు, ౨-౫-౭ ౯-౧౧-స్థానము లందున్న శుభకరుండగుననియుఁ దెలిసికొనవలెను. ఇదియుఁగాక దంపతులకు రవిచంద్రబృహస్పతితారాబలము లవశ్యముగాఁ జూడవలసినది. సూర్యచంద్రబృహస్పతు లనిష్టస్థానమం దుండిరేని జపహోమదానాదులచే సంతుష్టులఁ గావించిన శుభప్రదు లగుదురు.

అవ. అథ ద్వాభ్యాం శ్లోకాభ్యాం ఏకోదరాణాంవివాహనిషేధ మాహ, —

ఏకస్యాపి సుతాద్వయం న విహితం నాప్యేకజన్మద్వయో
రేకస్మిన్నుదయే ద్వయోశ్చ పరయోర్దద్యాన్న పుత్రీద్వయమ్,
పుత్రీపుత్రశుభద్వయం న యుగపత్కార్యం న పుత్రద్వయో
రుద్వాహవ్రతయుగ్మమేకభవనే నాప్యన్యయోస్సద్వయమ్. 60

వ్యా.—ఏకస్యేతి. ఏకస్య పుంసః సుతాద్వయం ఏకోదరకన్యాద్వయం న విహితం న యోగ్యం, న దేయమితి యావత్. ఏకజన్మద్వయోః ఏకోదరయోః, ద్వయోః పరయోరపి సుతాద్వయం పుత్రీద్వయమపి న విహితం. ఏకస్మిన్నుదయే ఏకలగ్నే, ద్వయోః భిన్నోదరయోః పరయోః. పుత్రీద్వయం న దద్యాత్. పుత్రీపుత్రశుభద్వయం ఏకోదరయోః పుత్రీపుత్రయోః వివాహద్వయం యుగపత్ ఏకలగ్నే న కార్యం. పుత్రయోః ఉద్వాహవ్రతయుగ్మం వివాహయుగ్మం ఉపనయనయుగ్మం వా యుగపన్న కార్యం. కించ ఉద్వాహశ్చ వ్రతంచ ఉద్వాహవ్రతే తయోః యుగ్మం, ఏకలగ్నే ఏకగృహేచ అన్యయోర్భిన్నోదరయోరపి తద్ద్వయం వివాహద్వయం ఉపనయనద్వయం వా ఏకలగ్నే న కార్యం అపద్వయే విశేషః, 'ఏకోదరోద్భవసుతాసుతయోర్వివాహం మాసాంతరే మనువసిష్ఠపరాశరాద్యాః, ఇచ్ఛంతి మంగళమథాశువదంతి గర్గాః కేచిత్త్రిథైవ దివసేఽప్యుదయప్రభేదే' అపరో విశేషః. 'ఏకలగ్నేపి భిన్నాంశే వసిష్ఠాత్రిపరాశరాః, తయోర్వివాహమిచ్ఛంతి పృథగ్గార్గ్యమతేఽథ మంటపే శుభకృత్పుత్రికోద్వాహో త్వప్యాచ్చ త్వపుత్రకరగ్రహః, ఏకతత్ఫాల్గునపిప్రాహ భార్గవో భిన్నవేళయా'. బార్హస్పత్యే 'ఏకస్మిన్ దివసే హ్యేకలగ్నే భిన్నాంశకే తయోః ఏకగర్భోద్భవయోస్సత్ర వివాహశ్శుభకృద్భవేత్' యామళవిషయేతు, 'ఏకస్మిన్ వత్సరే చైకవాసరే మంటపేఽపిచ, కర్తవ్యం మంగళం స్వస్రోర్భ్రాత్రోర్యమళజాతయోః, గణేశక్రియమాణానాం యుగపన్మాతృపూజనం, నాందీముఖం వేదికం హోమమంత్రాః పృథక్ పృథక్'.

ఈ రెండు శ్లోకములచే సహోదరుల కేకకాలవివాహమును నిషేధించుచున్నాఁడు —

తా ఒకవరునికి ఇరువురు సహోదరకన్యకల నీయఁగూడదనియు నన్నదమ్ములకు నక్కసెల్లెండ్ర నీయఁగూడదనియు, నొకలగ్నమందు భిన్నోదరులకైనను కన్యకాద్వయము నియ్యఁగూడదనియు, నొకలగ్నమందుఁ బుత్రీపుత్రులకు వివాహముచేయఁగూడదనియు, సోదరులకు రెండువివాహములుగాని [illegible] నములుగాని చేయఁగూడదనియు, నొకనికి [illegible] నము నొకనికి వివాహము నొకగృహమం దొకలగ్నమందుఁ జేయఁగూడదనియు, భిన్నోదరులకైన నొకలగ్నమం దొకవేదికయందుఁ జేయఁగూడదనియు భావము [illegible] వివరముమై మన్వా

దులు కొందఱు మాసాంతరమందుఁ జేయవచ్చుననియుఁ గొందఱు లగ్నాంతరమందుఁ జేయవచ్చుననియుఁ గొంద ఱొకలగ్నమం దంశాంతరమం దన్యగ్రామమందుఁ జేయవచ్చుననియుఁ గొందఱు పుత్రికావివాహానంతరమందుఁ బుత్రవివాహముఁ జేయవచ్చుననియు నముడలవిషయమై యేకకాలమందే చేయవలయు ననియు చెప్పియున్నారు.

పుత్రీపాణినిపీడనాచ్చ పరత స్సూనో ర్వివాహ శ్శుభో
నాన్య త్పుత్రకరగ్రహాత్తు న కి మ ప్యుద్వాహ ఏవ వ్రతాత్,
నాన్యత్పూర్వ మృతుత్రయా త్స్వశరది హ్యేకోదరాణా మయం
ప్రత్యుద్వాహవిధి స్తయోర్న శుభకృ చ్ఛ్లోకేఽత్రపూర్వత్ర చ 61

వ్యా —పుత్రీతి. పుత్రీపాణినిపీడనాత్ దుహితృవివాహాత్, పరతః అనంతరం, సూనోః పుత్రస్య, వివాహశ్శుభః. పుత్రకరగ్రహాత్ పుత్రవివాహానంతరం, అన్యత్పుత్రికావివాహః పుత్రోపనయనాదికం, నశుభకృత్. వ్రతాత్ పుత్రోపనయనానంతరం, ఉద్వాహ ఏవశుభః. న కిమపి, పునరుపనయనాదికం నశుభ మిత్యర్థః. స్వశరదివివాహసంవత్సరే, 'సంవత్సరో వత్సరోఽబ్దో హాయనోఽస్త్రీశర త్సమా' ఇత్యమరః. ఋతుత్రయాత్ షాణ్మాసాత్పూర్వ మేకోదరాణామన్యత్ ఉపనయనంనశుభం.అయం ప్రత్యుద్వాహవిధిః వివాహవిధిఃతయో ర్నశుభకృ దితి అత్ర శ్లోకే పూర్వత్రచ పూర్వశ్లోకే చోక్తః అత్రిస్వశరదిత్యనేన అబ్దభేదేతు శుభకృదితి గమ్యతే, ఉక్తంచ, 'ఫాల్గునే చైత్రమాసేతు పుత్రోద్వాహోపనాయనే, అబ్దభేదా త్ప్రకుర్వీత ఋతుత్రయవిడంబన' మితి.

తా. ఏకకాలమందుఁ బుత్రపుత్రికావివాహములలోఁ బుత్రికావివాహానంతరము పుత్రవివాహము ముఖ్యమనియుఁ, బుత్రవివాహానంతరమందుఁ బుత్రికావివాహమైనను బుత్రోపనయనమైనఁ జేయఁగూడదనియునుఁ, బుత్రోపనయనానంతరమందుఁ బుత్రికావివాహము శుభకరమనియుఁ, బుత్రవివాహముచేసినసంవత్సరమందు ౬ - నెలల పర్యంత మేకోదరుల కుపనయనాదు లశుభకరములు. (పుంజేయు నీవివాహవిధి యాక్రమమున నాసంవత్సరమందు ౬ - నెలలు చేయఁగూడదని చెప్పఁబడినను సంవత్సరభేదమైన పక్షమందు నీచెప్పఁబడిన పరిమితి లేకయే వివాహాదులు చేయుట యుక్తముగాన ఫాల్గున

మాసమందు వివాహమును జేసి చైత్రమాసమందు మరల నేప్రయోజనమైన చేయవచ్చును.

అవ. అథ వివాహయోగ్యాయోగ్యసంబంధ మాహ.—

చాతుర్థీం చ వధూం చతుర్థపురుష స్తాం పంచమీం చోద్వహే
న్నోషష్ఠీంతు సముద్వహేత్తు యువతీం నో పంచమీం పంచమః,
తార్తీయీం తు వధూం తృతీయపురుష స్తా ముద్వహే న్నోద్వహే
దిత్యన్యే ప్రవదంతి సప్తమజనా దూర్ధ్వం పరేషా మివ. 62

వ్యా.—చాతుర్థీ మితి. చతుర్థపురుషః కూటస్థాత్ చతుర్థపురుషః, చాతుర్థీం వధూం స్త్రియముద్వహేత్. కించ చతుర్థ ఏవపంచమీం కూటస్థాత్పంచమీం, తాంవధూం చ, ఉద్వహేత్. కింతు చతుర్థః, షష్ఠీం యువతీంతు, నోసముద్వహే త్పంచమః పంచమపురుషః, పంచమీం యువతీం, నోసముద్వహే, త్తృతీయపురుషః తార్తీయీం తృతీయవధూం చ ఉద్వహేత్, నోద్వహేదిత్యన్యే. తృతీయః తార్తీయీం నోద్వహే దితి కేచిత్ ప్రవదంతీత్యర్థః ఇయం వ్యవస్థా సప్తమజనా త్సప్తమపురుషపర్యంతం, సప్తమజనాదూర్ధ్వంతుపరేషా మివ సపిండానా మివ సంబంధః నోపంచమీంపంచమ ఇత్యత్ర విశేషో ద్రష్టవ్యః 'పంచమః పంచమీం కన్యాం నోద్వహేదితి యద్వచః, పితృపక్షేనిషేధోఽయం మాతృపక్షేన తద్భవే' దితి.

అవ. వివాహమునకు యోగ్యాయోగ్యసంబంధములఁ జెప్పుచున్నాఁడు.—

తా. కూటస్థపురుషుఁడు మొదలు ౪-వ పురుషుఁడు నాలవస్త్రీనిని, ౫-వస్త్రీనిని వివాహము చేయవచ్చును. చతుర్థపురుషుఁడు షష్ఠస్త్రీని వివాహము చేసుకొనఁగూడదు. పంచమపురుషునికిఁ బంచమస్త్రీని వివాహము చేయఁగూడదు. తృతీయపురుషునికిఁ దృతీయస్త్రీని వివాహము చేయవచ్చును. గూడదని కొందఱిమతము ఈచెప్పఁబడిన నియమము సప్తమపురుషపర్యంతమేగాన అనంతరము సామాన్యబంధుసంబంధమువలెనే వివాహము చేయవచ్చును. ఈపంచమస్త్రీ పంచమపురుషవివాహము తండ్రివరుసఁ గూడదనియుఁ, దల్లివరుస నుత్తమంబనియు కొందఱిమతము.

అవ. అథ గండర్క్ష జాతకన్యాఫల మాహ —

మూలాహీ ప్రభవా వధూశ్శ్వశురతత్పత్న్యో ర్నిహంతి క్రమా

దంత్యాద్యంఘ్రిసముద్భవా త్వథ భవే జ్యేష్ఠర్క్షజా శ్రేష్ఠజమ్,
ఇంద్రాగ్నిప్రభవా వివాహసమయే హంత్యేవ సా దేవరం
త్రిష్వేతేష్వపి భేషు జాతపురుషో హంతీతి కేచిజ్జగుః 63

వ్యా.—మూలేతి మూలాహిప్రభవా మూలాశ్లేషానక్షత్రజాతా, వధూః, క్రమాత్ శ్వశురతత్పత్న్యౌ మూలాజా శ్వశురం భర్తృజనకం, ఆశ్లేషజా తత్పత్నీం శ్వశ్రూం, మూలాహిప్రభవేతి కృత్స్నం మూలాశ్లేషయోః నిషేధప్రాప్తే పాదభేదేన వ్యవస్థాపయతి, అంత్యాద్యంఘ్రిసముద్భవా మూలాంత్యపాదే ఆశ్లేషాద్యపాదే సముద్భవా, వధూః శ్వశురతత్పత్న్యౌ నిహంతి అథ జ్యేష్ఠర్క్షజా శ్రేష్ఠజం భర్తృజ్యేష్ఠం నిహంతి ఇంద్రాగ్ని ప్రభవా విశాఖానక్షత్రజాతా, వధూః, వివాహసమయ ఏవ, దేవరం స్వభర్తృకనిష్ఠం, హంతి ఏతేషు త్రిషు భేషు మూలాశ్లేషాజ్యేష్ఠానక్షత్రేషు జాతః పురుషోపి పూర్వోక్తాన్ హంతీతి కేచిజ్జగుః ఊచుః. గై శబ్దే ఇతిధాతోర్లిట్. త్రిష్విత్యుపలక్షణం, విశాఖజోపి దోషకృత్. అయం న సమీచీనః పక్ష ఇత్యస్వరససూచనాయ కేచిదిత్యుక్తం 'మూలాసార్పవిశాఖాసు జ్యేష్ఠభే చోద్భవః పుమాన్. న దోషకృద్వివాహేషు స్త్రియం సర్వత్ర వర్జయేత్' ఇతి విద్యమానత్వాత్.

అవ. గండనక్షత్రమందుఁ బుట్టినవారలకు ఫలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. మూలానక్షత్రమందుఁ బుట్టినస్త్రీ మామకు కూడదనియు, ఆశ్లేషయందుఁ బుట్టినస్త్రీ యత్తకుఁ గూడదనియు, నీమూలాశ్లేషలయందుఁ గూడదని సామాన్యముగాఁ జెప్పినను మూలానక్షత్రనాల్గవపాదమందుఁబుట్టిన మామకు మారకురాలనియు, నాశ్లేష మొదటిపాదమందుఁబుట్టిన నత్తకు మారకురాలగునది విశేషంబనియు, జ్యేష్ఠానక్షత్రమందుఁ బుట్టినస్త్రీ పతిజ్యేష్ఠభ్రాతృనాశకారిణి యగుననియు, విశాఖానక్షత్రమందుఁ బుట్టినస్త్రీ వివాహకాలమందే మఱఁదికి మారకురాలనియు, నీమూలాశ్లేషాజ్యేష్ఠావిశాఖానక్షత్రములయందుఁబుట్టినపురుషుఁడు క్రిందఁ జెప్పినవారికి మారకుఁడని కొందఱు చెప్పినను స్త్రీలకుఁ గాని పురుషులకు దోషము లేదనియు భావము.

అవ. అథ శ్లోకద్వయే నైకవింశతిమహాదోషనామాన్యాహ —

యుగ పంచాంగవిశుద్ధిహీనదినకృత్సంక్రాంత్యహః పాపినాం
షడ్వర్గః కునవాంశకోఽష్టమకుజ షట్కం భృగోః కర్తరీ,

లగ్నాదష్టమ మష్టమేందు రుభయో శ్చంద్రోఽష్టరిష్ఫారిగ
శ్చంద్ర స్సగ్రహ ఏవ వారజనిత స్స్యాద్దుష్టహూర్తాభిధః. 64
ఖార్జూరిస్థసమాంఘ్రిభం గ్రహణభం చోత్పాతభం క్రూరయు
గ్ధిష్ణ్యం చాశుభవిద్ధభం విషయుతం లగ్నాస్తదోష స్తథా,
గండాంతో వ్యతిపాతవైధృతిమహాయోగా ఇతి స్వాభిధా
లగ్నస్యాప్యఖిలైకవింశతిమహాదోషా న్ప్రవక్ష్యేఽథ తాన్. 65

వ్యా.—యు ఇతి ఖార్జూరిస్థేతి చ. యః పంచాంగశుద్ధిహీన ఇత్యేకః, దినకృత్సంక్రాంత్యహ ఇత్యేకః, పాపినాం షడ్వర్గ ఇత్యేకః, శుభవాంశ ఇత్యేకః. అష్టమకుజ ఇత్యేకః, భృగోష్షట్క మిత్యేకః, కర్తరీత్యేకః, లగ్నాదష్టమమిత్యేకః, ఉభయోర్దంపత్యోరష్టమేందురిత్యేకః. చంద్రోష్టరిష్ఫారిగష్షష్ఠరిష్ఫచంద్రదోష ఇత్యేకః, చంద్రస్సగ్రహ ఇత్యేకః వారజనితదుర్ముహూర్తాభిధ ఇత్యేకః, ఖార్జూరిస్థసమాంఘ్రిభ మిత్యేకః, గ్రహణభమిత్యేకః, ఉత్పాతభమిత్యేకః, క్రూరయుగ్ధిష్ణ్య మిత్యేకః, అశుభవిద్ధభమిత్యేకః, విషయుతం విషయుతలగ్నమిత్యేకః, లగ్నాస్తదో ఇత్యేకః, గండాంత ఇత్యేకః, వ్యతీపాతవైధృతిమహాయోగ ఇత్యేక ఏవ దోష ఇత్యవిన్యస్యమంగీకార్యః. నతు భిన్నకాలికయో స్తయో రేకదినే యోగాసంభవా దితిశంకనీయమితి సర్వము పధేయం, ఏతే సర్వే మిళిత్వా ఏకవింశతిదోషా భవంతి, తాన్ శ్లోకద్వయే నోక్తా నఖిలైకవింశతిమహాదోషాన్ లగ్నస్య వక్ష్యే కథయామి

అవ రెండుశ్లోకములచే నిరువదియొకమహాదోషనామముల జెప్పుచున్నాఁడు.—

తా. పంచాంగశుద్ధిహీనమని, సంక్రాంత్యహస్సని. పాపషడ్వర్గమని, శుభవాంశమని, అష్టమకుజుఁడని, భృగుషట్కమని, కర్తరియని, లగ్నాష్టమదోషమని, అష్టమచంద్రుఁడని, షష్ఠరిష్ఫచంద్రదోషమని, చంద్రసగ్రహదోష. మని, వారజనితదుష్టహూర్తమని, ఖార్జూరికసమాంఘ్రిభంబని, గ్రహణభమని, ఉత్పాతభమని, క్రూరయుగ్ధిష్ణ్యమని, అశుభవిద్ధమని, విషయుతలగ్నమని, లగ్నాస్తదోషమని, గండాంతమని, వ్యతీపాతవైధృతిమహాయోగమని యిరువదియొకమహాదోషములవివరమును పైనదెలియఁజేయుచున్నాఁడు —

అవ. శ్లోకద్వయనిర్దిష్టానా మేకవింశతిమహాదోషాణాం స్వరూపం నిర్వక్తుం ప్రథమోపదిష్టయోః పంచాంగశుద్ధిహీనదినకృత్సంక్రాంతిదోషయో ర్లక్షణం దర్శయతి.—

దుష్టాశ్చే త్కరణర్క్షవారతిథయో యోగశ్చ తన్మేళనం
నాడ్య ష్షోడశషోడశే త్యుభయతో వర్జ్యా రవే స్సంక్రమాత్,
రాశి ష్వేవ చరేషు చైకదివస స్త్యాజ్యోఽయనే రాశివ
త్తద్రాశిం గత ఏవ తత్తదయనం ప్రాప్తో యదా భాస్కరః 66

వ్యా —దుష్టా ఇతి యేదుష్టాః కరణర్క్షవారతిథయః యోగశ్చయః తన్మేళనం తేషాం తిథివారనక్షత్రయోగకరణానాం పంచానాం మేళనంచేత్, కరణేషు భద్రః, ఋక్షేష్వనుక్తాని పుష్యాదీని, వారేషుకుజః, యోగేషు,పరిఘావ్యాఘాతాదయో వక్ష్యమాణాః, తిథిషు మాసాంతే దినపంచక ఇతిశ్లోకోక్తాః, ఏతేదుష్టాః. ఏతైర్యథాసంభవంయుక్తమేవ పంచాంగస్య దుష్టత్వం. ఏవం పంచాంగశుద్ధిహీనో దోష ఇత్యుచ్యతే. రవేస్సూర్యస్య సంక్రమాదుభయతః పూర్వం షోడశనాడ్యః పశ్చాచ్చ షోడశనాడ్యశ్చ వర్జ్యాః శుభకర్మసుత్యాజ్యాః చరేషు రాశిషుచరరాశిష్వేవ మేషకర్కటతులామకరేషు, రవిసంక్రమణేషు ఏకః దివసఃత్యాజః పూర్వం త్రింశద్ఘటికాః పరేచ త్రింశద్ఘటికాః త్యాజ్యా ఇత్యర్థః. శుభకర్మస్వితి శేషః. అయనే రాశివత్ యత్సంక్రమణే యావద్ఘటికాః యనేపి తావద్ఘటికాః త్యాజ్యా ఇత్యర్థః. భాస్కరస్సూర్యః, యదా యస్మిన్కాలే తదయదయనం ప్రాప్నోతి తదైవ తద్రాశిం గతఏవ, నసందేహ ఇత్యేవకారార్థః. ఏషః దినకృత్సంక్రాంతిదోషః.

అవ. క్రింద రెండుశ్లోకములయందుఁ జెప్పఁబడిన యేకవింశతి మహాదోషస్వరూపములం దెలియఁజేయుచున్నవాఁడై ముందుఁ బంచాంగ శుద్ధిహీనదోషలక్షణమును, సంక్రాంతిదోషలక్షణమును దెలియఁజేయుచున్నాఁడు.—

తా. అశుభకరములైన తిథివారనక్షత్రయోగకరణములుగూడినది పంచాంగశుద్ధిహీనదోషమని, శుభకర్మలవిషయమై సూర్యసంక్రమణప్రవేశమునకు ముందు వెనుక ౧౬ ఘడియలు వర్జింపవలయుననీ, సూర్యుఁడు, మేష కర్కట తులా మకర రాసులయందుఁ బ్రవేశమునకు ముందు ౩౦-ఘడియలను వెనుక ౩౦ ఘడియలను నిషేధింపవలయుననియు, అయనములకు నిషేధవిధి యీప్రకారమే యనియు, నిదే దినకృత్సంక్రాంతిదోష మనియు నెఱుఁగవలయు.

అవ. అథ పంచభిః శ్లోకైః షడ్వర్గస్వరూపం ప్రపంచయితుం ఆదౌ తావత్తదుపయోగిరాశ్యధిపతీ నాహ—

మేషో గౌర్మిథునం కుళీరమృగరాట్కన్యాతులావృశ్చికా
శ్చాపాఖ్యో మకరోఘటోఝషఇతి హ్యేతే గృహాఖ్యాఃక్రమాత్,
భౌమశ్శుక్రబుధేందుసూర్యశశిజా భృగ్వారజీవా సితా
మందో జీవ ఇతి క్రమేణ గృహపా ఏతే హి షడ్వర్గపాః. 67

వ్యా.—మేష ఇతి మేషః ప్రసిద్ధః, గౌః వృషభః, మిథునం ప్రసిద్ధం, కుళీరః కటకః, మృగరాట్ సింహః, కన్యాతులావృశ్చికాః ప్రసిద్ధాః, చాపాఖ్యో ధనుః, మకరః ప్రసిద్ధః, ఘటః కుంభః. ఝషో మీనః; ఇత్యేతే ద్వాదశరాశయః, క్రమాత్ గృహాఖ్యాః రాశిసంజ్ఞాః. 'ఆఖ్యాహ్వే అభిధానం చ నామధేయంచ నామ'చేత్యమరః భౌమశ్శుక్రబుధేందుసూర్యాః ప్రసిద్ధాః, శశిజో బుధః, 'పంచమ్యపాజీ' తిజనేర్డప్రత్యయః భృగుః శుక్రః, ఆరోఽంగారకః, జీవో గురుః, అసితశ్శనిః, మందశ్శనిః, పునర్జీవో గురుః, ఏతే ద్వాదశక్రమేణ భౌమాదిక్రమేణ, గృహపాః రాశ్యధిపాః ఏతే రాశ్యధిపతయఏవ షడ్వర్గపాః షడ్వర్గాధిపతయశ్చ. భవంతి. హీతి ప్రసిద్ధౌ. అయమర్థః మేషవృశ్చికయో ర్భౌమః, వృషభతులయో శ్శుక్రః, మిథునకన్యయో ర్బుధః, కర్కటస్యచంద్రః, సింహస్యసూర్యః, ధనుర్మీనయో ర్గురుః. మకరకుంభయోశ్శని రితి.

అవ. ఐదుశ్లోకములచే షడ్వర్గస్వరూపములఁ దెలియఁజేయుటకై షడ్వర్గోపయోగులగు రాశ్యధిపతులఁ జెప్పుచున్నాఁడు.—

తా. మేష, వృషభ, మిథున కర్కాటక, సింహ, కన్య, తుల, వృశ్చిక, ధను, మకర, కుంభ, మీనములు ౧౨ ను రాసులనియు, మేషవృశ్చికములకు నంగారకుఁడు, వృషభతులలకు శుక్రుఁడు, మిథునకన్యలకు బుధుఁడు, కర్కాటకమునకుఁ జంద్రుఁడు, సింహమునకు సూర్యుఁడు, ధనుర్మీనములకు గురువు, మకరకుంభములకు శనైశ్చరుఁడు, వీరలీక్రమమున రాశ్యధిపతులనియు వీరలే షడ్వర్గాధిపతులు.

సౌమ్యానామపి రాశయు శ్శుభగృహాః క్రూరగృహాః పాపినాం
సర్వేషాం క్రమశశ్చరస్థిర ఇతి న్యాద్విస్వభావాభిధాః,
త్రింశద్భాగమయం చ లగ్న మథ తల్లగ్నే ద్వయో ర్భాగయో
రర్కేందూ విషమే సమే శశిరవీ హోరేశ్వరౌ తౌ క్రమాత్. 68

వ్యా.—సౌమ్యానా మితి. సౌమ్యానాం శుభగ్రహాణాం సంబంధినో రాశయః శుభగృహాః శుభరాశయ ఇత్యుచ్యంతే. పాపినాం క్రూరగ్రహాణాం సంబంధినో రాశయః, క్రూరగృహాః క్రూరరాశయః సర్వేషాం ద్వాదశరాశీనాం, క్రమశః క్రమాత్, చరస్థిరద్విస్వభావా ఇత్యభిధాః చరస్థిరద్విస్వభావసంజ్ఞాః స్యుః యథా-మేషశ్చరః, వృషభః స్థిరః, మిథునం ద్విస్వభావః, ద్వౌ చరస్థిరస్వభావౌ యస్య స తథోక్తః, పూర్వార్ధస్య స్థిరరాశిసమీపత్వాత్ స్థిరత్వం, ఉత్తరార్ధస్య చరరాశిసమీపత్వా చ్చరత్వం. పునః కర్కటశ్చరః. ఏవం ద్వాదశరాశీనాం క్రమాత్ చరస్థిరద్విస్వభావత్వం యోజనీయం త్రింశద్భాగమయం త్రింశద్భాగాత్మకం, లగ్నమిత్యుచ్యతే అథ తల్లగ్నే త్రింశద్భాగాత్మకే లగ్నే ద్వయోర్భాగయోః పూర్వార్ధోత్తరార్ధయోః విషమే మేషమిథునసింహధనుఃకుంభానాం పూర్వార్ధస్య అర్కః సూర్యః హోరాధిపతిః, ఉత్తరార్ధస్య, ఇందుశ్చంద్రః. సమే వృషభకర్కటకన్యావృశ్చికమకరమీనానాం పూర్వార్ధస్య, చంద్రో హోరాధిపః, ఉత్తరార్ధస్య రవిః క్రమాత్ హోరేశ్వరౌ భవత ఇత్యవగంతవ్యమ్.

తా. సౌమ్యగ్రహసంబంధిరాసులు శుభరాసులనియు, పాపగ్రహసంబంధిరాసులు క్రూరరాసులనియు, ఈ ౧౨ రాసులలో మేషము చరమని, వృషభము స్థిరమని, మిథునము ద్విస్వభావమని యీప్రకారము ౧౨ రాసులకుఁ జూడవలెను లగ్నము ౩౦ భాగములుగలదనియు, లగ్నము రెండుభాగములుచేసిన హోరలగు నందులో మేషాదివిషమరాసులయందుఁ బ్రథమభాగము సూర్యహోర, ద్వితీయభాగము చంద్రహోర, వృషభాదిసమరాసులయందుఁ బ్రథమభాగము చంద్రహోర, ద్వితీయము సూర్యహోర, ఈరెండుగ్రహములు హోరాధిపతులు.

అవ అథ ద్రేక్కాణాధిపతీ నాహ.—

తల్లగ్నేశ సుతేశ ధర్మపతయో ద్రేక్కాణపా స్స్యు స్త్రయ
స్స్వాంత్యోపాంత్యగృహేశ్వరాఇతిజగు ర్ద్రేక్కాణపాశ్చాపరే,
కేచి త్స్వాత్మజధర్మపా ఇతి జగు ర్ద్రేక్కాణపా స్స్యు శ్చరే
ధర్మస్వాత్మజపా స్థిరే సుతనవస్వేశా ద్విరూపే గృహే. 69

వ్యా —తల్లగ్నేతి. తల్లగ్నేశసుతేశధర్మపతయః క్రమాత్ ద్రేక్కాణపాస్స్యుః- త్రింశద్భాగాత్మకస్య లగ్నస్య, తృతీయో భాగః ద్రేక్కాణశబ్దార్థః అమూ మాశయః, యస్య లగ్నస్య యోఽధిపః సఏవ ప్రథమద్రేక్కాణాధిపః. సుతేశః లగ్నాత్పంచమలగ్నాధిపో యఃసఏవద్వితీయద్రేక్కాణాధిపః, ధర్మపతిః లగ్నాన్నవమలగ్నాధిపతిర్య స్సయేవ తృతీయద్రేక్కాణాధిపతిః. స్వాంత్యోపాంత్యగృహేశ్వరాః-స్వం

లగ్నం, అంత్యోద్వాదశ, ఉపాంత్య ఏకాదశ, ఏతేషామధిపాః ఏతే త్రయః ద్రేక్కాణాధిపా ఇత్యపరేజగుః ఊచుః. గై శబ్ద ఇతి ధాతోర్వ్యాఖ్యాతాచ్ఛేలిట్. కేచిత్తు, చరే చరలగ్నేష్విత్యర్థః. స్వాత్మజధర్మాః లగ్నపంచమనవమాః పాంతిరక్షంతీతి తథోక్తాః స్థిరే స్థిరలగ్నేషు ధర్మస్వాత్మజపాః నవమప్రథమపంచమాధిపాః ద్రేక్కాణాధిపతయః, ద్విరూపే గృహే ద్విస్వభావలగ్నేషు, సుతనవస్వేశాః పంచమనవమప్రథమలగ్నాధిపతయ, ద్రేక్కాణాధిపతయస్స్యురితి జగుః.

అవ. ద్రేక్కాణాధిపతులఁ జెప్పుచున్నాఁడు.—

తా. లగ్నము మూఁడుభాగములు చేసిన ద్రేక్కాణములగు నందు లగ్నాధిపతి ప్రథమద్రేక్కాణాధిపతియు, పంచమాధిపతి ద్వితీయ ద్రేక్కాణాధిపతియు, నవమాధిపతి తృతీయద్రేక్కాణాధిపతియు నిట్లు కొందఱియభిప్రాయము. లగ్నాధిపతి ద్వాదశాధిపతి యేకాదశాధిపతులు క్రమంబుగ ద్రేక్కాణాధిపతు లని కొందఱియభిప్రాయము. లగ్నాధిప పంచమాధిప నవమాధిపతులు చరలగ్నద్రేక్కాణాధిపతులనియు, నవమాధిప లగ్నాధిప పంచమాధిపతులు స్థిరలగ్నద్రేక్కాణాధిపతులనియుఁ, బంచమాధిప నవమాధిప లగ్నాధిపతులు ద్విస్వభావలగ్న ద్రేక్కాణాధిపతు లనియు నెఱుఁగఁదగినది.

అవ నవాంశద్వాదశాంశస్వరూపం దర్శయతి.—

మేషః కర్కటక స్తులా చ మకరః స్వస్వాదయో రాశయ
స్స్వస్యస్వాత్మజధర్మయోశ్చ నవ తద్భాగా నవాంశాః క్రమాత్,
యల్లగ్నం చ తదాది సర్వనిలయా స్సద్వాదశాంశాః క్రమా
త్తత్తద్రాశ్యధిపా స్తదంశపతయ స్స్యుర్ద్వాదశాంశాభిధాః. 70

వ్యా.—మేష ఇతి. మేషః కర్కటక స్తులాచ మకరః ఏతే చత్వారో రాశయస్స్వస్వాదయ స్స్వస్వా స్స్వకీయా అంశా ఏవ ఆదయో యేషాం తే తథోక్తాః, న కేవలమేతావత్, స్వాత్మజధర్మయోశ్చ లగ్నాత్పంచమనవమయోశ్చ స్వస్యసంబంధినో అంశా ఏవ ఆదయో నవసంఖ్యాకా స్తద్భాగాః క్రమాత్ నవాంశా భవంతి ఏతదుక్తంభవతి మేషసింహధనుషాం మేషాంశ ఆదిః, కర్కటవృశ్చికమీనానాం కర్కటకాంశ ఆదిః, తులాకుంభమిథునానాం తులాంశ ఆదిః, మకరవృషభకన్యానాం మకరాంశ ఆదిః లగ్నం యద్వర్తతే తదాదిసర్వనిలయాః తదాదిద్వాదశరాశయః ప్రసిద్ధాః ద్వాదశాంశాః, తత్తద్రాశ్యధిపా స్తదంశపతయః తేషాం రాశీనాం యే అధిపాః తేషాం అంశానామపి త ఏవాధిపాః ద్వాదశాంశాభిధా స్సంజ్ఞా స్స్యుః.

అవ. నవాంశద్వాదశాంశస్వరూపములఁ జెప్పుచున్నాఁడు.—

తా. లగ్నఘడియల ౯ భాగములుచేసి నవాంశలని మేషసింహ ధనూరాసులకు మేషాదిగనవాంశ గుణింపవలయునని, కర్కటవృశ్చిక మీనములకు కర్కటకాంశ మొదలని, మకరవృషభకన్యలకు మకరాంశ మొదలని, తులాకుంభమిథునములకు తులాంశము మొదలని, లగ్నాధిపతియే నవాంశాధిపతి యని, యిది నవాంశక్రమంబని తెలియవలెను. మఱియు ద్వాదశాంశలనఁగా; లగ్నఘడియలు ౧౨ భాగములు చేయుట ద్వాదశాంశలని, యాయారాశ్యధిపతులే ద్వాదశాధిపతు లనట.

అవ. త్రింశాంశాధిపతీ నాహ.—

త్రింశాంశే ష్వధిపాః కుజార్కిగురువిట్ఛుక్రా స్త్వయుగ్మే క్రమా
ద్బాణే ష్వష్టమునీషవ స్సమగృహే త్రింశాంశపా వ్యత్యయాత్,
షడ్వర్గ స్త్వయమేవ సోఽపి శుభకృ త్సౌమ్యగ్రహాణాం భవేత్
షడ్వర్గోయది పాపినాం నిధనకృ త్సర్వేషు కర్మస్వపి. 71

వ్యా — త్రింశాంశే ష్వితి అయుగ్మే విషమరాశౌ విషయే, కుజార్కిగురువిట్ఛుక్రాః కుజశనిగురుబుధశుక్రాః, క్రమా త్రింశాంశేషు, బాణే ష్వష్టమునీషవః బాణేష్వష్ట మునీషూణా మిత్యర్థః ఏతదంశానా మధిపతయః కుజః పంచాంశానాం, శనైశ్చరశ్చ పంచాంశానాం, గురు రష్టాంశానాం, బుధస్సప్తాంశానాం, శుక్రః పంచాంశానా మధిపా ఇత్యాశయః సమగృహే సమరాశిషు తత్త్రింశాంశపాః, వ్యత్యయాత్ విలోమేన, జ్ఞేయా ఇతిశేషః తథాహి, శుక్రః పంచాంశానాం, బుధ స్సప్తాంశానాం, గురు రష్టాంశానాం, శనిః పంచాంశానాం, కుజశ్చ పంచాంశానాం, త్రింశాంశానా మధిపా ఇత్యర్థః అయమేవ శ్లోకచతుష్టయప్రతిపాదితలగ్నహోరాద్రేక్కాణనవాంశద్వాదశాంశానాం షణ్ణాం సమాహారఏవ షడ్వర్గఇత్యుచ్యతే. సోఽపి షడ్వర్గోఽపి, సౌమ్యగ్రహాణాం సంబంధీచే చ్ఛుభకృ ద్భవేత్. పాపినాం క్రూరగ్రహాణాం, షడ్వర్గోయది, సర్వేష్వపి కర్మసు శుభకర్మసు సధనకృత్. మృత్యుప్రదః.

అవ. త్రింశాంశాధిపతులఁ జెప్పుచున్నాఁడు —

తా. లగ్నము ౩౦ భాగములుచేసినఁ ద్రింశాంశలని, యందం గారక శనైశ్చరులైదైదంశలకును, గురువు ౮ అంశలకును, బుధుఁడే ౭ంశలకును, శుక్రుఁడు ౫ అంశలకును వీర లీక్రమముగ మేషాదిబేసి రాసులకధిపతు లనియును, వృషభాదిసమరాసులకు లగ్నము ౩౦ అంశ

ములలో శుక్రుఁడైదంశములకును, బుధుఁ డేడంశములకును, గురువు ౮ అంశములకును, శనైశ్చరుఁడైదంశములకును, అంగారకుఁడు ౫ అంశములకును వీరలు త్రింశాంశాధిపతులనియు, మఱియు నీపైనఁ జెప్పిన లగ్నహోరద్రేక్కాణనవాంశ ద్వాదశాంశత్రింశాంశలనెడిషడ్వర్గము, సకలకార్యములకు శుభగ్రహషడ్వర్గము శుభప్రదమనియు, పాపగ్రహషడ్వర్గము మృత్యుప్రదమనియు నెఱుఁగనగును

అవ. షడ్వర్గవిభాగక్రమ మాహ —

త్రింశద్భాగమయం చ లగ్నమితి సా హోరా తదర్ధం చ త
ద్ద్రేక్కాణస్తు తృతీయ ఏవ నవమో భాగో నవాంశః క్రమాత్,
తస్య ద్వాదశభాగ ఏవ తు తత స్సద్ద్వాదశాంశ స్తత
స్త్రింశాంశ స్త్రిదశాంశ ఏవ తు భవే త్షడ్వర్గ ఏవం క్రమః 72

వ్యా — త్రింశద్భాగమయ మితి. త్రింశద్భాగమయం త్రింశద్భాగాత్మకం లగ్నమిత్యుచ్యతే. తదర్ధం లగ్నస్యార్ధం పంచదశభాగాత్మకం, సా హోరాపూర్వోక్త హోరేత్యుచ్యతే. తద్ద్రేక్కాణస్తు తృతీయ ఏవ దశభాగాత్మకః నవమోభాగః వింశతి లిప్తాధికత్రిభాగాత్మకః నవాంశః, క్రమాద్భవతి. తస్య లగ్నస్య ద్వాదశభాగ ఏవ, సః ద్వాదశాంశః. త్రింశల్లిప్తాధికద్విభాగాత్మకః. తత స్త్రిదశాంశ ఏవ త్రిరావృత్తాః దశ త్రిదశా ఇతి యావత్. తావంతో అంశా ఏవ త్రింశాంశశ్చ భవేత్. షడ్వర్గ ఏవం ఉక్తరీత్యా క్రమః మర్యాదా బోధ్య ఇతి శేషః.

అవ. షడ్వర్గవిభాగక్రమమును జెప్పుచున్నాఁడు. —

తా. లగ్నము 30 భాగములుగలదని లగ్నార్ధము హోరయని లగ్నత్రిభాగము ద్రేక్కాణమని లగ్ననవాంశము నవాంశమని లగ్న ద్వాదశాంశము ద్వాదశాంశమని లగ్నత్రింశాంశము త్రింశాంశమనియు, ఇదే షడ్వర్గవిభాగక్రమంబు.

అవ. పుష్కరాంశవర్గోత్తమాంశా నాహ. —

భూనేత్రేఽబ్ధివిధూ జలాక్ష్యగమితో మేషాదితః పుష్కర
స్సింహాదే ర్ధనుషోఽదితస్య చ తథా నాంశత నవ్యక్రమాత్,
షడ్వర్గోఽయమిది పంచవర్గ ఇతి వా వర్గోత్తమాంశ స్త్వయం
ప్రాఙ్మధ్య శ్చరమ శ్చరాదిషు నవాంశేషూత్తమా ద్వా శుభా. 73

వ్యా —భూనే త్రేత భూరేకా, నేత్రే ద్వే, వామాంక ప్రక్షేపేణ ఏకవింశతి ర్భవతి. సర్వత్ర సంఖ్యాప్రసంగే వామాంకప్రక్షేపో బోధ్యః అబ్ధివిధూ-అబ్ధయశ్చ త్వారః, విధురేకః చతుర్దశో భాగ ఇతియావత్. జలాక్షీ-జలంచత్వారః, అక్షీద్వే చతు ర్వింశో భాగః. అగమితః సప్తమోభాగఇతియావత్. మేషాదితః మేషవృషభమిథున కర్కాటకానాం, క్రమేణపుష్కరః. మేషస్యైకవింశో భాగః, వృషభస్య చతుర్దశో భాగః, మిథునస్య చతుర్వింశో భాగః, కర్కటస్యసప్తమోభాగ ఇతి వివేకః. సింహాదేః సిం హకన్యాతులావృశ్చికానాం చతుర్ణాం క్రమాత్పూర్వవదో బోధ్యం, మీనాంతతః మీనా వధికస్యేత్యర్థః. సార్వవిభక్తిక స్తసిః. ధనురాదికస్య ధనుర్మకరకుంభమీనానామపి తథాపూర్వోక్తభాగఏవ క్రమాత్పుష్కరస్స్యాత్. షడ్వర్గో యది పుష్కరకాలే శుభ గ్రహసంబంధిషడ్వర్గో భవతి, కదాచి చ్ఛుభగ్రహసంబంధిపంచవర్గో వాభవతి, చరా దిషు చరస్థిరద్విస్వభావేషు రాశిషు, ప్రాఙ్మధ్యాశ్చరమశ్చ, వర్గోత్తమాంశాః, చరేషు ప్రథమాంశః, స్థిరేషు పంచమాంశః, ద్విస్వభావేషు నవమాంశః, వర్గోత్తమాంశ ఇత్య ర్థః. నవాంశేషుద్వౌ వృషభకర్కటకాంశౌ కునవాంశత్వేన నిషిద్ధావపి ఉత్తమా వర్గో త్తమాంశౌచే చ్ఛుభా శుభప్రదౌ. వృషభకటకయో శ్శుభగ్రహాధిపతిత్వా దితిభావః మీనాంశస్య శుభగ్రహాధిపతిత్వేఽపి వర్గోత్తమాంశోఽపి నశుభదః. ఋషమేషయో రతిగండాంతత్వేన వక్ష్యమాణత్వాత్.

అవ. పుష్కరాంశవర్గోత్తమాంశలఁ జెప్పుచున్నాఁడు.—

తా. మేషరాశిలో ౨౧-వ యంశమును వృషభములో ౪-వ యంశమును మిథునములో ౨౪-న యంశమును కటకములో ౭-వ యంశమును సింహములో ౨౧-వ యంశమును, కన్యలో ౧౪-వ యం శమును దులలో ౨౪-వ యంశమును వృశ్చికములో ౭-వ యంశమును ధనూరాశికి ౨౧-వ యంశమును మకరరాశికి ౧౪-వ యంశమును కుంభరాశికి ౨౪-వ యంశమును మీనమునకు ౭-వ యంశమును పు ష్కరాంశము లనఁబడు. మఱియుఁ బుష్కరకాలమం దీచెప్పఁబడిన షడ్వర్గము శుభగ్రహసంబంధియైన శుభప్రదమనియు శుభగ్రహసం బంధియైనఁ బంచవర్గమైన శుభప్రదమనియు, వర్గోత్తమాంశలనఁగా; చరలగ్నములయందుఁ బ్రథమాంశలును స్థిరలగ్నములయందుఁ బంచమాం శములును ద్విస్వభావలగ్నములయందు నవమాంశములు నిర్విశర్గోత్త మాంశలు. (నవాంశములందు వృషభ కర్కటకాంశములకు నవాంశ ములోటవలన నిషిద్ధములైనను రాసులకు శుభగ్రహాధిపతిత్వములుండు

టవలన శుభప్రదమని మీనాంశమునకు శుభగ్రహక్షేత్రత్వముండి వర్గోత్తమాంశమైన నతిగండాంతమౌటచేత నిషేధింపఁబడి యుండుట వలన నశుభప్రదము)

అవ. వృషభకర్కటకాంశయో ర్వర్గోత్తమాంశత్వేన శుభప్రదత్వం నిరూప్యేదానీమవశిష్టానాం చతుర్ణాం పుష్కరాంశత్వేనశుభప్రదత్వం నిరూపయ న్నన్యేషాం కునవాంశత్వం దర్శయతి —

కన్యాయుక్తులాంశకా అపి ధనుః ప్రాగర్ధభాగశ్శుభా
ఏతే భాగ్యసుతార్థదా న చరమా వర్గోత్తమాంశం వినా,
నైవాహ్యాష్టమరాశిభాగ ఉభయో ర్న ద్వాదశాంశ స్తథా
తేభ్యోఽన్యే కునవాంశకా అపిశుభం ప్రాహుర్వృషాంశం పరే. 74

వ్యా — కన్యేతి. కన్యాయుక్తులాంశకాః, ధనుఃప్రాగర్ధభాగోపి పూర్వార్ధభాగశ్చ ఏతేశుభాః చతురంశాః భాగ్యసుతార్థదాః సౌభాగ్యపుత్రసంపత్కరాః నచరమాః. ఏతేఏవ అంశాః రాశ్యంతర్గతాశ్చే న్నయోగ్యాః.వర్గోత్తమాంశంవినా వర్గోత్తమాంశస్తు రాశ్యంతర్గతోపి శుభఏవ.ఉభయోర్దంపత్యోః అష్టమరాశిభాగోపి నశుభదః. తథా తయోర్ద్వాదశాంశోపి నయోగ్యః తేభ్యోఽన్యేకన్యాయుక్తులాధనుఃపూర్వార్ధేభ్యః, అన్యే నవాంశాః కునవాంశాః కుత్సితనవాంశాః, అశుభనవాంశా ఇతియావత్. వృషాంశం వృషభాంశమపి శుభ మితి పరే ప్రాహుః.

అ॥ వర్గోత్తమాంశము లౌటవలన వృషభకర్కటకాంశలకు శుభప్రదత్వమును నిరూపణచేసి మిగిలిన కన్యా మిథున తులా ధనుస్సులు పుష్కరాంశ లౌటచేత వీనికిని శుభప్రదత్వము నిరూపణచేయుచు నితరాంశలకు కునవాంశత్వముఁ దెలియఁ జేయుచున్నాఁడు:-

తా. కన్యామిథున తులాంశలును ధనుఃపూర్వభాగమును సౌభాగ్యపుత్రసంపత్ప్రదములనియు, నీరాసుల చరమాంశలు శుభప్రదములు గావనియు వర్గోత్తమాంశము రాశ్యంతరగతమైనను శుభప్రదమనియు, దంపతులకు నష్టమరాశిభాగమును ద్వాదశాంశమును శుభప్రదములు గావనియుఁ, గన్యా మిథున తులా ధనుఃపూర్వభాగములకంటె నితరములైనయంశలు కునవాంశలని గొందఱ యభిప్రాయము. వృషభాంశము శుభము.

అవ. శ్లోకద్వయేన నవాంశప్రత్యేకఫల మాహ —

మేషాంశే చ విభర్తృకా పశుగణా కన్యా వృషాంశే భవే
ద్యుగ్మాంశే ధనపుత్రిణీ చ కులటా స్యాత్ కర్కటాంశే ఖలా,
సింహాంశే పితృసద్మగాఽథ సుగుణా విత్తార్జితా చ స్త్రియా
స్సత్పుత్రా చ తులాంశకే చ సుగుణా నిస్స్వాంశకే చాలినః 75

వ్యా — మేషాంశ ఇతి. మేషాంశే కృతపరిణయా కన్యా, విభర్తృకా విధవా భవేత్. వృషాంశే వృషభాంశే పరిణీతా చేత్ పశుగణా పశుసంపన్నా భవేత్ యుగ్మాంశే ధనపుత్రిణీ ధనవతీ పుత్రవతీ చ. కర్కటాంశే కులటా వ్యభిచారిణీ, 'కులటా పాంసులా చ స్యా' దిత్యమరః. ఖలా దుష్టా చ స్యాత్ సింహాంశే పితృసద్మగా విధవా భవేత్, అథ స్త్రియాః కన్యాయాః అంశే, సుగుణా సౌశీల్యాదిగుణవతీ విత్తార్జితా చ తులాంశే సత్పుత్రా సుగుణా చ భవేత్, అలినః అంశే వృశ్చికాంశే నిస్స్వా దరిద్రా స్యాత్.

అవ. రెండుశ్లోకములచేత నవాంశలకుఁ బ్రత్యేకఫలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. మేషాంశమందు వివాహమైనకన్యక విధవయగుననియు, వృషభాంశమందైనకన్యక పశుసమృద్ధిగలదగుననియు, మిథునాంశమందైనస్త్రీ ధనవతియుఁ బుత్రవతియు నగుననియుఁ, గర్కటాంశమందైనస్త్రీ వ్యభిచారిణి యగుననియు, సింహాంశమందు విధవయుఁ గన్యాంశమందైనస్త్రీ సుగుణవతియు ధనవతియు నగుననియుఁ, దులాంశమందు సుపుత్రులు గలదగుననియు, వృశ్చికాంశమందు దరిద్రురాలగును.

చాపాంశాదిమభాగ ఏవ ధనినీ భాగేఽన్యసక్తాఽపరే
దుశ్శీలా చ మృగాంశకే గతధవా కుంభాంశకే రుగ్గిణీ,
మీనాంశే పతిపుత్రభాగ్యవిహితా లగ్నాన్నవాంశో బలీ
సత్స్వర్గస్థనవాంశకే చ గదితం యద్వృత్తవత్తాపి చ. 76

వ్యా.— చాపాంశేతి. చాపాంశాదిమభాగే ధనురంశాద్యభాగ ఏవ ధనినీ ధనవతీ, అపరేభాగే ఉత్తరార్ధే, అన్యసక్తా పరాధీనా, వ్యభిచారిణీతి యావత్ కించ దుశ్శీలా దురాచారవతీ స్యాత్. మృగాంశే మకరాంశే, గతధవా విధవా, కుంభాంశే రుగ్గిణీ రోగవతీ మీనాంశే పతిపుత్రభాగ్యవిహితా విధవా సంతానహీనా దరిద్రా చ స్యాత్ లగ్నాన్నవాంశః లగ్నాపేక్షయా నవాంశ ఏవ బలీ శ్రేష్ఠః. శుభస్వర్గస్థనవాంశకే యత్ఫలం గదితం ఉక్తం, అత్రాపి శుభస్వర్గస్థనవాంశకేఽపి, తద్వత్ తాదృక్ఫలమేవ. అనేన శుభనవాంశమాత్రస్య యోగ్యత్వం గమ్యతే-లగ్నాన్నవాంశో బలీ త్యుక్తత్వాత్.

తా. ధనురంశపూర్వభాగమందైన స్త్రీ ధనవంతురాలును, నవరాంశమందైన స్త్రీ వ్యభిచారిణి దురాచారవతియు నగును. మకరాంశమందైన స్త్రీ విధనయు, కుంభాంశమందు రోగవతియు మీనాంశమందైన స్త్రీ విధవయు నపుత్రవతియు దరిద్రురాలు నగును లగ్నమునకంటె నవాంశము బలవత్తరమని చెప్పుటవలన శుభనవాంశము యోగ్యము.

అవ. కుజాష్టమభృగుషట్కదోషా నాహ.—

లగ్నా దష్టమగః కుజో నిధనకృ ద్భౌమాష్టమాఖ్యోఽవ్యయం
యద్యేవం భృగుషట్కదోష ఇతి తల్లగ్నా ద్భృగు ష్షష్ఠగః,
యుద్ధే శత్రుజితౌ రిపో ర్గృహగతౌ నీచస్థితౌ చాస్తగౌ
తౌ ద్వౌ దుర్బలినౌ వదంతి చ పరే దోషస్తు నాస్తీ త్యహో. 77

వ్యా.—లగ్నా దితి. కుజోఽంగారకః, లగ్నాదష్టమగః అష్టమస్థానగతో యది, నిధనకృత్ మృత్యుప్రదః అయమేవ భౌమాష్టమాఖ్యః కుజాష్టమదోషఇత్యుచ్యతే. ఏవమేవ తల్లగ్నాత్ ప్రకృతశుభలగ్నాత్, భృగు శ్శుక్రః, షష్ఠగః షష్ఠగో యది, భృగుషట్కదోష ఇత్యుచ్యతే. ఫలంతు పూర్వోక్తమేవ తౌ ద్వౌ కుజశుక్రౌ, యుద్ధే గ్రహయుద్ధే, శత్రుజితౌ శత్రుతిరస్కృతౌవా, రిపో ర్గృహగతౌ శత్రుక్షేత్రగతౌవా, నీచస్థితౌ నీచక్షేత్రగతౌవా, అస్తగౌ సూర్యసహితకిరణౌవా యది, దుర్బలినౌ బలహీనౌ, భవతః దోషస్తు భృగుషట్కాదిదోషస్తు, నాస్తీతి పరే వదంతి. అహో ఇత్యాశ్చర్యే.

అవ. కుజాష్టమభృగుషట్కదోషములఁ జెప్పుచున్నాఁడు —

తా. అంగారకుఁడు వివాహలగ్నమునకు ౮-ట నుండిన మృత్యుప్రదుఁడు ఇదియే కుజాష్టమదోషమనఁబడును మఱియు నీ శుభలగ్నమునకు ౬-ట శుక్రుఁడుండిన భృగుషట్కదోషము దీనికిఁ బైనఁ జెప్పినఫలమే. కుజశుక్రులు గ్రహయుద్ధమందు శత్రువుచేత జయింపఁబడినను, తిరస్కరింపఁబడినను, శత్రుక్షేత్రముల నీచక్షేత్రములను పొందినను, నస్తమానమును బొందియుండినను బలహీనులగుటవలన దోషములేదని కొందఱభిప్రాయము ఇది సంభిప్రాయము గ్రంథకర్తకు నత్యాశ్చర్య మనుట

అవ. కర్తరీదోష మాహ —

లగ్నా ద్ద్వాదశగో భవే దృజుగతి ర్వక్రీ ద్వితీయస్థితః

పాపౌ ద్వౌ యది మధ్యలగ్న ముభయో ర్మృత్యుప్రదా కర్తరీ,
చంద్రో వా యది మధ్యగ స్తదుభయో రన్యే జగుః కర్తరీ
తౌ ద్వౌ వా నచ కర్తరీ హ్యృజుగతీ తద్వ్యత్యయా వక్రిణౌ. 78

వ్యా —లగ్నా దితి. ద్వౌ ద్విత్వసంఖ్యావచ్ఛిన్నౌ, పాపౌ పాపగ్రహౌ, తిష్ఠతః తదుభయోః పాపగ్రహయోః, ఏకః లగ్నాత్ ద్వాదశగస్సన్, ఋజుగతిః, అన్యో వక్రీసన్ ద్వితీయస్థితః లగ్నాద్ద్వితీయస్థానగతో భవేద్యది, ఉభయోః ద్వాదశద్వితీయయోః, మధ్యలగ్నం యత్తస్యతదాలగ్నస్య కర్తరీకర్తరీనామదోషః సాకర్తరీమృత్యుప్రదా చంద్రః, తదుభయోః పాపగ్రహయోః మధ్యగోవాయది కర్తరీత్యన్యే, జగుః ఊచుః. తచ్చింత్యం. చింతాబీజంతు-చంద్రః సపాదదినద్వయ మేకస్మిన్ రాశౌ తిష్ఠతి తావ చ్ఛుభకర్మప్రసంగే నిషేధః స్యాదితి. తౌ ద్వౌ పాపగ్రహౌ, ఋజుగతీవా ద్వావపి వక్రిణౌవా, తద్వ్యత్యయాద్వాదశగోవక్రీ ద్వితీయగో ఋజుగతిర్వాయది తదా కర్తరీ దోషో నాస్తి.

అవ. కర్తరి యనుదోషమును జెప్పుచున్నాఁడు. —

తా. రెండుపాపగ్రహములలో నొకపాపగ్రహము లగ్నమునకు ౧౨-ట వక్రింపకయుండి మఱియొకపాపగ్రహము లగ్నమునకు ౨-ట వక్రించియుండెనేని యీరెంటిమధ్యమున నున్న లగ్నమునకుఁ గర్తరి యనుదోషము వచ్చును. ఈదోషము మృత్యుప్రదము. కొందఱు రెండుపాపగ్రహములనడుమ చంద్రుఁ డుండెనేని యదికర్తరిదోషమని చెప్పుచున్నారు ఈచెప్పఁబడిన పాపగ్రహములు రెండును వక్రించి యున్నను వక్రవర్జితులైయున్నను లగ్నద్వాదశమందు వక్రించి యుండి లగ్నద్వితీయమందు ్క్రరహితులై యున్నను నీ చెప్పఁబడిన కర్తరి దోషము లేదు.

అవ అష్టమలగ్నదోష మాహ —

త్యాజ్యం చాష్టమలగ్న మేవ జననా ల్లగ్నాచ్చ రాశే స్తయో
ర్దంపత్యో రపి మృత్యుకృ త్తదధిపో లగ్నస్థితో వా తయోః,
చంద్రోఽ ప్యష్టమరాశిగ స్తదుభయో ర్నిత్యం దరిద్రప్రద
స్త్యాజ్యం ద్వాదశలగ్న మప్యశుభకృ త్తజ్జన్మలగ్నం గృహమ్ 79

వ్యా.—త్యాజ్య మితి. జననాల్లగ్నాత్ జన్మలగ్నాత్, రాశేఃజన్మకాలచంద్రరాశేశ్చ, అష్టమలగ్నం యత్తత్, తయో ర్దంపత్యో ర్మృత్యుకృత్ అతోఽష్టమలగ్నం త్యాజ్యమేవ దంపత్యోరితి ప్రకరణబలాదుపన్యస్తం. సర్వేషామప్యష్టమలగ్నం

త్యాజ్య మిత్యవధేయం. త్యాజ్యమిత్యేవకారేణ గుణయుక్తమపి త్యాజ్యమితిగమ్యతే. 'అష్టమంతు నకర్తవ్యం యది సర్వగుణాన్వితః' మితి దైవజ్ఞవిలాసాదిగ్రంథేషు జాగరూకత్వాత్. తదధిపః అష్టమలగ్నాధిపః, లగ్నగతో వా వివాహాదిలగ్నగతోవాయది, తయోర్దంపత్యోర్మృత్యుకృద్భవతి. కించ చంద్రోఽప్యష్టమరాశిగః జన్మరాశేరష్టమరాశిగతో యది తదుభయో ర్నిత్యం దరిద్రప్రదః. ద్వాదశలగ్నమపి జన్మలగ్నజన్మరాశ్యోః ద్వాదశలగ్నమపి, త్యాజ్యం. తజ్జన్మలగ్నం తయోర్దంపత్యో ర్జన్మకాలలగ్నమప్యశుభకృత్. కించ గృహం తయోర్జన్మరాశిం ప్యశుభకృత్. అత్రాయంవిశేషః. యస్మిన్గృహే యస్యజన్మ తత్తస్య జన్మగృహం తస్మి న్వివాహాదివేదికానాం నయోగ్యమితి.

అవ అష్టమలగ్నదోషమును జెప్పుచున్నాఁడు.—

తా. జన్మలగ్నమునకును జననకాలచంద్రరాశికిని ౮-వ లగ్నము మృత్యుప్రద మగుటవలనను నాలగ్నము గుణయుక్తమైన దైనను నిషేధింపవలయును. అష్టమలగ్నాధిపతి వివాహాదిలగ్నములఁ బొందెనేని దంపతులకు మృత్యుప్రదుఁడును, జంద్రుఁడు జన్మరాశికి ౮-వ రాశిని బొందియున్న దంపతులకు నిత్యదారిద్ర్యప్రదుఁడును నగును. జన్మద్వాదశలగ్నమును స్వజన్మలగ్నమును నశుభకరములు. మఱి జన్మగృహమనఁగా; నేయింటఁ బుట్టినవాని కాయిల్లు జన్మగృహము. జన్మగృహము వివాహాదులకు యోగ్యము గాదు.

అవ. షష్ఠాష్టరిష్ఫచంద్రసగ్రహదోషా నాహ.—

లగ్నా ద్ద్వాదశగేఽథవా రిపుగతే చంద్రేఽష్టమస్థే తదా
రిష్ఫాష్టారిగచంద్రనామకమహాదోష స్తయో ర్మృత్యుకృత్,
దోష స్సగ్రహనామకో నిధనకృ చ్చంద్రే గ్రహే ణాన్వితే
దోషో నేతి పరే జగు శ్శశధరే సౌమ్యగ్రహే ణాన్వితే. ౪౦

వ్యా.—లగ్నాదితి. చంద్రేలగ్నాత్ ద్వాదశగే ద్వాదశరాశౌ స్థితేసతి, అథవారిపుగతే లగ్నాత్ షష్ఠస్థానగతేవా, అష్టమస్థేవా యది, తదా రిష్ఫాష్టారిగచంద్రనామకమహాదోషో భవతి సదోష స్తయోర్దంపత్యో ర్మృత్యుకృత్. చంద్రే గ్రహేణాన్వితే శుభగ్రహేణ పాపగ్రహేణ వా యుక్తేసతి, తదా సగ్రహనామకోదోషః దంపత్యోర్నిధనకృత్ శశధరే చంద్రే - సౌమ్యగ్రహేణాన్వితేసతి, దోషో నాస్తీతి పరే జగుః.

అవ. షష్ఠాష్టరిష్ఫచంద్రసగ్రహదోషములను జెప్పుచున్నాఁడు.—

తా. చంద్రుఁడు వివాహాదిలగ్నమునకు ౬ - ౮ - ౧౨ - ట్లనుండిన నపుడు రిష్ఫాష్టారిగచంద్రనామకదోషము. ఆదోషము దంపతు

లకు మృత్యుప్రదము. చంద్రుఁడు శుభగ్రహములతోఁగాని పాప గ్రహములతోఁగాని కూడియుండుటయె సగ్రహానామకదోషమగును. ఆదోషము దంపతులకు నిధనప్రదము. మఱియు చంద్రుఁడు శుభ గ్రహములతోఁ గూడియున్నప్పు డీదోషములేదని కొందఱియభి ప్రాయము.

అవ. సూర్యాదియుక్తచంద్రసగ్రహస్య ప్రత్యేకఫలాన్యాహ.—
దారిద్ర్యం మరణం త్వపత్యరహితం దౌర్భాగ్య మేవం స్త్రియా
స్సాపత్న్యం యతిభావమేవకలహం దుఃఖంచ కుర్యాత్క్రమాత్,
ఉద్వాహాదిషు చంద్ర ఏకభవనే సూర్యాదిఖేటై ర్యుతో
నక్షత్రాంతరగ శ్శుభో యది శశీత్యన్యే జగు ర్నేతరే. 81

వ్యా.—దారిద్ర్యమితి చంద్రః, ఉద్వాహాదిషు వివాహాదిషు, సూర్యాది ఖేటైః సూర్యాదిగ్రహైః, యుతః సహితస్సన్, ఏకభవనే ఏకరాశౌ స్థితశ్చేత్, క్రమా దిదం ఫలం కుర్యాత్. యథా చంద్రస్సూర్యయుక్తశ్చేత్ స్త్రియాః కన్యాయాః దారిద్ర్యం కుర్యాత్. అంగారకయుక్తశ్చే న్మరణం, బుధయుక్తశ్చే దపత్యరహితం సంతానాభావం, గురుయుక్తశ్చే ద్దౌర్భాగ్యం, భృగుయుక్తశ్చే త్సాపత్న్యం సపత్నీత్వం, శనియుక్తశ్చే ద్యతిభావం, రాహుయుక్తశ్చే త్కలహం, కేతుయుక్తశ్చే ద్దుఃఖం కుర్యాత్. శశీచంద్రః - ఏకరాశిగతోపి, నక్షత్రాంతరగో భిన్ననక్షత్రగతో యది, శుభ శ్శుభప్రద ఇత్యన్యే జగుః. అపరే నేతి భిన్ననక్షత్రగతోఽపి నశుభ ఇత్యూచుః.

అవ. సూర్యాదియుక్తచంద్రసగ్రహమునకుఁబ్రత్యేకఫలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. చంద్రుఁడు వివాహాదివిషయమై యేకరాశియందు సూర్యునితోఁ గూడియుండిన వివాహమైన స్త్రీకి దారిద్ర్యప్రదుఁడును, అంగారకునితోఁ గూడియున్నమరణప్రదుఁడును, బుధునితోఁగూడిన స్త్రీని బుత్రహీనురాలుగాఁ జేయువాఁడును, బృహస్పతితోఁ గూడిన దౌర్భాగ్యప్రదుఁడును, శుక్రునితోఁగూడిన స్త్రీకి సపత్నీప్రదుఁడును, శనైశ్చరునితోఁగూడిన నైశ్వర్యాభావప్రదుఁడును, రాహువుతోఁ గూడినఁ గలహప్రదుఁడును, కేతువుతోఁగూడిన దుఃఖప్రదుఁడు నగును. మఱి వివాహాదివిషయమై చంద్రుఁ డొకరాశియందు సూర్యాది

గ్రహములతోఁగూడినను నక్షత్రభేదము గలిగియున్నను శుభకరుఁడని కొందఱియభిప్రాయము. నక్షత్రాంతరగతుఁడైన నశుభకరుఁడని మఱి కొందఱియిష్టము.

అవ. అథ శ్లోకద్వయేన వారజనితదుర్ముహూర్తదోష మాహ.—

రుద్రాఖ్యోరగమిత్రపిత్ర్యవసవో వారాఖ్యవిశ్వేవిధి
బ్రహ్మేంద్రేంద్రహుతాశదైత్యవరుణాఅప్యర్యమాఖ్యో భగః,
ఏతే పంచదశ క్రమాత్తు దివసే జ్ఞేయా ముహూర్తా భగ
శ్చేంద్రాగ్నీఅహిదైత్యరౌద్రపితర స్త్యాజ్యా స్తు శేషా శ్శుభాః. 82

వ్యా.—రుద్రేతి. రుద్రాఖ్య ఏకః, ఉరగాఖ్యో ద్వితీయః, మిత్రాఖ్య స్తృతీయః, పిత్ర్య ఇతి చతుర్థః, వస్వాఖ్యః పంచమః, వారాఖ్య షష్ఠః, విశ్వేదేవాఖ్య స్సప్తమః, విధ్యాఖ్యోఽష్టమః, బ్రహ్మాఖ్యో నవమః, ఇంద్రాఖ్యో దశమః, ఇంద్రహుతాశనాఖ్యో ద్విదైవత్యఏకాదశః, దైత్యాఖ్యో ద్వాదశః, వరుణాఖ్య స్త్రయోదశః, అర్యమాఖ్య శ్చతుర్దశః, భగఇతి పంచదశః. ఏతే పంచదశ ముహూర్తాః, క్రమాద్దివసే ప్రతిదివసే, జ్ఞేయాః జ్ఞాతవ్యాః. తేషాం ప్రయోజనమాహ:—భగః పంచదశః, ఇంద్రాగ్నీ ఏకాదశః, అహిః ఉరగాఖ్యో ద్వితీయః, దైత్యో ద్వాదశః రౌద్రః ప్రథమః పిత్రాఖ్య శ్చతుర్థశ్చ, ఏతే షణ్ముహూర్తాః ఉగ్రదైవత్యాః త్యాజ్యాః శుభకర్మస్వితి శేషః. శేషా నవ ముహూర్తాః శుభాః.

అవ. రెండుశ్లోకములచేత వారజనితదుర్ముహూర్తదోషమును జెప్పుచున్నాఁడు —

తా. మొదటిది రుద్రముహూర్తమనియు, రెండవది యురగముహూర్తమనియు, మూఁడవది మిత్రమనియు, నాలవదిపిత్ర్యమనియు, నైదవది వసువనియు, నాఱవది వారమనియు, నేడవది విశ్వేదేవమనియు, నెనిమిదవది విధియనియుఁ, దొమ్మిదవది బ్రహ్మయనియుఁ, బదియవదియింద్రముహూర్తమనియుఁ, బదునొకొండవదియింద్రహుతాశనమనియుఁ, బండ్రెండవది దైత్యమనియుఁ, బదుమూఁడవదివరుణమనియుఁ, బదునాలవది యర్యమమనియుఁ, బదునైదవది భగముహూర్తమనియు, నీచెప్పినపంచదశముహూర్తములు ప్రతిదివసమందీక్రమమునఁ దెలియవలయు. అందు భగ, ఇంద్రాగ్ని, హుతాశన, ఉరగ, దైత్య, రౌద్ర, పితృముహూర్తములు ఉగ్రదైవత్యము లవుటవలన శుభకర్మముల విషయమై నిషిద్ధములు. మిగిలిన తొమ్మిదిముహూర్తములును శుభప్రదములు.

రాత్రౌ పంచద శేశ్వరాజచరణాహిర్బుధ్న్యపూషాభిధా
నాసత్యాంతకవహ్నిధాతృశశిన శ్చాదిత్యజీవాచ్యుతాః, ౪౩
అర్కత్వష్టృసమీరణా శ్శుభవిధౌ చత్వార ఏవాశుభా
రౌద్రాజాంఘ్రియమాగ్నయో యదుడుపో యస్మిన్క్షణే యత్ఫలమ్.

వ్యా.—రాత్రా వితి. ఈశ్వరః, అజచరణః, అహిర్బుధ్న్యః, పూషా, నాసత్యః, అంతకః వహ్నిః, ధాతా, శశీ, ఆదిత్యః, జీవః అచ్యుతః, అర్కః, త్వష్టా, సమీరణః, ఇత్యేతత్సంజ్ఞాః పంచదశముహూర్తాః రాత్రౌ జ్ఞేయాః పంచదశముహూర్తానాం మధ్యే, రౌద్రాజాంఘ్రియమాగ్నయ ఇత్యేతే చత్వార ఏవముహూర్తాః, శుభవిధౌ శుభకర్మణి, అశుభాః శేషాస్తు శుభా ఏవ. యదుడుపో యస్మిన్ క్షణే యత్ఫలం యాదృశఫలం యథాతథా దదాతి, తద్వత్తన్ముహూర్తాధిపాః స్వానురూపం ఫలం దదతి, యథా రుద్రాఖ్యస్య రుద్రాధిపః రౌద్ర ఫలం దదాతి ఏవ మన్యత్రాప్యూహ్యం యద్వా యస్మిన్నక్షత్రే యత్కర్మోక్తం తద్దైవత్యముహూర్తేఽపి తత్కార్యమిత్యర్థః యథా అనూరాధాయాం వివాహ ఉక్తః-తస్యాః మిత్రదేవతాకత్వాన్మిత్రముహూర్తే వివాహః కార్య ఇతి. ఏవ మన్యత్రాప్యూహ్యం. తథాచ రత్నమాలాయాం, 'యస్మిన్ ధిష్ణ్యే యచ్చకర్మోపదిష్టం తద్దైవత్యే తన్ముహూర్తేఽపి కార్య' మితి. తస్మా దుగ్రదైవత్యా స్త్యాజ్యా ఇత్యర్థః.

తా. ప్రతిరాత్రియందును బంచదశముహూర్తములలో మొదటిది యీశ్వరముహూర్తమనియు, రెండవది యజచరణమనియు, మూఁడవది యహిర్బుధ్న్యమనియు, నాలవది పూషయనియు, నైదవది నాసత్యమనియు, నాఱవది యంతకమనియు, నేడవది వహ్నియనియు, నెనిమిదవది ధాతయనియుఁ, దొమ్మిదవది శశియనియుఁ, బదియవది యాదిత్యమనియుఁ, బదునొకొండవది జీవమనియుఁ, బండ్రెండవది యచ్యుతమనియుఁ, బదుమూఁడవది యర్కమనియుఁ, బదునాలవది త్వష్టయనియుఁ, బదునైదవది సమీరణముహూర్తమనియు నీపంచదశముహూర్తములలో రుద్ర, అజాంఘ్రి, యమ, అగ్ని యీనాలుగుముహూర్తములును శుభకర్మలవిషయమై యుగ్రములౌటవలన నిషేధింపవలయు ననియు, నేనక్షత్రాధిపతి యేయేక్షణమం దెంతమాత్రము ఫలమునిచ్చుచున్నాఁడో యాప్రకార మీముహూర్తాధిపతులును దమతమస్వరూప

మునకుఁ దగినఫలము నిచ్చుచున్నారనియు, నేనక్షత్రమున దేకర్మ చేయుట శ్రేష్ఠమని చెప్పియున్నదో యానక్షత్రాధి దేవత ముహూర్తము నందును శుభకర్మ చేయుట ముఖ్యమనియు నెఱుఁగనగును

ఆదిత్యేఽర్యమనామక శ్శశిదినే బ్రహ్మాసురాఖ్యౌ కుజే
పిత్రాఖ్యానలసంజ్ఞికౌ బుధదినే స్యాచ్చే న్ముహూర్తోఽభిజిత్,
దైత్యాహా గురువాసరే భృగుదినే బ్రాహ్మ్యాఖ్యపిత్ర్యౌ శనౌ
రౌద్రాహీ త్వఖిలే శుభే నిధనదా స్తే దుర్ముహూర్తాః క్రమాత్. ౪

వ్యా.—ఆదిత్య ఇతి ఆదిత్యే ఆదిత్యవాసరే, అర్యమనామక శ్చతుర్దశో ముహూర్తః శశిదినే సోమవాసరే బ్రహ్మా నవమః, అసురో ద్వాదశో ముహూర్తః. కుజవాసరే పిత్ర్యాఖ్యశ్చతుర్థః, అనలసంజ్ఞికః రాత్రౌ సప్తమశ్చ ద్వౌ, బుధదినే అభిజిత్ అష్టమో ముహూర్తః గురువాసరే-దైత్యాహా దైత్యో ద్వాదశః అహః వారాఖ్యష్షష్ఠశ్చ. భృగుదినే బ్రాహ్మ్యాఖ్యపిత్ర్యౌ నవమచతుర్థౌ. శనౌ శనివాసరే, రౌద్రాహీప్రథమద్వితీయౌ ముహూర్తౌ ఏతే ద్వాదశముహూర్తాః క్రమాన్నిధనదాః. అతః అఖిలే శుభే అఖిలశుభకర్మసు, త్యాజ్యా ఇత్యర్థః

తా. ఆదివారమం దర్యమ మనెడి నామముగల పదునాలవముహూర్తమును, సోమవారమందు బ్రహ్మమను తొమ్మిదవముహూర్తమును-ఆసురమ నెడి పండ్రెండవముహూర్తమును, కుజవారమునందు పగలు పిత్ర్యమను నాలవముహూర్తమును-రాత్రి యేడవదగు ననలముహూర్తమును, బుధవారమం దభిజిత్తను నెనిమిదవముహూర్తమును, గురువారమందుఁ బండ్రెండవదగు దైత్యమును-వారమను పేరుగల యాఱవముహూర్తమును, శుక్రవారమందు బ్రహ్మమను తొమ్మిదవముహూర్తమును-పిత్ర్యమను నాలవముహూర్తమును, శనివారమందు రుద్ర, అహి అను ప్రథమద్వితీయముహూర్తములును నీచెప్పిన ౧౨ ముహూర్తములు మృత్యువునొసఁగుటవలన శుభకర్మలయందు నిషేధింపఁదగినవి యగును

అథ కాలహోరా మాహ.—

యద్వారే చ యదిష్టకాలఘటికా ద్విఘ్నా శ్శరాప్తాఽగతాః
పూర్వాంశా అథవ ర్తమానసమయస్యాన్యత్కాలహోరాక్రమాత్,
వారేశాది రవి ర్భృగు ర్బుధవిధూ మందో గురు ర్మంగళ

శ్చేత్పాపగ్రహకాలహా నిధనదా స్త్యాజ్యా వివాహాదిషు. 85

వ్యా.—యదితి. యద్వారే యస్మిన్వాసరే, యదిష్టకాలఘటికాః తాః, ద్వి
ఘ్నాః ద్వాభ్యాం గుణితాః, తా ఏవ శరాప్తాః పంచభిర్విభక్తాస్సత్యః ఆగతాః లబ్ధాః,
శరాప్తేభ్య ఆగతా ఇత్యర్థః. పూర్వాంశాః గతహోరాః, అథ వర్తమానసమయః యచ్ఛి
ష్టం తద్వర్తమానహోరా క్రమాత్ కాలహోరా స్యాత్. వారేశాది యస్య వారస్య
యోఽధిపః తదాది, రవిర్భృగుర్బుధోవిధుర్మందోగురుః, మంగళోఽంగారకశ్చ-ఏతే
ఉదయాదారభ్యక్రమేణ పునఃపునః హోరాధిపాభవంతి కేచిత్తు అర్ధరాత్రమారభ్య
హోరాగణనాకర్తవ్యేత్యాహుః. అత్రాయంవిశేషః. సార్ధఘటికాద్వయాత్మికాయాః
హోరాయాఃపంచార్ధనాడికాభవంతి. తాసా మర్ధనాడికానాం క్రమేణ రవిశశికుజబు
ధగురవోఽధిపాః.తతః శుక్రహోరాతస్యాః పంచార్ధనాడికానాం క్రమేణ బుధగురు
శుక్రశనిసూర్యాఅధిపా భవంతి. ఏవం సర్వాసాం యోజనీయాః. అతః హోరాధిపతే
షష్ఠగ్రహః తదనంతరహోరాధిపో భవతి. ఏతాః హోరాః పాపగ్రహకాలజాతాశ్చే
న్నిధనదాః అతో వివాహాదిషు త్యాజ్యాః. భూరేఖాధ్వయోజనేషు తచ్చతుర్థభాగం
త్యక్త్వా భూరేఖాయాఃప్రాగ్దేశస్థైస్తేషు పునః పంచదశఘటికాశ్శోధ్యాః రేఖాయాః
ప్రత్యగ్దేశ స్థైస్తేషు పునఃపంచదశఘటికాయోజ్యాయది తేషు పంచదశఘటికానశో
ధ్యాః, తథా పంచదశఘటికాస్వేవ తాశ్శోధ్యాః తాసు దినార్ధేన శోధితాసుసతీషు
యావా నవశిష్టో భవతి సూర్యోదయోపరితావద్ఘటికామారభ్య వారప్రవృత్తిర్యది దినా
ర్ధేన శోధ్యాః తదా దినార్ధాద్యావదతిరిచ్యతే తదారభ్యసూర్యోదయాత్పూర్వం వార
ప్రవృత్తిః ఉక్తంచ రత్నమాలాయామ్.'వారప్రవృత్తిం మునయో వదంతి సూర్యో
దయా ద్రావణరాజధాన్యామ్, ఊర్ధ్వం తథాఽధోఽప్యపరత్ర తస్మా చ్చరార్ధదేశాం
తరనాడికాభిః ' ఇతి

అవ. కాలహోరక్రమమును జెప్పుచున్నాఁడు.—

తా. ఏవారమందైనను హోరనిర్ణయించువఱకు నుదయము
మొదలైనగడియలను రెట్టించి ౫-ట భాగింపఁగా మిగిలినది తత్కాల
హోరయగును. ఏవారమందు హోరచూచిన నావారాధిపతి మొదటి
హోరాధిపతి. మొదటి హోరాధిపతికి ౬-వ గ్రహము వెంబడి
హోరయనియు, దినం ౧-కి ౧౨ హోరలకు నధిపతులనియు నిందుకు
నుదాహరణ మాదివారమందు హోరచూచినపక్షమందు సూర్యుఁడు
మొదటి హోరాధిపతియనియు, భృగు బుధ చంద్ర శని గురు అంగా
రకు లీక్రమమున నుదయము మొదలు పలుమాఱు హోరాధిపతులని
యుం దెలియువలెను. కొందఱు గ్రంథకర్త లర్ధరాత్రి మొదలు హోర

చూడవలెనని చెప్పిరనియు నీచెప్పినహోర 2॥ ఘడియయనియు, ౨॥-కి ౫ అరఘడియలు, నీయరఘడియులకు సూర్యహోరలో రవి శశి కుజ బుధ గురువు లధిపతులనియు, శుక్రహోరలో శుక్ర శని రవి చంద్ర అంగారకు లధిపతులనియు, నీక్రమమున నన్నిహోరలఁజూడవలెననియు, నీహోరలు పాపగ్రహకాలజనితము లయ్యెనేని వివాహాదిశుభకర్మల యందు నిషేధింపవలయునని యీవారములకు ననేకవిధములైన నిర్ణయములుచెప్పిన నీగ్రంథకర్తమతముఁ గొందఱిగ్రంథకర్తలకు నిష్టము. ఉదయముమొద లుదయపర్యంతము వారము.

అవ. శ్లోకద్వయేన ఖార్జూరచక్రలక్షణం నిరూపయన్ తద్దోషమాహ.—


ఖార్జూరాకృతి మూర్ధ్వగా మృజు లిఖే దేకాం చ రేఖాం తత
స్తిర్యక్చార్గళకా స్త్రయోదశ తథా ఖార్జూరచక్రం త్విదమ్,
విష్కంభాదిషు దస్రభాది శిరసి స్థాప్యైకరేఖాం గతౌ
స్యాతాం శీతగుభాస్కరౌ యది తయో ర్దృష్టి ర్మిథో మృత్యుకృత్.

వ్యా.—ఖార్జూరేతి. ఏకాంరేఖామూర్ధ్వగాం, ఖార్జూరాకృతిం ఖార్జూరపత్ర సదృశాం, ఋజుంఅవక్రం యథాతథా, లిఖేత్. తతఃతిదనంతరం, తస్యాం తిర్యక్చార్గళకా స్త్రయోదశరేఖాః తథా లిఖితాశ్చేత్ ఇదం సప్తవింశతిరేఖాత్మకం ఖార్జూర చక్రం భవతి. శిరసి చక్రమూర్ధ్ని, విష్కంభాదిషు యోగేషు, దస్రభాది అశ్విన్యాది నక్షత్రం, అభిజిద్వర్జం, స్థాప్య విలిఖ్య, గణనాయాం క్రియమాణాయాం సత్యాం, శీతగుభాస్కరౌ శీతాః గావః కిరణాః యస్యసః చంద్రః, భాస్కరస్సూర్యశ్చ తావేక రేఖాంగతౌ స్యాతాం యది, తదాతయోశ్చంద్రసూర్యయోర్మిథః అన్యోన్యం, దృష్టి ర్భవతి. సామృత్యుకృత్. అత శ్శుభకర్మసు త్యాజ్యేత్యర్థః అత్రాయం విశేషః. నకే వల మేకరేఖాగతయోరేవ దృష్టిపాతః, కింతు చతుర్థపాదాద్యపాదగతయో ర్ద్వితీయ తృతీయపాదగతయోశ్చ అన్యోన్యదృష్టిపాతః. న చతుర్థద్వితీయపాదగతయోర్వా చతుర్థతృతీయపాదగతయోర్వా ప్రథమద్వితీయపాదగతయోర్వా ప్రథమతృతీయపాద గతయోర్వా తదుక్తం దైవజ్ఞవిలాసే 'చతుర్థగ స్త్వాద్యపాద మాద్యగస్తు చతుర్థ గమ్, ద్వితీయగ స్తృతీయస్థం తృతీయస్థో ద్వితీయగమ్, సమాంఘ్రివేధ స్స్యాజ్జ్ఞేయం ధిష్ణ్యమండల' మితి.

అవ. రెండుశ్లోకములచే ఖార్జూరచక్రలక్షణమును దెలియఁజేయుచున్నవాఁడై యాదోషమును జెప్పుచున్నాఁడు.—

తా. ఖార్జూరపత్రమువలె నూర్ధ్వరేఖ యొకటివ్రాసి యారేఖ మీఁద ౧౩ అడ్డగీతలు గీచిన సప్తవింశతి రేఖాత్మక మగునిది ఖార్జూర

విష్కంభము - అశ్విని.



చక్రము. ఈచక్రముశిరస్సునం దశ్వినీనక్షత్రమును విష్కంభ నామయోగమునులిఖించి యక్కడినుండిసవ్యముగా లిఖించుచురాఁగా సూర్యచంద్రు లొకరేఖయందున్ననక్షత్రములయందుండి యొకరినొకరు చూచిన నదిమృత్యుప్రదముగనుక వివాహాది శుభకర్మలయందు నిషేధింపవలయును. ఇచ్చట సూర్యచంద్రులకు నేకరేఖాగతనక్షత్రములయం దున్నమాత్రముచేతనే పరస్పరవీక్షణముగలుగదు. మఱియేమన్ననువీరిలో నాలవపాదమున నొక గ్రహమును మొదటిపాదమున నొకగ్రహము నుండఁగాను రెండవపాదమున నొకగ్రహమును మూఁడవపాదమున నొకగ్రహమునుండఁగానుబరస్పరవీక్షణముగలుగునని తెలియవలయు.

విష్కంభవ్యతిపాతశూలపరిఘాగండాతిగండాశని
వ్యాఘాతా అపి వైధృతి ర్నిధనదా యోగా వివాహాదిషు,
దస్రాహీందుమఖా స్తథా దితిసుతానూరాధపుష్యాదితి
త్వష్ట్రాఖ్యాః క్రమశః ప్రదక్షిణవిధా జ్ఞేయా శ్శిరస్థోఽదుతః. 87

వ్యా.—విష్కంభేతి. విష్కంభః వ్యతీపాతః శూలః పరిఘా గండః అతిగండః,అశనిః వజ్రః,వ్యాఘాతః వైధృతిః ఏతేనవయోగాః వివాహాదిషు శుభకర్మసు, నిధనదాః. దస్రాహీందుమఖాః అశ్విన్యాశ్రేషామృగశీర్షమఖాః, తథాఽదితిసుతానూరాధపుష్యాదితి త్వష్ట్రాఖ్యాః మూలానూరాధాపుష్య పునర్వసూచిత్రాశ్చేతి నవనక్షత్రాణి, శిరస్థోఽదుత శ్శిరోనక్షత్రాత్, క్రమశః ప్రదక్షిణక్రమేణ, జ్ఞేయాః యస్యయోగస్య య న్నక్షత్ర మ్ముక్తం త చ్ఛిరసి విలిఖ్య తదాది గణయే దిత్యర్థః. తద్యథా విష్కంభస్యాశ్వినీ వ్యతీపాతస్యాశ్రేషా, శూలస్య మృగశీర్షం, పరిఘాయాః మఖా. గండస్యమూలా. అతిగండస్యానూరాధా, వజ్రస్య పుష్యః, వ్యాఘాతస్య పునర్వసూ, వైధృతే శ్చిత్రా.

తా. విష్కంభము, వ్యతీపాతము, శూల, పరిఘ, గండము, అగండము, వజ్రము, వ్యాఘాతము వైధృతి యీయోగములు వివా

హాదిశుభకర్మల కయోగ్యము లనియు, అశ్విని, ఆశ్రేష, మృగశిర, మఖ, మూల, అనూరాధ, పుష్య, పునర్వసు, చిత్ర ఈ నక్షత్రముల నుచ్చస్థానమందుండెడి నక్షత్రము మొదలు ప్రదక్షిణక్రమముగాఁ దెలియవలయుననియు నే యోగమునకు నే నక్షత్రములు చెప్పియున్నవో యవి మొదలుచేసి ప్రదక్షిణక్రమముగా లిఖింపవలయు ననఁగా విష్కంభమునకు నశ్విని, వ్యతీపాతకు నాశ్రేష యీ క్రమమున లిఖింపవలయును.

అవ. గ్రహణోత్పాతదోష మాహ —

ఉత్పాతగ్రహణేభ్య ఏవతు పరం సప్తాహ మేవం త్యజే
ద్ధిష్ణ్యం తత్త్రిదృతుత్రయేఽఖిలశుభే నేష్టంచ మృత్యుప్రదమ్,
గ్రస్తేఽస్తే పురతోఽర్ధ మేవపరతో గ్రస్తోదయేఽహ్నాం త్రయం
సంధ్యాయామపి సప్తసప్త దివసాన్నిశ్శేష ఏవం త్యజేత్. 88

వ్యా. — ఉత్పాతేతి ఉత్పాతాః భూకంపధూమకేత్వాదయః, గ్రహణాని సూర్యాచంద్రమసోః సర్వగ్రాసగ్రహణాని, తేభ్యః పరం పరతః, సప్తాహమేవంత్యజేత్, శుభకర్మణీతిశేషః. యన్నక్షత్రే ఉత్పాతగ్రహణాదయః సముత్పద్యంతే తత్తద్ధిష్ణ్యం తన్నక్షత్రం ఋతుత్రయం షణ్మాసేషు, అఖిలేశుభే మృత్యుప్రదం అతో నేష్టం గ్రస్తాస్తమయాదేర్విశేషమాహ. — గ్రస్తేఽస్తఇతి. గ్రస్తేఽస్తే గ్రస్తాస్తమయ ఖండగ్రహణవిషయే, పురతః పూర్వం అర్ధమేవ సప్తాహార్ధం సార్ధదినత్రయమేవ, త్యాజ్యం. గ్రస్తోదయే గ్రస్తోదయఖండగ్రహణేతు, పరతః గ్రహణా దూర్ధ్వం, అహ్నాం త్రయందినత్రయం త్యాజ్యం. సంధ్యాయా మపి నిశ్శేషే సర్వగ్రాసగ్రస్తాస్తమయగ్రస్తోదయగ్రహణేఽపి సప్తసప్త దివసాన్ త్యజేత్ సర్వగ్రాసగ్రస్తాస్తమయేపూర్వం సప్తాహం-సర్వగ్రాసగ్రస్తోదయే ఊర్ధ్వం, సప్తాహం అన్యత్ర ఖండగ్రహణే ష్వనుపాతేన యోజనీయం. ఏవం మాసవిషయేఽపి. తదుక్తం, 'సర్వగ్రాసేషు షణ్మాసం అర్ధగ్రాసే తదర్ధకమ్, తదంతరేఽనుపాతేన త్యజేద్భం గ్రహణాహత' మితి.

అవ. గ్రహణోత్పాతదోషములఁ జెప్పుచున్నాఁడు. —

తా. ఉత్పాతము లనఁగా భూకంపనము, ధూమకేతువు మొదలగునుత్పాతములును సూర్యచంద్రగ్రహణములును గలిగెనేని యనంతరమం దేడుహాసరములపర్యంతము శుభకర్మలు చేయఁగూడదనియు, నేనక్షత్రమం దీచెప్పినభూకంపనాద్యుత్పాతములు గలుగుచున్నవో యానక్షత్రముగృత్యుప్రదమౌటవలన నాఱునెలలపర్యంతము వివాహాదిశుభకర్మల విషయమై యయోగ్యమనియు, సర్వగ్రహణమై గ్రస్తాస్త

మయమైన పక్షమునకుమందు 3½ దినముకూడదనియు, సర్ధగ్రహణాగ్రస్తోదయవిషయమై యనంతరము మూఁడుదివసములు కూడవనియు, సాయంకాలమున గ్రస్తాస్తమయమైనసర్వగ్రస్తగ్రహణమందు ముందు 2 దివసములు గ్రస్తోదయసర్వగ్రస్తగ్రహణమం దనంతరమం దేడు దివసములును కూడవనియు, మఱియు గ్రహణవిద్ధనక్షత్రము పూర్ణగ్రహణమునందు, ౬ మాసములవఱకు, సర్ధగ్రహణమునందు 3 మాసములవఱకు నీరీతిగా శుభకర్మ విషయమై యోగ్యము గాదనియు నెఱుఁగవలయు.

అవ. క్రూరయుక్తధిష్ణ్యదోష మాహ.—

తద్ధిష్ణ్యం జ్వలితంతు పాపసహితం మృత్యుప్రదం పృష్ఠభం
భస్మాఖ్యం త్వథ ధూమితం చ పురతో ధిష్ణ్యం వివాహాదిషు,
రాశిః క్రూరయుత స్తదాఖ్యఫలద శ్చాన్యౌ చ తౌ తాదృశౌ
పృష్ఠాగ్రౌ శుభ సంయుతౌ యది శుభౌ స్యాతాంతు రాశీతుతౌ. 89

వ్యా.—తద్ధిష్ణ్య మితి.పాపసహితం పాపగ్రహయుక్తం,తద్ధిష్ణ్యం తన్నక్షత్రం, జ్వలితం జ్వలితసంజ్ఞం, పృష్ఠభం పాపగ్రహయుక్తనక్షత్రంతు, భస్మాఖ్యం భస్మసంజ్ఞికం, అతః పురతో ధిష్ణ్యం పాపగ్రహస్య అగ్రగతం నక్షత్రంతు,ధూమితంధూమితసంజ్ఞికం. ఏతన్నక్షత్ర త్రయం మృత్యుప్రదం, అతో వివాహాదిషుత్యాజ్యం. క్రూరయుతః పాపగ్రహాక్రాంతరాశిశ్చ,తదాఖ్యఫలదః తదాఖ్యః జ్వలితసంజ్ఞః తత్ఫలదఃపూర్వవన్మృత్యుప్రదః,అన్యౌతౌ పాపగ్రహపృష్ఠాగ్రగతౌరాశి భస్మితధూమితాఖ్యౌ అత్రవిశేష మాహ-పృష్ఠాగ్రౌరాశీ శుభసంయుతౌ యది, తదాశుభౌస్యాతాం శుభప్రదౌ భవేతామ్.

అవ. క్రూరయుక్తధిష్ణ్య మనుదోషమును జెప్పుచున్నాఁడు.—


తా. పాపగ్రహముతోఁ గూడిననక్షత్రముజ్వలితసంజ్ఞికమనియుఁ, బాపగ్రహమునకు వెంబడియున్న నక్షత్రము భస్మసంజ్ఞికమనియు, పాపగ్రహమునకుముందున్ననక్షత్రము ధూమితసంజ్ఞికమనియు, నీమూఁడు నక్షత్రములు మృత్యుప్రదము లౌటవలన వివాహాదివిషయమై నిషేధింపవలయుననియు పాపగ్రహయుక్తమైన రాశియును జ్వలితసంజ్ఞికమేగనుక ముందుఁ జెప్పిన ఫలప్రదమనియు, మిగిలిన పృష్ఠాగ్రగతరాసులు భస్మితధూమితసంజ్ఞికములైనను శుభగ్రహయుక్తము లాయెనేని శుభప్రదము లనియు నెఱుంగఁదగును.

అవ. అథ పంచశలాకచక్ర ముద్ధరన్ పాపగ్రహవిద్ధదోష మాహ.—

తిర్యక్పంచ తథోర్ధ్వగా శ్శరమితా ద్వేద్వేచ కోణద్వయే
చక్రే౽త్రైవ విలిఖ్య శంభువిదిశి ద్వైతీయరేఖాదితః,
అష్టావింశతి భాని చ జ్వలనభాదీన్యేవ రేఖాగ్రతః
స్థాప్యాని గ్రహవేధవర్జిత ముడుగ్రాహ్యం వివాహే బుధైః 10

వ్యా.—తిర్యగితి. పంచరేఖా స్తిర్యగ్విలిఖిత్వా తథాశరమితాః పంచరేఖాఊర్ధ్వగా విలిఖేత్ పునః కోణద్వయే ఈశాన్యనైరృతికోణద్వయే ఆగ్నేయవాయవ్యకోణద్వయే చ, ద్వేద్వేరేఖే విలిఖేత్, అత్రైవచక్రే పంచశలాకచక్రఏవ, శంభువిదిశి ఈశాన్యవిదిశి, విద్యమానాయా ద్వితీయైవ ద్వైతీయా సారేఖా, తదాదితః ఈశాన్యకోణస్థ ద్వితీయరేఖా మారభ్యేత్యర్థః రేఖాగ్రేషు జ్వలనభాదీని కృత్తికాదీనిఅష్టావింశతి, భాని నక్షత్రాణి, స్థాప్యాని లేఖనీయాని గ్రహవేధవర్జితం గ్రహవేధశ్చయద్రేఖాగతనక్షత్రస్య యద్రేఖాగతనక్షత్రస్థితగ్రహేణ వేధః తద్వర్జితం, యథా-కృత్తికాయాంస్థిత పాపగ్రహేణ విశాఖాయాః వేధః, ఏవమన్యత్రాప్యూహ్యం. ఏతాదృశవేధహీనం, ఉడు నక్షత్రం, 'నక్షత్రమృక్షం భం తారా తారకాప్యుడువాస్త్రియా' మిత్యమరః. వివాహేబుధై ర్విద్వజ్జనై ర్గ్రాహ్యం. వివాహమిత్యుపలక్షణం సకలశుభకర్మస్వితిభావః.

తా. 5 అడ్డగీతలువ్రాసి దానిమీఁద, 5 నిడువుగీతలు వ్రాసి యీచక్రకోణములయందు రెండేసి గీతలువ్రాసి యీచక్రమం దీశాన్యకోణమందు వ్రాయఁబడిన రెండవ రేఖ మొదలుకొని యున్న రేఖాగ్రములయందును గ్రమముగాఁ గృత్తికాది 28 నక్షత్రములను వ్రాసి పరిశోధించి పాపగ్రహవేధ లేని నక్షత్రమందు వివాహాది శుభకార్యంబుల జేయుట పండిత సమ్మతము.



అవ. విషఘటికాదోష మాహ.—

నైశం వీర నలం నభో భయ కరం నీలం నరం ఫాల నా
గో నీరం హయ కార నీర భయ భూపో నేక భేకం తమః,
వారం నీర నకం నయం హయ తపో వారం నగం దస్రత
స్సంఖ్యోర్ధ్వం విషనాడికావ్యుదధయో లగ్నస్పృశో మృత్యుదాః.

వ్యా.—నైశ మితి. దస్రతః అశ్విన్యాదేః, నైశాదిసంఖ్యోర్ధ్వవిషనాడికాశ్చ తస్రః యథా నైశం అశ్విన్యాః పంచాశత్, భరణ్యాః వీరం చతుర్వింశతిః, కృత్తికాయాః నలం త్రింశత్, రోహిణ్యాః నభశ్చత్వారింశత్, మృగశీర్షస్య భయం చతుర్దశ, ఆర్ద్రాయాః కరంఏకవింశతిః, పునర్వస్వోః నీలం త్రింశత్, పుష్యస్య నరంవింశతిః, ఆశ్రేషాయాః ఫాలం ద్వాత్రింశత్, మఘాయాః నాగః త్రింశత్, పూర్వఫల్గున్యాః నీరంవింశతిః, ఉత్తరఫల్గున్యాః హయః అష్టాదశ, హస్తస్య కారః ఏకవింశతిః చిత్రాయాః నరంవింశతిః, స్వాత్యాః భయంచతుర్దశ, విశాఖాయాః భూపశ్చతుర్దశ, అనూరాధాయాః నేకందశ, జ్యేష్ఠాయాః భేకం చతుర్దశ, మూలస్య తమః షట్పంచాశత్, పూర్వాషాఢాయాః వారం చతుర్వింశతిః, ఉత్తరాషాఢాయాః నీరం వింశతిః, శ్రవణస్య నకం దశ, ధనిష్ఠాయాః నయందశ, శతభిషజః హయః అష్టాదశ, పూర్వాభాద్రాయాః తపః షోడశ, ఉత్తరాభాద్రాయాః వారం చతుర్వింశతిః, రేవత్యాః నగం త్రింశత్, ఏవ ముక్తసంఖ్యయా అశ్వినీ మారభ్య రేవత్యంతానాం ఋక్షాణాం ఉక్తఘటికానంతరం విషనాడికాః వర్జ్యఘటికాః, ఉదధయ శ్చతస్రః జ్ఞేయాః, తా ఏతా శ్చతస్రో ఘటికాః లగ్నస్పృశశ్చే న్మృత్యుదాః.

అవ. విషఘటికానిర్ణయమును జెప్పుచున్నాఁడు.—

తా. ౫౦, ౨౪, ౩౦, ౪౦, ౧౪, ౨౧, ౩౦, ౨౦, ౩౨, ౩౦, ౨౦, ౧౮, ౨౧, ౨౦, ౧౪, ౧౪, ౧౦, ౧౪, ౫౬, ౨౪, ౨౦, ౧౦, ౧౦, ౧౮, ౧౬, ౨౪, ౩౦, అశ్విన్యాదులగు ౨౭ నక్షత్రములకుఁ గ్రమంబుగఁ బైన వ్రాయఁబడిన యిరువదియేడువిధములసంఖ్యగల ఘడియలకుఁ బైననాలుగుఘడియలు విషఘటికలు గావున నివి వివాహాది లగ్నముఖ స్పృశించిన మృత్యుప్రదంబు లగును.

అవ. లగ్నాంశదోష మాహ.—

లగ్నాంశే ఽభ్యుదితే తదంశపతినా దృష్టే యుతే వా శుభై
ర్మిత్రేణాపి కరగ్రహస్తు శుభదో నోచే ద్వర స్యాంతకృత్,

అస్తాంశేఽపి తథైవ తత్పతియుతే దృష్టే శుభైర్వా గ్రహైః
కన్యాయాశ్శుభదో నచేన్నిధనదః పాణిగ్రహోలగ్నతః 92

వ్యా.—లగ్నాంశ ఇతి. లగ్నాంశే లగ్నస్యనవాంశకే, అభ్యుదితేసతి, తదంశపతినా తన్నవాంశాధిపతినా, తల్లగ్నే దృష్టే యుతేవా శుభగ్రహైః దృష్టే యుతేవా, మిత్రేణ నవాంశాధిపతేర్యో మిత్రగ్రహ స్సక్రూర శ్శుభోవా, తేనదృష్టే యుతేవా యది, కరగ్రహః వివాహః, శుభదః. నచేల్లగ్నే శుభగ్రహైః తదంశపతినావా తన్మిత్రేణవా, అయుతే అదృష్టేవా యది, తదాపరస్యాంతకృత్ మృత్యుప్రదః లగ్నతః అస్తాంశేఽపి తథైవ యల్లగ్నే యత్సంఖ్యాకో నవాంశోఽభ్యుదితః తత్సప్తమలగ్నే తత్సంఖ్యాకో నవాంశోఽస్తాంశః, తస్మిన్ తత్పతియుతే తదంశపతినా యుక్తే దృష్టేవాసతి, అథవా శుభగ్రహైస్సుతే దృష్టేవా యది, పాణిగ్రహః కన్యాయాః శుభదః. నచేత్ ఉక్తార్థాభావే, నిధనదో భవేత్.

అవ. లగ్నాస్తదోషమును జెప్పుచున్నాఁడు.—

తా. వివాహలగ్నమునకు నవాంశమును నిర్ణయించిన పిమ్మట లగ్నమానవాంశాధిపతిచేతనైనను, శుభగ్రహములచేతనైనను నవాంశాధిపమిత్రగ్రహముచేతనైనను చూడఁబడుచున్నను, లేక వీనితోఁగూడియున్నను నట్టిలగ్నమునఁ జేయఁబడినవివాహము వరునికిశుభకరంబగును. అట్లుగాకున్న హానికరంబగును. ఏలగ్నమునం దెన్నవయంశము నవాంశ మగునో యాలగ్నమున కేడవలగ్నమునం దన్నవ యంశమస్తాంశమగును అట్టియస్తాంశ మానవాంశాధిపతిచేతనైనను, శుభగ్రహములచేతనైనను, జూడఁబడుచునైనను లేక వీనితోఁగూడియైన నుండెనేని యిట్టిసమయమున నొనర్చి వివాహము కన్నియకు శుభప్రదం బగును. అట్లు గాకున్న మృత్యుప్రదం బగును.

అవ. గండాంతదోష మాహ.—

గండాంతన్తు యదంతరాళ ముభయో ర్నక్షత్రయో రశ్వినీ
రేవత్యోః పితృసార్పయోస్తు ఘటికా అష్టౌచ మృత్యుప్రదాః
చాపాళ్యో ర్ఝషమేషయోశ్చ మృగకర్కటాళీంద్రయో ర్మధ్యమే
నాడ్యేకైవ మృతిప్రదైవ యది సా వర్జ్యోత్తమాంశాన్వితా. 93

వ్యా.—గండాంత ఇతి. ఉభయో ర్నక్షత్రయోః రాశ్యోశ్చ యదంతరాళం తత్ గండాంతఇత్యుచ్యతే. తదేవ విశదయతి. ఉభయో ర్నక్షత్రయోః మూల

జ్యేష్ఠయోః, అశ్వినీరేవత్యోశ్చ, పిత్రుసార్పయో ర్యాశ్లేషామఘయోశ్చ, మధ్యమే అష్టౌ ఘటికాః మృత్యుప్రదాః. జ్యేష్ఠాయా అంత్యఘటికాశ్చతస్రః, మూలస్య ఆద్యఘటికాశ్చతస్రః, మిళిత్వా అష్టఘటికాభవంతీతి వివేకః. ఏవ ముత్తరత్రాప్యనుసంధేయం. చాపాళ్యోః ధనుర్వృశ్చికయోః, ఝుషమేషయోః, మీనమేషయోః, మృగరాట్కుళీరయోః సింహకర్కటయోశ్చ, ఏతయో ర్మధ్యే, నాడ్యేకా ఏకఘటికైవ, మృతిప్రదా. సా రాశ్యోరంతరాళఘటికా వర్గోత్తమాంశాన్వితాపి మృత్యుప్రదైవ.

అవ గండాంతదోషమును జెప్పుచున్నాఁడు.—

తా. జ్యేష్ఠామూలలు, అశ్వినీరేవతులు, మఘాశ్లేషలు ఈనక్షత్రముల మధ్యకాలమున ౮-ది ఘడియలు గండాంత మగును అనఁగా జ్యేష్ఠ, రేవతి, ఆశ్లేష నక్షత్రములతుదలయందు ౪ ఘడియలును మూల, అశ్విని, మఖ ఈనక్షత్రములయాదియందు ౪ ఘడియలును, నక్షత్రగండాంతములుగాన నిదియును, వృశ్చిక, మీన, కర్కటరాసుల తుదయం దరఘడియయు ధనుర్మేషసింహరాసుల యాదియం దర ఘడియయు రాశిగండాంత మగుటవలన నిది వర్గోత్తమాంశయుక్తమై యున్న నిదియును వివాహాదిశుభకర్మలవిషయమై మృత్యుప్రదము.

అవ. తిథిగండాంత మాహ.—

మాసాదే రథ పంచపంచ తిథయో నందాచ భద్రాజయా
రిక్తా స్యాచ్చ పునఃపున స్తదభిదాః పూర్ణా క్రమా త్పంచమీ,
నందాదౌ ఘటికాద్వయం నిధనకృత్పూర్ణాంత్యనాడీద్వయం
గండాంతా స్త్రివిధా స్సదా నిధనదా స్త్యాజ్యా వివాహాదిషు. 94

వ్యా — మాసాదేరితి మాసాదేః శుక్లప్రతిపదారభ్య, అథ అనంతరం, పంచపంచతిథయః, క్రమాత్, నందాభద్రాజయా రిక్తా, పూర్ణా ఇతి, పునఃపున స్తదభిధాః తత్సంజ్ఞికాభవంతి తత్ప్రయోజనమాహ-నందాదౌ ప్రతిపత్షష్ఠ్యేకాదశీనాం ఆదౌ, ఘటికాద్వయం నిధనకృత్ పూర్ణాంత్యనాడీద్వయం పూర్ణతిథ్యంతే ఘటికాద్వయంచ, నిధనకృత్. త్రివిధాః నక్షత్రరాశితిథిసంజ్ఞయా త్రివిధాః, గండాంతాః వివాహాదిషు సదా నిధనదాః అత స్త్యాజ్యాః.

అవ నందభద్రాదితిథినిర్ణయపూర్వకం తిథిగండాంతమును జెప్పుచున్నాఁడు.

తా. శుద్ధపాడ్యమి మొదలైదేసితిథులు క్రమంబుగ నంద భద్ర, జయ, రిక్త, పూర్ణ యనుసంజ్ఞ గలవై యుండును. అందు నంద

తిథులయాదియందు ౨ ఘడియలును, బూర్ణతిథులయంత్యమునందు ౨ ఘడియలును, తిథిగండాంతములనంబడును గాన నివి వివాహాదివిషయమై మృత్యుప్రదము లగు.

అవ. వ్యతీపాతవైధృతిదోషా నాహ—

త్యాజ్యౌ తౌ వ్యతిపాతవైధృతిమహాదోషౌ వివాహాదికే
హ్యానీతౌ గణితానుసారత ఇమౌ యోగౌ చ మృత్యుప్రదౌ,
దోషాణా మపి సర్వత స్సతతం సర్వేషు కర్మస్వపి
ప్రోక్తా స్తే హ్యఖిలైకవింశతిమహాదోషా స్తు మృత్యుప్రదాః. 95

వ్యా.—త్యాజ్యావితి. గణితానుసారతః గణితశాస్త్రానుసారేణ, సార్వవిత్తికస్తనిః. ఆనీతౌ ఇమౌ ప్రసిద్ధౌ యోగౌ వ్యతీపాతవైధృతిమహాదోషౌ, వివాహాదికే వివాహప్రభృతిశుభకర్మణి, దోషాణామపి ఏకవింశతిమహాదోషాణాం మధ్యే, సర్వతః సర్వప్రయత్నేన, సంతతం నిత్యం యథాతథా, మృత్యుప్రదౌ, అతస్త్యాజ్యౌ ప్రోక్తాః ఉక్తరీత్యా ప్రతిపాదితాః, తేఽఖిలైకవింశతిమహాదోషాస్తు, సర్వేషుకర్మసు మృత్యుప్రదాః.

అవ. వ్యతీపాతవైధృతిమహాదోషములఁ జెప్పుచున్నాఁడు.—

తా. గణితశాస్త్రానుసారముచేత దోషతరములుగా నేర్పఱుపఁబడిన వ్యతీపాతవైధృతియోగంబు లనెడిదోషంబులునుముందుఁ జెప్పఁబడియున్న యేకవింశతిమహాదోషములును వివాహాదివిషయమై మృత్యుప్రదంబు లని యెఱుంగవలయు.

అవ. దోషప్రతిపాదనం నిగమయతి.—

తల్లగ్నంచ శుభై స్త్రిభి ర్యుతమపి స్వోచ్చస్థితై స్స్వాలయ
స్వాంశస్థై ర్యది మిత్రగై ర్గుణశతై ర్లగ్నంచ పంచేష్టికమ్,
క్రూరేషు త్రిభవారిగేషు యదివా సర్గోత్తమాంశాన్వితం
లగ్నం దోషవిదూషితం యది తదా మృత్యుప్రదం స్యాత్రయోః.

వ్యా.—తల్లగ్నమితి స్వోచ్చస్థితైః స్వకీయోచ్చస్థానగతైః, స్వాలయస్వాంశస్థైః స్వక్షేత్రగతైర్వా, త్రిభి శ్శుభగ్రహై ర్యుక్తమపి, తల్లగ్నం వివాహాదిలగ్నం, గుణశతైర్యుతమపి, పంచేష్టికం పంచేష్టికబలయుక్తమపి, క్రూరేషు పాపగ్రహేషు, త్రిభవారిగేషుతృతీయైకాదశషష్ఠేషు స్థితేషుసత్సువా యది, లగ్నం వర్గోత్తమాంశాన్వత

మపి, దోషవిదూషితం ఉక్తైకవింశతిమహాదోషాణా మన్యతమేన దూషితంచేత్తదా, లగ్నం, తయో ర్దంపత్యోః, మృత్యుప్రదం స్యాత్.

తా. గణితముఁ జేయనేర్పడిన ఆయువుయొక్క సంఖ్య ౬౦ యింటికి హెచ్చుగానుండు నేని గృహపతికి శుభకరంబగును ౬౦ యింటికి తక్కువగా నుండె నేని హానికరం బగు గణితమువలన నేర్పడిన ఇంద్రాద్యష్టదిక్పతులు వరుసగ సౌభాగ్యము, గృహదహనము, అశుభము, శత్రుభయము; పశులాభము, స్థానచలనము, ధాన్యము, శుభము ఈయష్టవిధఫలములఁ గలుగఁజేయుదురు.

అవ. అథ చైత్రాదిమాసానాం క్రమా త్ఫల మాహ —

చైత్రాద్యాః క్రమశ శ్శుభం బహుధనం మృత్యుం చ గోనాశనం
గోలాభం సుతనాశనం త్వనశనం సంపూర్ణసౌఖ్యం సదా,
ధాన్యం వహ్నిభయం జయం బహుసుఖం స్తంభప్రతిష్ఠాగమే
కుర్యు స్తద్గృహిణ శ్శుభోఽప్యశుభకృ న్మాసో మలాఖ్యో యది.

వ్యా — చైత్రాద్యా ఇతి. చైత్రాద్యాః చైత్రాదిద్వాదశమాసాః స్తంభప్రతిష్ఠాగమే స్తంభప్రతిష్ఠాకాలే క్రమశః తత్తత్ఫలాని కుర్యు రితి సంబంధః. యథా చైత్రమాస శ్శుభం వైశాఖో బహుధనం జ్యేష్ఠో మృత్యుం ఆషాఢో గోనాశనం శ్రావణో గోలాభం భాద్రపద స్సుతనాశనం ఆశ్వయుజః అనశన మన్నాభావం కార్తీక స్సంపూర్ణసౌఖ్యం మార్గశీర్షో ధాన్యం పౌషః వహ్నిభయం మాఘో జయం ఫాల్గునో బహుసుఖ మితి శుభోపి మలాఖ్యో మాసః అధికమాసో యది తద్గృహిణః తద్గృహపతే రశుభకృద్భవతి

అవ. చైత్రాదిద్వాదశమాసములకు ఫలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. చైత్రమాసము మొదలు ఫాల్గునమాసమువఱకు ౧౨ మాసములలో గృహమునకు స్తంభప్రతిష్ఠఁ జేసి రేని క్రమముగ శుభము అధికధనము మరణము పశునాశము పశులాభము పుత్రనాశము అశ

నాభావము సంపూర్ణసుఖము ధాన్యము అగ్నిభయముజయము బహు సౌఖ్యము ఈద్వాదశవిధఫలములు గలుగుననియు ఈ మాసములలో నధికమాసము శుభకరంబైన మాసముగానుండెనేని నదియు నశుభకరంబు

అవ. చరరాశ్యాదిగతసూర్యఫల మాహ —

తిగ్మాంశు శ్చరరాశిగః స్థిరగతో వాప్యర్థకృ త్సర్వదా
మృత్యుస్స్యా ద్ద్విశరీరగో గృహపతేః స్తంభ ప్రతిష్ఠాగమే,
వారా వారదినేశయో రనలదా క్షీణ శ్శశీ శోకకృ
త్పూర్ణః పుత్రకృ దర్థదా గురుభృగూ జ్ఞః స్థైర్యకృ ద్భానుజః.

వ్యా. — తిగ్మాంశు రితి. తిగ్మాంశుః సూర్యః చరరాశిగోవా స్థిరరాశిగతః స్థిరరాశిగోవా సర్వదా అర్థకృ ద్భవతి. స్తంభప్రతిష్ఠాగమే స్తంభప్రతిష్ఠాకాలే సూర్యో ద్విశరీరగః ద్విస్వభావరాశిగతశ్చేత్ గృహపతేః మృత్యుః స్యాత్. అథ వారఫల మాహ, — ఆరదినేశయోః ఆరో౽ంగారకః దినేశః సూర్యః తయో ర్వారౌ కుజభానువాసరౌ అనలదౌ ఏతద్వారద్వయే స్తంభప్రతిష్ఠా చేత్ తద్గృహం దగ్ధం భవే దిత్యర్థః. క్షీణః శశీ క్షీణేందువార ఇత్యర్థః శోకకృత్ పూర్ణఃచంద్రః పూర్ణేందువాసరః పుత్రకృత్ గురుభృగూ గురుశుక్రవారౌ సంపత్కరౌ. జ్ఞః బుధవాసరః భానుజః శనివాసరశ్చ స్థైర్యకృత్. చిరకాలస్థితికారణా విత్యర్థః.

అవ చరరాశ్యాదిగతసూర్యఫలమును జెప్పుచున్నాఁడు —

తా. గృహమునకు స్తంభప్రతిష్ఠఁ జేయు సమయమున సూర్యుఁడు చరస్థిరనామాంకితములగు లగ్నములయందున్న ధనప్రదుఁడగు ద్విస్వభావలగ్నగతుండై యున్న గృహపతికి మృత్యుకరుఁడగు. భాన్వంగారకవారములయందు స్తంభప్రతిష్ఠచేయఁబడిన గృహ మగ్నిదగ్ధమగు. క్షీణచంద్రవారము దుఃఖప్రదమగు. పూర్ణేందువారము సుపుత్రప్రదమగు. గురుభృగువారము లు సంపత్కరంబు లగు. బుధశనివారములు స్థిరకరంబు లగును.

అవ అథ లగ్నఫలా న్యాహ —

సూర్యాంగారకలగ్నవర్గరహితం సర్వం స్థిరం శోభనం
లగ్నం వా ద్విశరీర మత్ర గృహిణో లగ్నం చరం చంచలమ్,
సూర్యాంగారకలగ్న మప్యథ శుభం సౌమ్యగ్రహై స్సంయుతం

251

సౌమ్యై ర్వా యది వీక్షితం సుబలిభిః క్రూరా స్త్రిషష్ఠాయగాః.

వ్యా — సూర్యేతి. సూర్యాంగారకలగ్నషడ్వర్గసహితం సూర్యాంగారకయోః లగ్నే సింహవృశ్చికే తయో ర్వర్గం షడ్వర్గంచ తాభ్యాం సహితం సర్వాంగస్థిరం శోభనం కించ ద్విశరీరం ద్విస్వభావమపి లగ్నం గృహిణః అత్ర స్తంభప్రతిష్ఠాయాం శుభం. చరలగ్నంచేత్ చంచలం చలనప్రదం భవేత్. అథవా సూర్యాంగారకలగ్నం సింహవృశ్చికమపి సౌమ్యగ్రహై స్సంయుతం యుక్తంచే చ్ఛుభం అథవా సుబలిభిః అధికబలయుక్తై స్సౌమ్యైః శుభగ్రహైః వీక్షితం దృష్టంవా యది శుభం. అథవా క్రూరాః పాపగ్రహాః త్రిషష్ఠాయగాః లగ్నాత్ త్రిషష్ఠైకాదశస్థానగతా యది తదావా సూర్యాంగారకలగ్నం శుభం భవతి.

అవ. లగ్నఫలములఁ జెప్పుచున్నాఁడు. —

తా. సింహవృశ్చికలగ్నములును వానిషడ్వర్గములుంగాక తక్కినస్థిరలగ్నములును ద్విస్వభావలగ్నంబులును స్తంభప్రతిష్ఠకు శుభకరంబు లగును చరలగ్నము చాంచల్యము నిచ్చు. మఱియు నిషిద్ధములైన సింహవృశ్చికములు శుభగ్రహయుక్తములై యున్నను అధికబలయుక్తములగు శుభగ్రహములచేఁ జూడఁబడుచున్నను పాపగ్రహములు ౩, ౬, ౧౧ ఈస్థానములయం దుండినపు డీలగ్నములు శుభకరంబు లగును

అవ. అథ నక్షత్రాణాం తిర్యగధఊర్ధ్వముఖత్వం దర్శయన్ తేషాం తత్ర ప్రతివినియోగ మాహ —

పౌష్ణాదిత్యకరత్రయాశ్విశశభృన్మిత్రద్వయాఖ్యా శ్శుభాః
స్స్యు స్తిర్యఙ్ముఖతారకా గృహవిధౌ ముఖ్యా నవాధోముఖాః,
కూపాదౌ తు పితృద్విదైవదనుజాహ్యాగ్నిత్రిపూర్వాంతకా
శ్శేషా స్తూర్ధ్వముఖాభిధా నవ శుభా వృక్షాదిసంస్థాపనే. 252

వ్యా — పౌష్ణేతి. పౌష్ణాదిత్యకరత్రయాశ్విశశభృన్మిత్రద్వయాఖ్యాః రేవతీపునర్వసూహస్తచిత్రాస్వాత్యశ్వినీమృగశీర్షానూరాధాజ్యేష్ఠాఖ్యాః నవ తిర్యఙ్ముఖతారకాః గృహవిధౌ స్తంభప్రతిష్ఠాయాం శుభా స్స్యుః. పితృద్విదైవదనుజాహ్యగ్నిత్రిపూర్వాంతకాః మఘావిశాఖామూలాశ్లేషాకృత్తికాపూర్వఫల్గునీపూర్వాషాఢాపూర్వాభాద్రాభరణ్యః నవాధోముఖా స్తారకాః కూపాదౌ కూపవాపీతటాకాదిఖననకర్మణి ముఖ్యాః. శేషాస్తు పుష్యార్ద్రాశ్రవణోత్తరోత్తరాషాఢోత్తరాభాద్రాశతభిషగ్రోహిణీధనిష్ఠాః నవోర్ధ్వముఖాభిధా స్తారకాః వృక్షాదిసంస్థాపనే శుభాః.

అవ. నక్షత్రములకు తిర్యఙ్ముఖాధోముఖోర్ధ్వముఖత్వములను వానికి ఫలములను జెప్పుచున్నాఁడు.—

తా. అశ్విని మొదలు రేవతివఱకు నిరువదియేడునక్షత్రములఁ దెలిసికొనుట కీక్రింద వ్రాయఁబడియున్న నక్షత్రజ్ఞాపకంబులగు సంఖ్యలచేత నాసంఖ్యావాచ్యనక్షత్రములఁ దెలిసికొనవలయు. నక్షత్రజ్ఞాపకంబులగు సంఖ్యలు ౧, ౫, ౭, ౧౩, ౧౪, ౧౫, ౧౭, ౧౮, ౨౭ ఈసంఖ్యావాచ్యంబులగు తిర్యఙ్ముఖనక్షత్రములు స్తంభప్రతిష్ఠకు శుభకరంబులు. ౨. ౩, ౯, ౧౦, ౧౧, ౧౬, ౧౯, ౨౦, ౨౫ ఈ సంఖ్యావాచ్యంబులగు నధోముఖనక్షత్రములు బావులు, గుంటలు, చెఱువులు మొదలైనవానిని త్రవ్వుటకు శ్రేష్ఠములు. ౪, ౬, ౮, ౧౨, ౨౧, ౨౨, ౨౩, ౨౪, ౨౬ ఈసంఖ్యావాచ్యంబులగు నూర్ధ్వముఖనక్షత్రములు ౯-న్ని వనములు పైరులు మొదలైనవానినిస్థాపించు నెడల శుభకరంబు లగును.

అవ. పూర్వం సామాన్యేన స్తంభప్రతిష్ఠానక్షత్రాణ్యుక్త్వా ఇదానీం విశేషేణ నిరూపయతి.—

నాసత్యాదితి రేవతీకరగురుశ్రోణత్రయేందూత్తరా
మిత్రత్వష్టృవిధాతృభేషు సుతదా స్తంభప్రతిష్ఠార్థదా,
యన్నిర్మాణగృహేశదేశవివరే స్తంభప్రతిష్ఠాం శుభాం
కృత్వా తద్గృహసంయుతాన్యభవనం కార్యం తథా తద్యుతమ్.

వ్యా.—నాసత్యేతి. నాసత్యః అశ్వినీ అదితిః పునర్వసూ రేవతీ ప్రసిద్ధా కరో హస్తః గురుః పుష్యః శ్రోణత్రయం శ్రవణధనిష్ఠాశతభిషజః ఇందుః మృగశీర్షం ఉత్తరాత్రయం మిత్ర మనూరాధా త్వష్టా చిత్రా విధాతా రోహిణీ ఏతేషు పంచదశనక్షత్రేషు స్తంభప్రతిష్ఠాసుతదా పుత్రదా అర్థదా సంపత్కరా చ యన్నిర్మాణగృహేశదేశవివరే యత్ నిర్మాణగృహం తస్య ఈశదేశః ఈశాన్యా దిక్ తస్యాం దిశి వివరే గర్తే శుభాం స్తంభప్రతిష్ఠాం కృత్వా తదనంతరం తద్గృహసంయుతాన్యభవనం తద్గృహేణ సంయుతయుక్తం అన్యభవనంగృహాంతరం కార్యం నిర్మాతవ్యం. తథా తద్యుతం గృహాంతరమపి కార్యం ప్రథమగృహస్తంభప్రతిష్ఠాయా మేవ ముఖ్యనక్షత్రాదివిశేషవిచారః. నతు ప్రతిగృహస్యాపీ త్యాశయః.

అవ. పూర్వశ్లోకమందు సామాన్యముగా స్తంభప్రతిష్ఠకు నక్షత్రములఁ జెప్పి మరల విశేషనక్షత్రములఁ జెప్పుచున్నాఁడు.—

తా. అశ్వి,పున, రేవ, హ,పుష్య, శ్ర,ధని, శత,మృ,ఉత్త,ఉషా, ఉభా, అనూ,చి, రో ఈ౧౫ నక్షత్రములు పుత్రకరంబులును సంపత్కరంబులు. ఆ స్తంభమును తాను కట్టఁబోయెడిగృహమున కీశాన్యదిక్కున నొకపల్లము త్రవ్వి అందుఁ బ్రతిష్ఠచేసి పిమ్మట గృహనిర్మాణము చేయవలయును. ఇట్లు నిర్మితమైనగృహముతో మరల నెన్నిగృహములుగాని నిర్మాణముఁజేయునెడల లగ్నాదివిచారము లనావశ్యకములు.

అవ. వాస్తుపురుషస్థితిక్రమ మాహ.—

మాసేషు క్రమశ స్త్రిషు త్రిషు సదా ప్రాచీనభస్యాదితః
స్వోపాదేయమహీషు వాస్తుపురుష స్తద్వామశాయీ భవేత్,
త్యక్త్వా తచ్చరణేక్షణస్థకకుభౌ తత్పృష్ఠమూర్ధస్థది
క్ఛాలాస్వేవ వినిక్షిపే త్తదుదరే శంకుం యథోక్తం సుధీః. 254

వ్యా —మాసే ష్వితి వాస్తుపురుషః క్రమశో వక్ష్యమాణప్రకారేణ ప్రాచీనభస్యాదితః, ప్రాచీ మాతభ్య మాసేషు భాద్రపదమాసభ్యేత్యర్థః త్రిషు త్రిషు మాసేషు సదా తిష్ఠతి. అయమే వాశయః. ప్రాచ్యాం భాద్రపదాశ్వయుజకార్తికేషు, తతః దక్షిణస్యాం మార్గశీర్ష పౌషమాఘేషు, ప్రతీచ్యాం ఫాల్గునచైత్రవైశాఖేషు, ఉదీచ్యాం జ్యేష్ఠాషాఢశ్రావణే ష్వితి స్వోపాదేయమహీషు స్వోపాదేయాః యాం మహ్యాః తాను వామశాయీ వామభాగశాయీ భవేత్. తచ్చరణేక్షణస్థకకుభౌ తస్య వాస్తుపురుషస్య చరణేక్షణస్థే యే కకుభౌ దిశౌ తే 'దిశ స్తు కకుభః కాష్ఠా' ఇత్యమరః త్యక్త్వా విహాయ తత్పృష్ఠమూర్ధస్థదిక్ఛాలాసు తస్య వాస్తుపురుషస్య పృష్ఠమూర్ధ్నోః యే దిశౌ స్తః తయో ర్యా శ్శాలా గృహాః తాస్వేవ తదుదరే తన్మధ్యభాగ ఏవ సుధీ ర్విద్వాన్ యథోక్తం శాస్త్రోక్తరీత్యా శంకుం వినిక్షిపేత్ స్థాపయేత్.

అవ వాస్తుపురుషుం డుండెడిక్రమమును దానికి ఫలమును జెప్పుచున్నాఁడు.—

తా. వాస్తుపురుషుఁడు భాద్రపదము మొదలు 3 మాసములు తూర్పుతలగాను, మార్గశీర్షము మొదలు 3 మాసములు దక్షిణశిరస్సుగాను, ఫాల్గునము మొదలు 3 మాసములు పడమటితలగాను, జ్యేష్ఠమాసము మొదలు 3 మాసములవఱకు నుత్తరశిరస్సు గాను, యెడమప్రక్కగా మల్లి శయనించియుండునుగాన నతనిపాదములున్న

దిక్కును నేత్రములచూపున్న దిక్కును వదలి యతని శిరస్సును వీపు నున్నదిక్కులయందుఁ దాఁ గట్టెడు గృహమునకు మధ్యభాగమున శాస్త్రప్రకారముగ శంకుస్థాపనఁ జేయవలయును.

అవ. శంకులక్షణమాహ.—

తచ్ఛంకుం త్రివిధం విభజ్య సమశః శ్చోర్ధ్వాదిభాగత్రయే
ష్వష్టాశ్రం చతురశ్ర మవ్రణ మృజుం చానశ్ర మేవంవిధమ్,
సర్వేషాం చ వితస్తిమాత్ర మవధిః స్వర్ణాదిరత్నాన్వితం
గంధాద్యై రభిపూజితం శుభదినే శంకుం న్యసే న్మఙ్గళైః. 255

వ్యా.—తదితి.సర్వేషాం సర్వవర్ణానాం వితస్తిమాత్రం ద్వాదశాంగుళమాత్ర మవధిః ప్రమాణం 'వితస్తి ర్ద్వాదశాంగుళ' మిత్యమరః తచ్ఛంకుం ద్వాదశాంగుళపరిమితశంకుం సమశః అన్యూనాధికం యథాతథా త్రివిధం విభజ్య ఊర్ధ్వాదిభాగత్రయే ఊర్ధ్వమధ్యమాధోభాగేషు ఊర్ధ్వభాగే అష్టాశ్రం అష్టౌ అశ్రయః కోణాని యస్య తం మధ్యమభాగేచతురశ్రం అధోభాగే అనశ్రం నిష్కోణం వర్తులాకార మిత్యర్థః. కించ అవ్రణం కోటరాదిరహితం ఋజుం అవక్రం ఏవంవిధం ఉక్తలక్షణసంపన్నం శంకుం గంధాద్యైః గంధపుష్పాక్షతై రభిపూజితం కృత్వా స్వర్ణాదిరత్నాన్వితే సువర్ణప్రవాళమౌక్తికాదిసమన్వితే గర్త ఇతిశేషః. మఙ్గళైః మంగళతూర్యఘోషైః శుభదినే పూర్వోక్తలక్షణసంపన్నే శుభదినే న్యసేత్ నిక్షిపేత్.

అవ. శంకులక్షణమును జెప్పుచున్నాఁడు.—

తా. బ్రాహ్మణాది సమస్తవర్ణంబులవారును తొఱ్ఱ ముడి వంపు లేకయుండెడు మూఁరునజానెఁడుపొడవున నొకమేకు నేర్పఱచి యామేకును సమాంశములుగా 3 భాగములుచేసి అందు అధోభాగమున గుండుగను మధ్యభాగమును నాలుగుమూలలు గలదిగాను మొదట నెనిమిదిమూలలు గలుగునట్లు చెక్కి దానిని స్వర్ణరత్నాదులతోనున్నపల్లమున శుభనక్షత్రలగ్నయుక్తమగు దివసంబున మంగళవాద్యఘోషములతోడ నాటవలయును.

అవ. శంకుప్రక్షేపణస్థానా న్యాహ.—

వాపీకూపతటాకసేతుపరిఖా స్వోతాను భిత్తే రధో
భిత్తీనా మపి బాహ్యదేశనికటే సర్వత్ర దేవాలయే,

భిత్తీనా మపి చాంతరే చ నిలయే నౄణాం పశూనాం సదా
తావత్కాలగృహస్థితి ర్గృహపతే ర్యావ చ్ఛంకుస్థితిః. 256

వ్యా.—వాపీతి. వాపీకూపతటాకసేతుపరిఖాసు ఏతాసు భిత్తేః కుడ్యస్య 'భిత్తిః స్త్రీ కుడ్య మేడూక' మిత్యమరః అధః అధోభాగే సర్వత్ర దేవాలయే సకలదేవతామందిరేషు భిత్తీనాం బాహ్యదేశనికటే బాహ్యదేశసమీపే నౄణాం మనుష్యాణాం పశూనాం నిలయేచ భిత్తీనా మంతరే మధ్యదేశ ఏవ శంకుం నిక్షిపే దితి శేషః. శంకుస్థాపనఫల మాహ శంకుస్థితిః యావత్ గృహపతేర్యజమానస్య తావత్కాలగృహస్థితిః తావా న్కాలో యస్యాస్సా తావత్కాలా గృహే స్థితిః. చిరకాలస్థాయినం శంకుం నిక్షిపే దిత్యాశయః.

అవ. శంకువును స్థాపించుటకు స్థలమును జెప్పుచున్నాఁడు.—

తా. బావి, చెఱువు, గుంటలు నేర్పఱచెడిసమయమున వాని కట్టలక్రిందను దేవాలయములుఁగట్టెడుసమయమున ప్రాకారమునకు వెలపట సమీపప్రదేశమునను పశువులకొట్టము గృహనిర్మాణము చేయునెడల తా మేర్పఱచుకొనియున్న ఆయమునకు మధ్యప్రదేశమందును శంకుస్థాపన చేయవలయుననియును, మఱియు శంకువెంతకాలమువఱకు నుండునో అంతకాల మాగృహపతి సౌఖ్యముగనుండునుగాన బహుకాల ముండఁదగినమ్రాఁకుచే శంకువు నేర్పఱచవలయును.

అవ. అథ శంకు గృహదారూణాం శుభాశుభవృక్షనిర్ణయమాహ —

కారంజార్జునసాలనీపకుటజాః పారాదమందారకా
బిల్వా వైణవయుగ్మపత్రఖదిరా వృక్షా శ్శుభా స్సద్మసు,
త్యాజ్యా దగ్ధవిభీతకాస్స్నుహివటా నింబా శ్చ యే కంటకా
హ్యశ్వత్థామ్రకపిత్థతాళీవకుళప్లక్షా అగస్త్యాదయః. 257

వ్యా.—కారం జేతి. కారంజాః నక్తమాలాః ఆంధ్రభాషాయాం (కానుగ) అర్జునాః కకుభాః ఆంధ్రభాషాయాం (మద్ది) సాలాః సర్జకాః ఆంధ్రభాషాయాం (ఏపె) నీపాః కదంబాః ఆంధ్రభాషాయాం (గడప) కుటజాః ఆంధ్రభాషాయాం (కొడిశపాల) పారాదాః తాలవిశేషాః మందారాః పారిభద్రకాః బిల్వాః ప్రసిద్ధాః వేణవ ఏవ వైణవాః వంశాః యుగ్మపత్రాః కోవిదారకాః ఆంధ్రభాషాయాం (దేవకాంచనము) ఖదిరాః ప్రసిద్ధాః ఏతే వృక్షాస్సద్మసు గృహేషు శుభాః అథాశుభవృక్షానాహ.—త్యాజ్యా ఇతి దగ్ధాః దగ్ధవృక్షాః విభీతకాః భూతవాసాః స్నుహయః ఆంధ్రభాషాయాం (జెముడు) వటాః నింబాః పిచుమందాః యే కంటకాః కంటకినో వృక్షా

స్తేఽపి అశ్వత్థాః ప్రసిద్ధాః ఆమ్రా శ్చూతాః కపిత్థాః తాలాః తాళవృక్షాః వకుళాః కేసరాః ప్లక్షాః ప్రసిద్ధాః అగస్త్యాః ఆంధ్రభాషాయాం (అవిశ) ఇత్యాదయో వృక్షాః గృహేషు త్యాజ్యాః. అశుభా ఇత్యర్థః.

అవ. శంకువును స్థాపించుటకును గృహము గట్టుటకును శుభాశుభవృక్షములఁ జెప్పుచున్నాఁడు —

తా. కానుగ, మద్ది, ఏపె, కడప, కొండికపాల, శ్రీతాళము, పారిజాతము, మారేడు, వెదురు, దేవకాంచనము, చంద్ర, ఇవి శుభకరంబులు. కాలినచెట్లు, తాండ్ర, భూతములుండుచెట్లు, మఱ్ఱి, అశ్వత్థము, మామిడి, వెలఁగ, ముండ్లుగలచెట్లు, తాటిచెట్లు, అశోకము, వేపచెట్లు, జువ్వి, అగిశ, ఈచెట్లు అశుభకరంబులు.

అవ. అథ గృహాణాం దిఙ్నిర్ణయ మాహ.—

ప్రాచ్యాం స్నానగృహం చ పాకసదనం వహ్నౌ తు సుప్త్యాలయో
యామ్యాయా మథ శస్త్రసద్మ దనుజే భుక్త్యాలయః పశ్చిమే,
వాయవ్యాం పశుమందిరం శుభకరం భండారవేశ్మోత్తరే
శైవే దేవగృహం ప్రశస్త మఖిలం స్వస్వాయకార్యం సదా. 258

వ్యా —ప్రాచ్యామితి. ప్రాచ్యాం దిశి స్నానగృహం, వహ్నౌ ఆగ్నేయ్యాం పాకసదనం పాకశాలా, యామ్యాయాం దక్షిణస్యాం సుప్త్యాలయః శయనగృహం, దనుజే నైరృత్యాం శస్త్రసద్మ ఆయుధగృహం, పశ్చిమే ప్రతీచ్యాం భుక్త్యాలయః భోజనగృహం, వాయవ్యాం పశుమందిరం పశుగృహం, ఉత్తరే భండారవేశ్మ ధనధాన్యాదిగృహం, శైవే ఈశాన్యదిశి దేవగృహం గృహదేవతామందిరం, నిర్మితంచేచ్ఛుభకరం. అఖిలం స్నానాదిసర్వగృహం స్వస్వాయం యథాతథా కార్యంచేత్ ప్రశస్తం. యస్యాం దిశి యదాయ ఉక్తః తస్యాం దిశి తదాయేన కార్య మితిభావః

అవ. గృహములకు దిఙ్నిర్ణయమును జెప్పుచున్నాఁడు.—

తా. తూర్పున స్నానగృహమును ఆగ్నేయమున వంటయిల్లును దక్షిణంబున పడకటిల్లును నైరృతిదిక్కున నాయుధగృహమునుపశ్చిమంబున భోజనగృహమును వాయవ్యమున పశువులగృహమును ఉత్తరంబున బొక్కసపుగృహమును ఈశాన్యభాగమున దేవపూజాగృహమును నీవరుసనఁ గట్టిరేని మంగళకరంబు లగును. ఆయాగృహముల శిల్పశాస్త్రానుసారముగ నాయము దప్పకఁ గట్టవలయును.

అవ. అథ శ్లోకద్వయేన రాజ్ఞాం నైమిత్తికగృహస్థానవివేకమాహ —

ఇంద్రాగ్న్యో రథ మంథనస్య సదనం ఘాతం యమాగ్న్యోర్గృహం
దైతేయాంతకయోః పురీషసదనం విద్యాగృహం మధ్యమే,
రక్షోవారుణయో శ్చ రోదనగృహం తోయేశవాయవ్యయో
ర్మధ్యే కామగృహం కుబేరమరుతోః కుర్యా త్సదా భూపతిః. 259

వ్యా.—ఇంద్రాగ్న్యో రితి ఇంద్రాగ్న్యోః ప్రాగాగ్నేయదేశయో ర్మధ్యే మంథనస్య సదనం దధిమంథనశాలాం, యమాగ్న్యోః దక్షిణాగ్నేయయో రంతరాళే ఘాతం వ్రీహ్యాదిహననగృహం, దైతేయాంతకయోః నైరృతిదక్షిణయో ర్మధ్యే పురీష సదనం మూత్రపురీషోత్సర్గగృహం, రక్షోవారుణయోః నైరృతిపశ్చిమయో ర్మధ్యే విద్యాగృహం, తోయేశవాయవ్యయోః పశ్చిమవాయవ్యయో ర్మధ్యే రోదనగృహం, కుబేరమరుతోః ఉదగ్వాయవ్యయో ర్మధ్యే కామగృహం క్రీడాగృహం, ఏవం భూప తిః రాజా సదా కుర్యాత్.

కౌబేరీశ్వరయో శ్చ వైద్యభవనం శాక్రేశయో స్సూతికం
జ్యేష్ఠభ్రాతృపితృవ్యమాతృభవనం స్వస్థా ద్యమే పశ్చిమే,
శాలానా ముపరి స్థితేషు భవనే ష్వేవం విచింత్యం బుధై
రత్యుచ్చం న హి నాతినీచ మథవా సామ్యం గృహం కారయేత్.

వ్యా.—కౌబే రీతి కౌబేరీశ్వరయోః ఉదగీశానయో ర్మధ్యే వైద్యభవనం ఔషధగృహం, శాక్రేశయోః ప్రాగీశాన్యయో ర్మధ్యే సూతికం స్త్రీణాం ప్రసూతిగృహం, స్వస్థాద్గృహాత్ యమే దక్షిణస్యాం పశ్చిమే చ జ్యేష్ఠభ్రాతృపితృవ్యమాతౄణాం గృహం కుర్యాత్. శాలానాం గృహాణాం ఉపరిస్థితేషు భవనేష్వపి ఏవ ముక్తరీత్యా ఆయాదికం బుధైః జ్యోతిశ్శాస్త్రజ్ఞైః విచింత్యం విశేషేణాలోచనీయం. అత్యుచ్చం అత్యంతోన్నతం అథవా అతినీచం అత్యంతహీనం అత్యంతహ్రస్వమపి గృహం న కారయేత్, కింతు సామ్యం అనతిహ్రస్వం అనత్యుచ్చం చ గృహం న కారయేత్.

అవ. రెండుశ్లోకములచేత రాజులనైమిత్తికగృహములకు స్థానములఁ జెప్పుచున్నాఁడు—

తా. ప్రాగాగ్నేయదిక్కులకు మధ్యభాగంబున పెరుగుజిలుకుటకును, దక్షిణాగ్నేయమధ్యభాగంబున ధాన్యముదంపుటకును, నిరృతిదక్షిణములకు మధ్యమభాగంబున మూత్రాద్యుత్సర్జనమునకును, నైరృతిపశ్చిమంబులకు మధ్యంబున విద్యాభ్యాసమునకును, పశ్చిమవాయవ్యములకు మధ్యంబున దుఃఖించుటకును, ఉత్తరవాయవ్యములకు మధ్యంబున క్రీడించుటకు, నీశానోత్తరములకు మధ్యంబున వైద్యము జేయుటకును, ప్రాగీశాన్యములకు మధ్యంబున ప్రసూతికిని గృహము నేర్ప

ఆచవలయును. తనయింటికి దక్షిణంబుననయినం బశ్చిమంబుననయి నను తనయన్న పెత్తండ్రి పినతండ్రి వీరలకు గృహముల నేర్పఱచవ లయును పైనిద్దెగట్టించు నెడల నీగృహములకుఁ జెప్పఁబడినక్రమంబు ననే ఆయము మొదలగు లక్షణముల నాలోచింపవలయును. మిక్కిలి పొట్టి పొడవు లేక సమముగా నుండునటుల గృహములు గట్టవలయును.

అవ. అథ ధ్వజాద్యాయానాం క్రమాత్ఫల మాహ.—

ఆయా స్స్యు ర్ధ్వజధూమసింహశునకా ఉక్షా ఖరాఖ్యో గజః
కాకోఽష్టౌ హి కృతార్థతాం చ మరణం శశ్వ జ్జయం చామయమ్,
రాజ్యం దుఃఖకరం సదా శుభకరం తన్నిష్ఫలం చ క్రమా
త్ప్రాగాదిష్వపి సంయుతా గృహపతే ర్దద్యు ర్ధ్వజాద్యాః ఫలమ్.

వ్యా.—ఆయా ఇతి. ధ్వజధూమసింహశునకా శ్చత్వారః ఉక్షా వృషభాఖ్యః ఖరాఖ్యః గజః కాకఇతి చత్వారః ఏతే మిళిత్వా అష్టౌ హాయాః స్యుః. ధ్వజాద్యాః ధ్వజాద్యష్టాయాః క్రమాత్ ప్రాగాదిషు ప్రాగాద్యష్టదిక్షు సంయుతాః యుక్తా స్సంతః గృహపతే ర్యజమానస్య ఫలం తత్తదనురూపం ఫలం దద్యుః. యథా ధ్వజా యః ప్రాచ్యాం దిశి కృతార్థతాం మనోరథసిద్ధిం, ధూమః ఆగ్నేయ్యాం మరణం, సింహో దక్షిణస్యాం శశ్వత్ సర్వదా జయం, శునకాయో నైర్ఋత్యాం ఆమయం రోగం, ఉక్షా పశ్చిమే రాజ్యం, ఖరో వాయవ్యాం దుఃఖం, గజ ఉదీచ్యాం సదా శుభం, కాకాయః ఈశాన్యాం తన్నిష్ఫలం తస్య యజమానస్య నిష్ఫలం ఫలాభావం కుర్యాత్. ఏతే ధ్వజాద్యా స్స్వోక్తాతిరిక్తస్థానసహితా ఏవ ఉక్తఫలదా భవంతి. స్వస్థానే తు సర్వే సత్ఫలదా ఏవే త్యవధేయం స్వది త్య్వర్థదా ఇతి వక్ష్యమాణ త్వాత్ స్వస్వాయకార్యం సదేతి ప్రాగుక్తత్వా చ్చేతి దిక్.

అవ. ధ్వజాయము మొదలగు నెనిమిదింటికి ఫలములఁ జెప్పుచు న్నాఁడు —

తా. ధ్వజాయము, ధూమాయము, సింహాయము, శునకాయ ము, వృషభాయము, ఖరాయము, గజాయము, కాకాయము ఇవి తూ ర్పు మొదలుగ నీశాన్యదిక్కువఱకు వరుసదప్పక యుండెనేని గృహపతి కి సత్ఫలంబు నిచ్చు. వరుస దప్పెనేని క్రమంబుగ నిష్టసిద్ధి మరణము జయము రోగము రాజ్యము దుఃఖము శుభము ఫలాభావము ఈఫ లంబులఁ గలుగఁజేయు ననుట.

అవ ధ్వజాదీనాం స్వరూపం నిరూపయతి —

పాదాధిక్యసమో ధ్వజో యది గజః పాదేన హీన స్సమః
పాదోనో విషమో హరి స్తు విషమ స్సాంఘ్రి ర్వృషాయో భవేత్,
ధ్వాంక్షాయ స్తు భవే చ్చ కేవలసమ స్సార్ధోఽసమాయః ఖరః
శ్వాయ స్స్యా ద్విషమ స్తు సార్ధసుసమో ధూమ స్స్వదిక్ష్వర్థదాః.

వ్యా — పాదాధిక్యేతి పాదాధిక్యసమః పాదేన ఆధిక్యం యస్య సచాసౌ సమశ్చ పాదాధిక్యసమః సమసంఖ్యాకః ఆయామః పాదాధికో యది ధ్వజః ధ్వజాయః స్యాత్. పాదేన హీనః ఏకపాదన్యూనః సమః సమాయః గజః గజాయ స్స్యాత్. విషమో విషమసంఖ్యాతః పాదోనః పాదన్యూనశ్చేత్ హరిః సింహాయః విషమః విషమసంఖ్యాయామః అంఘ్రిణా సహిత స్సాంఘ్రిః 'తేన సహేతి తుల్యయోగ' ఇతి బహువ్రీహిః. పాదాధికోఽయం వృషాయో వృషభాయ స్స్యాత్. 'పాదః పదంఘ్రి శ్చరణోఽస్త్రియా' మిత్యమరః. కేవలసమః కేవలశబ్దేన పాదాద్యన్యూనాతిరిక్తశ్చేత్ ధ్వాంక్షాయః కాకాయో భవేత్. అసమాయో విషమాయ స్సార్ధశ్చేత్ ఖరః ఖరాయో భవేత్. విషమస్తు కేవలవిషమస్తు శ్వాయ శ్శునకాయః స్యాత్ సార్ధసుసమః అర్ధాధికసమాయః ధూమో ధూమాయః స్యాత్ విశాలస్తు సర్వత్ర చతుస్సంఖ్యాక ఏవ బోధ్యః ఏతే ఆయాః స్వదిక్షు స్వస్వోక్తదిక్షు అర్థదా భవంతి ఏతే నానుక్తదిక్షు అశుభదా ఇత్యర్థా ల్లభ్యతే.

అవ. ధ్వజాద్యాయముల స్వరూపమును దెలియఁజేయుచున్నాఁడు -

తా. గృహముగట్టుటకై యేర్పఱచిన ప్రదేశమునం దాయింటికి నిడివిగొలువగా నాపరిమాణము పాతికయధికముగా సమసంఖ్య గలదై యున్న గజాయమగు. పాతిక తక్కువగా సమసంఖ్యగలదై యున్న గజాయమగు, పాతికతక్కువగా విషమ సంఖ్యగలదై యున్న సింహాయమగు. పాతిక హెచ్చుగా బేసిసంఖ్యగలదయియున్న వృషభాయమగు. హెచ్చుతగ్గులు లేక సమసంఖ్యగలదయియున్న కాకాయమగు. అర్ధమధికముగ విషమసంఖ్యకలదై యున్న ఖరాయమగు. కేవలవిషమ సంఖ్యగలదయియున్న శునకాయమగు అర్ధమతిశయంబుగ సమసంఖ్యగలదై యున్న ధూమాయమగు. నీచెప్పఁబడిన ధ్వజాద్యాయముల కన్నిటికిని వెడల్పు చతుస్సంఖ్యాకమై యుండవలయు నీఆయములు ముందుఁ జెప్పియున్న తెఱఁగున తమతమదిక్కులయందున్న శుభకరంబు లగును. వ్యత్యాసముగానున్న నశుభకరంబులగును.

అవ. అ థోష్ట్రగజాదిశాలానా మాయవివేక మాహ.—

ఉష్ట్రాణామపి దంతినాంచ భవనం కార్యం ధ్వజే వా గజే
హ్యాశ్వానాం సదనం ధ్వజేచ వృషభే యద్వా పశూనామపి,
స్త్రీశయ్యాసనయంత్ర కర్మభవనం సింహే ధ్వజేవా వృషే
సర్వేషామపి సర్వకర్మసు సదా కార్యో ధ్వజాయోఽర్థదః 263

వ్యా.—ఉష్ట్రాణా మితి. ఉష్ట్రాణాందంతినాం గజానామపిభవనం శాలాధ్వజేధ్వజాయేగజేగజాయేవా ధ్వజాయేనగజాయేనవేత్యర్థః.కార్యంనిర్మాతవ్యం అశ్వానాం పశూనాంచ సదనం గృహం, ధ్వజేధ్వజాయే యద్వావృషభే వృషభాయేవాకార్యం స్త్రీశయ్యాసనయంత్రకర్మభవనం స్త్రీణాంశయ్యాభవనం ఆసనభవనంఆస్థానమంటపంయంత్రకర్మ అభిచారకర్మ తద్భవనం సింహేధ్వజే వృషేవాకార్యం యద్వా సర్వేషా ముష్ట్రాదీనాం సర్వకర్మసు ధ్వజాయస్సర్వదా అర్థదః సంపత్కారీభవతి.

అవ. గజతురంగాదిశాలలఁగట్టుటకు నాయముల నిర్ణయింపుచున్నాఁడు.—

తా. ఒంటెలకును ఏనుఁగులకును ధ్వజగజాయములలో నొకటిచేతను, గుఱ్ఱములకును పశువులకును ధ్వజవృషభాయములలో నొకటిచేతను, స్త్రీలు శయనించుటకు ఆస్థానమునకును యంత్రకర్మలకును సింహధ్వజవృషభాయములలో నొకటిచేతను గృహములుగట్టిరేని శుభములగును నిదియుంగాక నీచెప్పఁబడిన యన్నియిండ్లకును ధ్వజాయము శుభకరం బగును.

అవ. అథ ద్వాభ్యాం శ్లోకాభ్యాం గృహనిర్మాణనిషిద్ధకాలమాహ.—

అర్కే పావకధిష్ణ్యగేచ భరణీధిష్ణ్యోత్తరార్ధాన్వితే
బ్రహ్మర్క్షాదిమపాదగేపి యది వా చంద్రేఽగ్నిధిష్ణ్యాన్వితే,
భౌమే చాగ్ని మఘాంత్యభాగ్యసవితృక్రవ్యాదపుష్యాన్వితే
స్యాద్దుఃఖం బహు దహ్యతేచ భవనం స్తంభ ప్రతిష్ఠాగమే. 264

వ్యా.—అర్క ఇతి. స్తంభప్రతిష్ఠాగమే స్తంభప్రతిష్ఠాకాలే అర్కేసూర్యేపావకధిష్ణ్యగే కృత్తికానక్షత్రగేసతి భరణీధిష్ణ్యోత్తరార్ధాన్వితే భరణీనక్షత్రస్య ఉత్తరార్ధగతేవా బ్రహ్మర్క్షాదిమపాదగే రోహిణీనక్షత్రస్య ప్రథమపాదగేసతివా చంద్రేవా

వాశబ్దః సముచ్చయార్థకః. 'వాస్యాద్వికల్పోపమయోరేవార్థే చ సముచ్చయే' ఇతి కేశవః. అగ్నిధిష్ణ్యాన్వితే కృత్తికానక్షత్రగతే సతి చ భౌమే అంగారకే అగ్నిమఘాంత్యభాగ్య సవితృక్రవ్యాదపుష్యాన్వితే కృత్తికామఘారేవత్యుత్తరఫల్గునీహస్తమూలాపుష్యేషు సప్తనక్షత్రేషు స్థితే సతి వా యది, బహుదుఃఖం స్యాత్ గృహపతేరితి శేషః కించ భవనం తద్గృహం దహ్యతే శిఖిభిః వహ్నిభిరితి.

అవ. రెండుశ్లోకములచే నిల్లుగట్టుటకు కొరగానికాలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. స్తంభప్రతిష్ఠచేయు నవసరంబున సూర్యుఁడు కృత్తికానక్షత్రమందైనను భరణీనక్షత్రోత్తరార్ధమందయినను రోహిణీనక్షత్రప్రథమపాదమందైనను చంద్రుఁడు కృత్తికయందయినను అంగారకుఁడు కృత్తిక మఘ రేవతి ఉత్తరఫల్గుని హస్త మూల పుష్యమి ఈనక్షత్రములయందయినను ఈరీతిన నుండిరేని గృహపతికి బహుదుఃఖము గలుగుటయగాక యాగృహ మగ్నిదగ్ధమగును.

మిత్రేంద్రానిలభాజపాద్ద్వయయమేష్వేతేషు సంస్థే శనౌ
తత్సద్మాశు నిగృహ్యతే సుబలిభిర్దైతేయయక్షాదిభిః,
ఏకశ్శత్రుగృహస్థితో దశమగో ద్యూనస్థితో వా గ్రహ
స్తద్గేహం పరహస్తగం ఖలు భవేన్నిర్మాణలగ్నాబలాత్. 265

వ్యా.—మిత్రేతి మిత్రేంద్రానిలభాజపాద్ద్వయయమేషు అనూరాధాజ్యేష్ఠాస్వాతీపూర్వాభాద్రోత్తరాభాద్రాభరణీషు, ఏతేషు షట్సు, శనౌ స్థితే సతి యద్భవనం క్రియతే తత్సద్మ తద్గృహం ఆశు శీఘ్రమేవ సుబలిభిరత్యంతబలవద్భిః దైతేయయక్షాదిభిః దైతేయా బ్రహ్మరాక్షసాః యక్షాః క్షుద్రపిశాచాదయః తైః, నిగృహ్యతే, ఏకో గ్రహః శుభః, పాపో వా శత్రుగృహస్థితః శత్రుక్షేత్రగతస్సన్ దశమగః స్తంభప్రతిష్ఠాలగ్నాత్ దశమగతో వా ద్యూనస్థితస్సప్తమలగ్నతో వా యది తద్గేహం పరహస్తగం పరాధీనం భవేత్ఖలు ఖల్వితి నిశ్చయే నిర్మాణలగ్నాబలాత్ నిర్మాణలగ్నస్య అబలాత్ బలహీనత్వా దితి సర్వత్రాపి హేతురవగంతవ్యః.

తా. శనైశ్చరుఁడు, అనూరాధ, జ్యేష్ఠ, స్వాతి, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, భరణి ఈ ౬ నక్షత్రములయందుండఁగ గట్టినగృహము పిశాచబ్రహ్మరాక్షసుల కాలయంబగు నొకశుభగ్రహముగాని పాప

గ్రహములు గాని స్వశత్రుక్షేత్రగతమై స్తంభప్రతిష్ఠాలగ్నమునకు ౧౦ ట ౭-ట నుండఁగ గట్టినగృహ మన్యాక్రాంతమగును.

అవ. గృహనిర్మాణే ముఖ్యకాల మాహ —

చిత్రాద్యార్యమహస్తచంద్రవిధిషు స్థాయీ బుధః శ్రీప్రదో
బ్రహ్మార్క్యేంద్వహివైష్ణవోత్తరజలే ష్విజ్య స్థిత్నః పుత్రదః,
రుద్రాదిత్యవసుద్విదైవజలరాట్చిత్రాస్థితో ధాన్యద
శ్శుక్ర స్సప్తగ ఏవ చే ద్గృహగతః స్తంభప్రతిష్ఠాగమే 266

వ్యా.—చిత్రేతి. స్తంభప్రతిష్ఠాగమే స్తంభప్రతిష్ఠాకాలే, చిత్రాద్యార్యమహస్తచంద్రవిధిషు చిత్రాశ్విన్యుత్తరఫల్గునీ హస్తమృగశీర్షరోహిణీషు షట్సు, బుధః స్థాయీ స్థితశ్చేత్ గృహపతేర్యజమానస్య శ్రీప్రదః ఐశ్వర్యప్రదోభవేత్, బ్రహ్మార్క్యేంద్వహి వైష్ణవోత్తరజలేషు రోహిణీపుష్య మృగశీర్షాశ్లేషాశ్రవణోత్తరాత్రయపూర్వాషాఢాసు ఇజ్యోగురుః స్థితశ్చేత్ పుత్రప్రదోభవేత్, శుక్రః రుద్రాదిత్యవసు ద్విదైవజలరాట్ చిత్రాస్థితః ఆర్ద్రాపునర్వసూధనిష్ఠా విశాఖాశతభిషక్చిత్రాసు స్థితశ్చేత్ ధాన్యదః, అథవా శుక్రస్సప్తగ ఏవచేత్ స్తంభప్రతిష్ఠాలగ్నాత్సప్తమలగ్నగతోవా గృహగతః స్తంభప్రతిష్ఠాలగ్నగతోపివా ధాన్యదోభవేత్. గృహపతేరితి సర్వత్రానుషంగః

అవ. గృహనిర్మాణమునకు ముఖ్యకాలమును జెప్పుచున్నాఁడు —

తా. స్తంభప్రతిష్ఠాకాలమందు చి, అశ్వి, ఉఫ, హ, మృ, రో ఈ నక్షత్రములయందును బుధుఁడుండిన గృహపతికి నైశ్వర్యప్రదుండగును, రో, పుష్య, మృ, ఆశ్లే, శ్ర, ఉఫ, ఉషా, ఉభా, పూషా ఈనక్షత్రములయందు బృహస్పతియుండిన పుత్రప్రదుండగును ఆర్ద్ర, పున, ధ, వి, శ, చి ఈ నక్షత్రములయందైనను, స్తంభప్రతిష్ఠాలగ్నమందైనను, లగ్నమునకు ౭- నైనను శుక్రుఁడుండిన ధాన్యప్రదుండగును.

అవ. అథ స్తంభప్రతిష్ఠాలగ్నస్యగ్రహస్థితఫల మాహ —

పాపేషు త్రిభవారిగేషు బలిషు స్తంభప్రతిష్ఠాలయా
త్కేంద్రద్విత్రిభవత్రికోణసహితే ష్వార్యజ్ఞ కావ్యేందుషు,
స్వోచ్చస్వాలయమిత్రరాశిసహితే ష్వర్కాదిషు ద్రవ్యదం
కార్యం సద్మ గురౌ భృగౌ రిపుగతే నీచస్థితే వాత్రిదక్. 267

వ్యా.—పాపే ష్వితి. బలిషు స్థానాదిబలయుక్తేషు పాపేషు క్రూరగ్రహేషు, స్తంభప్రతిష్ఠాలయాత్ స్తంభప్రతిష్ఠాలగ్నాత్ త్రిభవారిగేషు తృతీయైకాదశషష్ఠస్థానగతేషుసత్సు, ఆర్యజ్ఞకావ్యేందుషు గురుబుధశుక్రచంద్రేషు, స్తంభప్రతిష్ఠాలయాత్కేంద్రద్విత్రిభవత్రికోణసహితేషు కేంద్రద్వితీయ తృతీయైకాదశ నవమపంచమైస్సహితేషుసత్సువా, అర్కాదిష్వేతేషు పాపేషుశుభేషుచ స్వోచ్చస్వాలయమిత్రరాశిసహితేషు స్వోచ్చానిస్వకీయోచ్చస్థానాని, స్వాలయాః స్వక్షేత్రాణి మిత్రరాశయః మిత్రస్థానాని తైస్సహితేషు తేషుస్థితేషు సత్స్విత్యర్థః. సద్మ గృహంకార్యం నిర్మితంచేత్. ద్రవ్యదంసంపత్కరంభవేత్. గురౌభృగౌచ, రిపుగతేశత్రుక్షేత్రగతేవా నీచక్షేత్రగతేవాసతి, గురౌమకరగతే శుక్రేకన్యాగతే సతివాకార్యంచేత్, ఆర్తిదంపీడాకరంభవేత్.

అవ. స్తంభప్రతిష్ఠాలగ్నమునకు గ్రహస్థితిని జెప్పుచున్నాఁడు.—

తా. బలయుక్తములైన పాపగ్రహములు లగ్నమునకు ౩, ౬, ౧౧ యిస్థానములయందును, గురు బుధ శుక్ర చంద్రులు ౧, ౨, ౩, ౪, ౫, ౭, ౯, ౧౦, ౧౧ యిస్థానములయందును సూర్యాది సమస్తగ్రహంబులును తమతమ యుచ్చస్థానములయందును స్వక్షేత్రములయందును మిత్రక్షేత్రములయందు నుండగా గట్టినయిల్లుసంపత్ప్రదంబగును. బృహస్పతి తనకు శత్రుక్షేత్రమగు మకరరాశిగతుండై యుండఁగాను శుక్రుఁడు తనకు నీచక్షేత్రమగు కన్యారాశిగతుండై యుండఁగాను గట్టినయిల్లు పీడాకరంబగును

అవ. స్తంభప్రతిష్ఠాలగ్నస్య రాజయోగా నాహ.—

లగ్నే కర్కటకే యదా గురుదినే జీవేందుసంస్థేఽథవా
నిర్మాణే భవనేఽపి జాతపురుషో రాజాభవే త్సర్వదా,
లగ్నే చాపగృహే ఝషే గురుదినే శుక్రార్యసంస్థే తదా
నిర్మాణే భవనేఽపి జాతపురుషో భూపోఽథవా తత్సమః. 268

వ్యా —లగ్న ఇతి. గురుదినే గురువాసరే యదాజీవేందుసంస్థేగురుచంద్రాధిష్ఠితేకర్కటలగ్నేనిర్మాణే నిర్మితేభవనేగృహేజాతపురుషః ఉత్పన్నపురుషః సర్వదాయావజ్జీవం రాజాపృథివీశ్వరోభవేత్ గురుదినే శుక్రార్యసంస్థే చాపగృహే ధనుర్లగ్నేవా ఝషేమీనలగ్నేవా శుక్రార్యసంస్థ ఇతివిశేషణ మత్రాప్యూహ్యం. నిర్మాణే భవనేతు జాతపురుషః భూపః పృథివీశ్వరోభవేత్. అథవా తత్సమో రాజసమోవా భవేత్.

అవ. స్తంభప్రతిష్ఠాలగ్నమునకు రాజయోగములఁ జెప్పుచున్నాఁడు —

తా. గురువారమున గురుచంద్రులుండెడి కటకలగ్నమునందు గట్టినయింటఁ బుట్టిన పురుషుఁడు బ్రతికినన్నాళ్లును వసుధాధిపుఁడయి యుండును. ఆగురువారముననే గురుశుక్రులుండెడి ధనుర్మీనలగ్నముల యందుఁగట్టినయింటఁబుట్టిననరుఁడు నరాధిపుఁడయినను నరాధిపసమానుండయిన నగును.

అవ. తల్లగ్నస్థితగ్రహవశా ద్గృహాణా మాయుర్నిర్ణయ మాహ —

ఆయుష్యం శతవర్ష మిజ్యసహితే తద్వచ్ఛ శుక్రాన్వితే
తస్యార్ధం బుధసంయుతే సుబలిభి స్సౌమ్యై స్త్రిభి స్సంయుతే,
లగ్నే నిర్మిత సద్మనస్తు బహవ స్సంవత్సరా స్స్యు శ్శుభా
స్తద్గేహే వసతో నరస్య బహవో భోగా భవేయు స్సదా. 269

వ్యా.—ఆయుష్య మితి ఇజ్యసహితే గురుస్థితలగ్నే నిర్మితసద్మనః కల్పితగృహస్య శతవర్షం శతసంవత్సరపరిమితమాయుష్యం, శుక్రాన్వితేలగ్నే నిర్మితసద్మనశ్చతద్వత్ శతవర్ష మేవాయుష్య మిత్యర్థః బుధసంయుతే లగ్నే తస్యార్ధం పంచాశద్వత్సరాః సుబలిభిః స్థానాదిబలవద్భిః త్రిభిస్సౌమ్యైః శుభగ్రహైస్సంయుతే లగ్నే నిర్మితసద్మనస్తు ఆయుష్యం బహవోవత్సరాః శతాధికాస్సంవత్సరాః నకేవలమేతావత్ తద్గృహేవసతః ప్రవర్తమానస్య నరస్య సర్వదా సర్వకాలేషు శుభాః బహవో భోగాశ్చ భవేయుః.

అవ. లగ్నమందుండెడి గ్రహములబలమువలన నిండ్లకు నాయువును నిర్ణయింపుచున్నాఁడు —

తా. గురుశుక్రులు లగ్నమందుండఁగ గట్టినయిల్లు నూఱుసంవత్సరంబులును బుధుఁడు లగ్నమందుండఁగఁగట్టినగృహము ౫౦ సంవత్సరములును స్థానాదిబలయుక్తంబగు నీశుభగ్రహత్రయముతోఁ గూడియున్నలగ్నమందు గట్టినయిల్లు నూటికి నతిశయించిన సంవత్సరంబులు స్థిరంబుగ నుండుటయేగాక యాయింటనున్న నరున కత్యంతమంగళభోగంబులు గలుగుచుండును

అవ. క్షణికవాస్తుస్వరూపం నిరూపయతి —

ఏకద్విత్రిచతుష్టయే ష్వనుదినం యామేషు సూర్యోదయా
త్సౌమ్యప్రాగ్యమపశ్చిమేషు దివసే తద్వత్తు పాయా మపి,

వాస్త్వీశో భువి సంవిశేత్ ప్రథమతో యద్వచ్చతద్వత్క్రమా
ద్విజ్ఞేయం క్షణవాస్తు నామ తదిదం స్తంభప్రతిష్ఠాగమే. 270

వ్యా — వేతి వాస్త్వీశో, వాస్తుపురుషః, అనుదినం ప్రత్యహం దివసే దివాభాగే ఏకద్విత్రిచతుష్టయేషు యామేషు సూర్యోదయాత్ సూర్యోదయమారభ్య సౌమ్యప్రాగ్యమపశ్చిమేషు ఉదక్ప్రాగ్దక్షిణప్రతీచీషు చతుర్దిక్షుభువి క్రమేణసంవిశేత్ క్షపాయాం రాత్రావపి తథైవచతుర్యామేషు ఉదీచీమారభ్య సంవిశేదిత్యర్థః. ప్రథమతో మాసేషు క్రమశ ఇత్యస్మిన్ శ్లోకే యద్వత్ తద్వదత్రాపి విజ్ఞేయం, అయమర్థః వాస్త్వీశః ప్రాగుదక్ఛాయో భవతి తస్మాత్తచ్చరణే క్షణస్థితే దక్షిణప్రాచీదిశౌవర్జయేత్ ఉదక్పశ్చిమేతు తత్పృష్ఠమూర్ధ్నోః స్థితత్వాచ్ఛుభే ఏవం ప్రాచ్యాం స్థితేసతి చరణేక్షణస్థితదిశౌ విహాయ ఆగ్నేయ్యాహ్యా ఇతిదిక్, ఇదమేవ క్షణవాస్తునామ స్తంభప్రతిష్ఠాగమే విజ్ఞేయం పూర్వం మాసభేదేన వాస్తుపురుషస్థితిరుక్తా ఇదానీంతు యామభేదేనేతి ఇయానేవభేదః, శేషం సమానమ్.

అవ. క్షణికవాస్తుస్వరూపమును దెలియఁజేయుచున్నాఁడు —

తా. వాస్తుపురుషుఁడు ప్రతిదినంబును ప్రాతఃకాలము మొదలుగ నొక్కొకయామమునం దుత్తరదిక్కు మొదలుగ నొక్కొకదిక్కువకసన రాత్రింబవలు నెనిమిదిజాములయందును క్రమంబునను త్తరప్రాగ్దక్షిణపశ్చిమంబుల రెండుమూర్లు పరుండుచుండుఁ గాన ముందుముందు జెప్పియున్న తెఱంగున నతనిపాదములును దృష్టియు నున్న దిక్కులఁ బరిత్యజించి తక్కినదిక్కుల గ్రహింపవలయుననుట.

అవ. అథ గృహప్రవేశతిథి మాహ —

కృత్వావాస్తు మహాత్మనాంచ విధితః పూజాంసహోమాంసురా
నభ్యర్చ్య స్వపితౄన్గ్రహాన్ గణపతిం దత్వా బలిం భోజనమ్,
తద్గేహం సుకవాటగోపనయుతం భిత్త్యన్వితం సంవిశే
ద్వాదిత్రధ్వజమఙ్గళైః శ్శుభదినే పుణ్యాహ్నజనాభిర్ద్విజైః. 271

వ్యా — కృత్వేతి వాస్తుగృహం కృత్వానిర్మాయ. 'ధిష్ణ్యమోకో నివసనం స్థానావసథవాస్తు' చేత్యమరశేషః తతః మహాత్మనాం సత్పురుషాణాం సహోమాం హోమసహితాం. 'తేన సహేతితుల్యయోగ' ఇతి బహువ్రీహిః, పూజాంచ కృత్వా, విధితః శాస్త్రోక్తక్రమేణసురాన్ ఇష్టదేవతాః స్వపితౄన్ గ్రహాన్ స్వపితరో నాందీముఖాః గ్రహాన్సూర్యాదయఃతాన్, గణపతిం అభ్యర్చ్య సంపూజ్య, బలింగృహబలిం భోజనం

బ్రాహ్మణానామితిశేషః, దత్వానుకవాటగోపనయుతం దృఢకవాటాచ్ఛాదనసహితం భిత్త్యన్వితం ప్రాకారాదికుడ్యసంయుక్తం, తద్గేహం నూతనగృహం వాదిత్రధ్వజమంగళైః వాదిత్రాణితూర్యాణిధ్వజాః పతాకాఃమంగళాని అన్యానియాని మంగళద్రవ్యాణితైస్సహపుణ్యాంగనాభిస్సువాసినీభిః స్త్రీభిః ద్విజైర్వేదశాస్త్రసంపన్నైఃబ్రాహ్మణైశ్చసహ శుభదినే పంచాంగశుద్ధిదివసే సంవిశేత్ సమ్యక్ప్రవిశేత్.

అవ. గృహప్రవేశవిధానమును జెప్పుచున్నాఁడు.—

తా. పూర్వోక్తక్రమంబున నిల్లుగట్టి శుభదినమందు శాస్త్రోక్తప్రకారంబుగనాయింటజపహోమాదికృత్యములనెఱవేర్చి సత్పురుషులనిష్టదేవతలం బితృదేవతల నవగ్రహములం గణపతిం బూజించి గృహబలి బ్రాహ్మణభోజనాదులం గావించి యభేద్యములగు కవాటప్రాకారభిత్త్యాదులతోఁగూడియున్న నూతనగృహమునుబహువిధమంగళవాద్యములమ్రోయింపుచుండ ధ్వజాదులగుబిరుదులతో మంగళద్రవ్యసహితములగుసువాసినులతో వేదశాస్త్రసంపన్నులగుబ్రాహ్మణులతోఁ బ్రవేశింపవలయును.

అవ. గృహప్రవేశే మాసఫలమాహ —

వైశాఖే బహుపుత్రదశ్చ శుభదో జ్యేష్ఠేఽర్థదః ఫాల్గునే
మాఘేధాన్యసుఖప్రదో గృహపతేర్మాసే ప్రవేశో భవేత్,
ఆదిత్యే మకరాదిషట్కసహితే కుంభాఖ్యమాసం వినా
సర్వాభీష్టద ఇత్యథాహు రపరే శేషేష్వయం దుఃఖదః. 272

వ్యా — వైశాఖ ఇతి. వైశాఖే మాసే ప్రవేశో గృహప్రవేశః గృహపతేర్బహుపుత్రదః, జ్యేష్ఠేశుభదః ఫాల్గునే అర్థదస్సంపత్కరః, మాఘేధాన్యసుఖప్రదో ధాన్యప్రదస్సుఖప్రదశ్చభవేత్, ఆదిత్యేమకరాదిషట్కసహితే ఉత్తరాయణకాలేకుంభాఖ్యమాసంవినామకరాదిషణ్మాసేషు కుంభమాసంవిహాయేత్యర్థః, పంచసుమాసేషు గృహప్రవేశ స్సర్వాభీష్టదఇతి అపరేవదంతి, శేషేషు కటకాదిషణ్మాసేషు అయంగృహప్రవేశః దుఃఖదః.

అవ. గృహప్రవేశమునకు మాసఫలమును జెప్పుచున్నాఁడు —

తా. గృహప్రవేశవిషయమైవైశాఖమాసము గృహపతికిబహుపుత్రప్రదంబగు జ్యేష్ఠము శుభప్రదంబగు. ఫాల్గునము సంపత్కరంబగు. మాఘము ధాన్యసుఖప్రదంబగు కొందఱియభిప్రాయానుసారంబుగ

నుత్తరాయణమందు కుంభేశరమాసములన్నియు సర్వాభీష్టసిద్ధిప్రదంబులగు. తక్కినమాసములు దుఃఖకరంబులగును.

అవ. గృహప్రవేశే వారఫలమాహ.—

వారేఽర్కస్య సుదుఃఖకః కలహదః క్షీణేందువారేఽర్థదః
పూర్ణేందౌ కుజవాసరే దహనదః సౌమ్యేతు ధాన్యప్రదః,
జీవాహ్నే పశుపుత్రదో భృగుదినే కల్యాణసౌఖ్యప్రదో
మందాహ్నే స్థిరదశ్చ చోరభయదో వేశ్మప్రవేశో భవేత్. 273

వ్యా.—వార ఇతి. అర్కస్య వారే వేశ్మప్రవేశో గృహప్రవేశః సుదుఃఖదః అత్యంతదుఃఖదః గృహపతే రిత్యధ్యాహారః, క్షీణేందువారే కలహదః, పూర్ణేందౌ పూర్ణేందువారే అర్థదః కుజవాసరే దహనదః సౌమ్యే బుధవాసరేతు ధాన్యప్రదః జీవాహ్నే గురువాసరే పశుపుత్రదః, భృగుదినే శుక్రవాసరేతు కల్యాణసౌఖ్యప్రదః మందాహ్నే శనివాసరే స్థిరదః స్థైర్యప్రదశ్చోరభయదశ్చ భవేద్వేశ్మప్రవేశ ఇతి సర్వత్ర కర్తాబోధ్యః.

అవ. వారఫలమును జెప్పుచున్నాడు.—

తా. ఆదివాసర మత్యంతదుఃఖమును క్షీణేందువారము కలహమును పూర్ణేందువారము సంపదను కుజవాసర మగ్నిభయమును బుధవారము ధాన్యమును గురువారము పశుపుత్రులను శుక్రవారము శుభసౌఖ్యంబులను శనివారము స్థైర్యమునుం జోరభయము నిచ్చును.

అవ. ప్రవేశే వర్జ్యకాల మాహ—

రిక్తాం దగ్ధతిథించ విష్టి మవమం షష్ఠీంచ కృష్ణాష్టమీం
మాసాంతే దినపంచకం ప్రతిపదం శుక్లాం ప్రదోషానపి,
షడ్వర్గంచ కుజస్య భానుశశినో ర్దృష్టిం శశిస్థాలయం
త్యక్త్వా దక్షిణసమ్ముఖే స్థిత మినం శుక్రంచ గేహం విశేత్. 274

వ్యా.—రిక్తామితి. రిక్తాం రిక్తతిథీరిత్యర్థః దగ్ధతిథిం దగ్ధతిథీరపి విష్టిం భద్రకరణం అవమం దినత్రయం షష్ఠీం పక్షద్వయగతాం కృష్ణాష్టమీం మాసాంతే దినపంచకం కృష్ణపక్షాంత్యపంచకం శుక్లాం ప్రతిపదం ఉభయత్రాపి క్షీణచంద్రత్వాదితి భావః. ప్రదోషాన్ ప్రసిద్ధాన్ కుజస్య షడ్వర్గం భానుశశినోః సూర్యాచంద్రమసోః దృష్టిం శశిస్థాలయం చంద్రస్థితరాశిం దక్షిణసమ్ముఖే దక్షిణంచ సమ్ముఖంచేతి ద్వంద్వైకవద్భావః.

తస్మిన్ దక్షిణసమ్ముఖే స్థితం దక్షిణాయనగతం ఇనం సూర్యంఅభిముఖగతంశుక్రంచ త్యక్త్వా గేహం నూతనగృహం విశేత్ ప్రవిశేచ్ఛుభదిన ఇతిశేషః.

అవ. గృహప్రవేశవిషయమయి వర్జింపఁదగినకాలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. రిక్తదగ్ధతిథులను భద్రకరణమును తిథిత్రయస్పృక్కుగల దినంబును షష్ఠీద్వయంబును గృష్ణాష్టమియు బహుళైకాదశిమొదలు శుక్లప్రతిపత్తువఱకును ప్రదోషములునుఅంగారకమఢ్వర్గను సూర్యచంద్రులచూపును చంద్రుఁడున్నరాశిని దక్షిణాయనగతసూర్యుని తన కెదుటనున్నశుక్రుని వీనిం బరిత్యజించి శుభకరం బగుదివసమందు నూతనగృహమును బ్రవేశింపవలయును.

అవ. గృహప్రవేశనక్షత్రఫలాన్యాహ —

చిత్రామిత్రవసూత్తరాంత్యవరుణబ్రహ్మేందుతారా దశ
శ్రేష్ఠా స్స్యుర్నిలయప్రవేశ ఉడుషు స్యాన్మధ్యమం పుష్యభమ్,
తద్గేహం పరహస్తయాత మదితిస్వాత్యర్కదస్రాచ్యుతే
రుద్రాగ్నీ జ్వలనప్రదా చ గృహిణ శ్శేషాస్తు దుఃఖప్రదాః. 275

వ్యా — చిత్రేతి. చిత్రామిత్రవసూత్తరాంత్యవరుణబ్రహ్మేందుతారాః చిత్రానూరాధాధనిష్ఠోత్తరాత్రయరేవతీశతభిషగ్రోహిణీమృగశీర్షాణి దశతారాఃనిలయప్రవేశే శ్రేష్ఠాః ముఖ్యతరాః పుష్యభం పుష్యనక్షత్రం ఉడుషు నక్షత్రేషు మధ్యే మధ్యమం అనుత్తమంస్యాత్ అదితిస్వాత్యర్కదస్రాచ్యుతే పునర్వసూస్వాతీహస్తాశ్వినీశ్రవణేషు యద్గేహం ప్రవిశ్యతే తద్గృహంపరహస్తయాతం పరాధీనంస్యాత్. రుద్రాగ్నీ ఆర్ద్రాకృత్తికేతు జ్వలనప్రదా అగ్నిభయదా విత్యర్థః. శేషాః ఉక్తాతిరిక్తాస్తారాః గృహిణో యజమానస్య దుఃఖప్రదా భవంతి.

అవ. గృహప్రవేశమునకు నక్షత్రములఁ జెప్పుచున్నాఁడు.—

తా. చి, అనూ, ధని, ఉఫ, ఉషా, ఉభా, రే, శత, రో, మృ ఈ ౧౦ నక్షత్రములు మిక్కిలి ముఖ్యంబులనియు, పుష్యమి మధ్యమంబనియు, పున, స్వా, హ, అశ్వి, శ్ర ఈ ౫ నక్షత్రములయందుఁ బ్రవేశింపంబడినగృహ మన్యాక్రాంతి మగునదియును, ఆర్ద్ర, కృత్తిక ఇవి యగ్నిభయప్రదములనియు, తక్కిననక్షత్రములు గృహపతికి దుఃఖకరంబులనియు నభిప్రాయము.

అవ. దేవనరపశుశాలానాం ద్వారనిర్ణయ మాహ.—

కృత్వాఽఽదౌ నవధా స్వనిర్మితగృహక్షేత్రం నవస్వేవ త
ద్భాగే ష్వర్కముఖాన్ నవ ప్రతిదిశం సంస్థాప్య తత్సద్మసు,
మర్త్యామర్త్యచతుష్పదాం కవిగురుజ్ఞాంశేషు కుర్యుః క్రమా
ద్ద్వారా ణీశ్వరవహ్నిరాక్షసమరుత్కోణాది రవ్యాదిషు. 276

వ్యా.—కృత్వేతి. ఆదౌ ప్రథమతః స్వనిర్మితగృహక్షేత్రం స్వేననిర్మితం యద్గృహక్షేత్రం గృహోద్యానః తత్ ప్రతిదిశం చతుర్దిక్షునవధాకృత్వానవస్వేవ తద్భాగేషు అర్కముఖాన్ సూర్యాదినవగ్రహాన్ సంస్థాప్య నిక్షిప్య తత్సద్మసు తద్గృహేషు మర్త్యాః మనుష్యాః 'మనుష్యామానుషామర్త్యా' ఇత్యమరః. అమర్త్యాః దేవతాః 'అమర్త్యా అమృతాంధస' ఇత్యమరః. చతుష్పదోగజాశ్వపశ్వాదయః తేషాంక్రమాత్ కవిగురుజ్ఞాంశేషుశుక్రాంశేమనుష్యాణాం గుర్వంశేదేవానాంబుధాంశే పశ్వాదీనాం ఈశ్వరవహ్నిరాక్షసమరుత్కోణాది, అయమర్థః పశ్చిమగృహస్య ఈశాన్యాద్యాగ్నేయపర్యంతం ఉదగ్గృహస్య నైరృత్యాదివాయవ్యపర్యంతం దక్షిణగృహస్య వాయవ్యాదీశాన్యపర్యంతం రవ్యాదిషు సూర్యాదిభాగేషు ద్వారాణి కుర్యుః.

అవ. దేవమనుష్యపశుగృహంబులకు వాకిండ్లను నిర్ణయించుచున్నాఁడు.—

తా. తానేర్పఱిచియున్నయింటినిడివిని ౯ భాగములయందు పడమటింటి కీశాన్యము మొదలుకొని యాగ్నేయమువఱకును, ఉత్తరపింటి కాగ్నేయము మొదలు నిరృతివఱకును, తూర్పింటికి నిరృతి మొదలుకొని వాయవ్యమువఱకును, దక్షిణపింటికి వాయవ్యము మొదలీశాన్యమువఱకును సూర్యాదినవగ్రహంబుల నుంచఁగా నేర్పడిన శుక్రునిభాగంబున మనుష్యగృహంబునకును బృహస్పతిభాగమున దేవతాగృహంబునకును బుధునిభాగమున గజపశుతురంగాదిశాలలకును వాకిండ్ల నేర్పఱచవలయును.

అవ. ద్వారవిషయే పక్షాంతరా ణ్యాహ —

సర్వేషా మథవా యథారుచి గృహద్వారాణి కుర్యుః కవే
రాచార్యస్య బుధస్య వా ప్రతిదిశం భాగే సమస్తాలయే,
అష్ట స్వష్టసు వా త్రిషు త్రిషు గృహే కార్యేషు భాగేషు త
న్మధ్యే వాధికధామభాగసహితం వామే కవాటాన్వితమ్. 277

వ్యా.—సర్వేషా మితి. అథవా సర్వేషాం మనుష్యదేవచతుష్పదాంచ, యథా రుచి రుచి మనతిక్రమ్య యథేష్టమిత్యర్థః. సమస్తాలయే సర్వగృహేషు కవేశ్శుక్రస్య ఆచార్యస్య బృహస్పతేర్వా బుధస్యవాభాగే ద్వారాణి కుర్యుః మనుష్యాణాం శుక్రభాగఏవేతి నియమో నాస్తీతి ఇయానేవ పూర్వస్మాద్భేదః. శేషంతుల్యమేవ యద్వా అష్టస్వష్టసువా ప్రతిదిశ్యష్టభాగేషు పూర్వవత్కేతువ్యతిరిక్తసూర్యాద్యష్టగ్రహాణాం సంస్థాప్య శుక్రగురుబుధభాగేషు ద్వారాణి కుర్యుః అథవా ప్రతిదిశం త్రేధా విభజ్య కార్యేషు త్రిషుత్రిషుభాగేషు తన్మధ్యే తేషాం మధ్యభాగే అధికధామభాగసహితంధామ్నోగృహస్యభాగః అధికశ్చాసౌధామభాగశ్చేతి సమానాధికరణసమాసః, తేనసహితం యథాతథా వామే అధికగృహభాగం విహాయేత్యర్థః. అస్మిన్పక్షే గ్రహనియమో నాస్తి. కవాటాన్వితం ద్వారం కార్యమ్.

అవ. పక్షాంతరమువలన నిండ్లకు ద్వారములు నిర్ణయించుచున్నాఁడు.—

తా. ఉక్తక్రమంబున నేర్పఱచఁబడిన ౯ భాగములయందును మనుష్యాదులగృహములకు శుక్రాదిభాగములలో నేర్పఱచవలయునను నియమమునువదిలి మనుష్యదేవపశ్వాదులసకలదిగ్గతగృహములకును శుక్రగురుబుధులభాగములలో నొకభాగమునందు ద్వారము నేర్పఱచవలయుననియు, మఱియొకపక్షమున గృహాయము నెనిమిదిభాగములు చేసి సూర్యాదిరాహుపర్యంత మాభాగములవిభజించి శుక్ర బుధగురు భాగములలో నేర్పఱచవలయుననియు నింకొకపక్షమం దింటినిడివిని మూఁడుభాగములుచేసి యందు మధ్యభాగమున నెడమప్రక్క కొంచె మధికముండునటుల ప్రదేశమునువదిలి తలుపుతోఁగూడునటుల ద్వారము నేర్పఱచవలయు ననుట.

అవ. అథ రాశిభేదేన బహిర్ద్వారనిర్ణయ మాహ.—

ప్రాగ్ద్వారం ఝషకర్కటాళిగృహిణాం ద్వారం తు యామ్యం శుభం
యుగ్మస్త్రీమృగసద్మనాం ఘటతులాగోవేశ్మనాం పశ్చిమమ్,
ద్వారం తూత్తర మర్థదం హరిధనుర్మేషాలయానాం నృణాం
యద్వైకైక మజాది చ ప్రతిదిశం ప్రాగాది తద్గేహినామ్. 274

వ్యా.—ప్రాగ్ద్వార మితి. ఝషకర్కటాళిగృహిణాం మిథునకర్కటవృశ్చికరాశిజాతానాం నృణాం ప్రాగ్ద్వారం శుభం. యుగ్మస్త్రీమృగసద్మనాం మిథునకన్యామకరరాశిజానాం యామ్యం ద్వారం దక్షిణద్వారం శుభం. ఘటతులాగోవేశ్మనాం

కుంభతులావృషభరాశిజాతానాం పశ్చిమంద్వారం శుభం హారిధనుర్మేషాలయానాంసింహ ధనుర్మేషరాశిజాతానాం నృణాంపుర్యానాం ఉత్తరం ద్వారంతు అర్థదం ఐశ్వర్యకరం భవతి. యద్వా అజాదిమేషాద్యేకైకంరాశిం, ప్రాగాది ప్రాచీమారభ్య ప్రతిదిశంనిక్షిప్య, తద్గేహినాం తత్తద్రాశిజాతపురుషాణాం, యస్యాం దిశి యస్యరాశి ర్వర్తతే తద్దిశితస్య పుంసః ద్వారం కార్యం ప్రాచ్యాంమేషసింహధనూరాశిజాతానాం దక్షిణస్యాం వృషభకన్యామకరరాశిజాతానాం పశ్చిమే మిథునతులాకుంభరాశిజాతానాం ఉదీచ్యాం కర్కాటవృశ్చికమీనరాశిజాతానా మితితత్త్వమ్.

అవ. రాశిభేదముచేతఁ దలవాకిలి నేర్పరించుటకు దిక్కుల నిర్ణయింపుచున్నాఁడు.—

తా. మీనకర్కటవృశ్చికరాసులయందుఁ బుట్టిననరులు తూర్పునను, మిథునకన్యామకరరాసులయందుఁ బుట్టిననరులు దక్షిణంబునను,కుంభతులావృషభరాసులయందుఁ బుట్టిననరులు పశ్చిమంబునను, సింహధనుర్మేషరాసులయందుఁ బుట్టిననరు లుత్తరంబునను తమతమ యిండ్లకు తలవాకిండ్ల నేర్పఱచిరేని శుభసంపదలుగలుగు. మఱియొక పక్షమున మేషాదిరాసులం బ్రాగాదిదిక్కులయందు మూఁడావర్తులు గణనఁజేయఁగా గృహపతిరాశి యేదిక్కుకు వచ్చునో ఆదిక్కునఁ దలవాకిలిని నేర్పఱచవలయు ననుట.

అవ కర్తృజన్మరాశిలగ్నాదిషు గృహప్రవేశఫల మాహ.—

సంవేశ శ్శుభద స్స్వజన్మని గృహే లగ్నే చతుర్థాలయే
తాభ్యాం చోపచయే క్రమా త్ఫల మిదం కర్తు స్స్వజన్మాదిషు,
నిర్వ్యాధిం చ దరిద్రకీర్తిసుహృదో నిష్పుత్రనిశ్శత్రుతాం
నిర్జాయం నిధనామయుస్థిరధనద్వేషాన్ ప్రదద్యా త్సదా. 279

వ్యా.—సంవేశ ఇతి. స్వజన్మని గృహే స్వస్య జన్మరాశౌ, లగ్నే స్వజన్మలగ్నేచ, చతుర్థాలయే స్వజన్మలగ్నజన్మరాశ్యోశ్చతుర్థలగ్నేచ, కించతాభ్యాం జన్మలగ్న జన్మరాశిభ్యాముపచయే తృతీయషష్ఠదశమైకాదశేషుచ, సంవేశః నూతనగృహప్రవేశః, శుభః అథవా కర్తుః, స్వజన్మాదిషు జన్మలగ్నాదిషు జన్మరాశ్యాదిషువా, క్రమాదిదం వక్ష్యమాణం ఫలం భవతి యథా జన్మని నిర్వ్యాధిం నీరోగతాం, ద్వితీయే దారిద్ర్యం, తృతీయే కీర్తిం, చతుర్థే సుహృదం పంచమే నిష్పుత్రతాం నిస్సంతానత్వం షష్ఠే నిశ్శత్రుతాం శత్రుశూన్యత్వం సప్తమే నిర్జాయం భార్యాశూన్యత్వం, అష్టమే నిధనం మరణం, నవమే ఆమయంరోగం, దశమే స్థిరం చిరకాలస్థితిం ఏకాదశే ధనం

ద్వాదశే ద్వేష్యం శత్రుత్వంచ సదా దద్యాత్. సర్వత్ర జన్మరాశితో జన్మలగ్నా ద్వేతి బోధ్యమ్.

అవ. జన్మరాశిలగ్నాదులయందు గృహప్రవేశముఁ జేయఁగాఁ గలిగెడి ఫలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. జన్మరాశియందును, జన్మలగ్నమునందును, జన్మరాశి లగ్నములకు 3, ౪, ౬, ౧౦, ౧౧ ఈలగ్నములయందును గృహప్రవేశము శుభకరంబగు. మఱియొకపక్షంబున తనజన్మాది ద్వాదశరాశిలగ్నములయందును గృహప్రవేశము క్రమంబున, ఆరోగ్య, దారిద్ర్య, కీర్తి, స్నేహ, నిస్సంతాన, నిశ్శత్రు, భార్యావినాశ, మరణ, రోగ, స్థైర్య, ధన, శత్రుత్వములఁ గలుగఁజేయును.

అవ. ప్రవేశే పాపాష్టమచంద్రదోషా నాహ —

పాపః పాపయుతేక్షితో ఽష్టమగతః పాపాలయస్థో ఽథవా
వర్షా చ్చే చ్ఛుభవీక్షితో ఽష్టగుణతో హన్యా ద్గృహస్వామినమ్,
క్షీణేందుశ్చ షడష్టరిప్ఫగృహగ శ్చే త్సన్నివేశాలయా
ద్ధన్యా త్కర్తృకళత్ర మాశు నివిశే ల్లగ్నే విశుద్ధేఽష్టమే 280

వ్యా.—పాప ఇతి. పాపః యః కశ్చన క్రూరగ్రహః, పాపయుతేక్షితః పాపగ్రహేణ యుతో వా ఈక్షితో దృష్టో వా, అష్టమగతః ప్రవేశలగ్నా దష్టమగతో వా, అథవా పాపాలయస్థః పాపగ్రహరాశిగస్సన్ అష్టమగో వా యది, తదా గృహస్వామినం యజమానం వర్షా త్సంవత్సరానంతరం హన్యాత్. పాపగ్రహ ఏవ శుభవీక్షితః శుభగ్రహదృష్టస్సన్ అష్టమగతశ్చేత్ అష్టగుణతః అష్టవర్షానంతరం హన్యాత్. క్షీణేందుః క్షీణచంద్రశ్చ సన్నివేశాలయాత్ గృహప్రవేశలగ్నాత్ షడష్టరిప్ఫగృహగశ్చేత్ షష్ఠాష్టమద్వాదశస్థానగతశ్చేత్ కర్తృకళత్రం యజమానభార్యాం ఆశు శీఘ్రమేవ హన్యాత్, తస్మాత్కారణాత్ అష్టమే లగ్నే విశుద్ధే గ్రహవర్జితే సతి నివిశేత్.

అవ. గృహప్రవేశవిషయమై పాపాష్టమదోషచంద్రదోషములఁ జెప్పుచున్నాఁడు —

తా. ఒకానొకపాపగ్రహము, మఱియొక పాపగ్రహముచేఁ జూడఁబడినదైనను, పాపగ్రహముతోఁ గూడినదైనను పాపగ్రహరాశిని బొందినదైననుండి ప్రవేశలగ్నమునకు ౮ ట నుండెనేని మఱియొకసంవ

త్సరమునకుపిదప నాగృహపతిభార్య వైధవ్యమునొందును. పాపగ్రహము శుభగ్రహముచేఁ జూడఁబడుచు ౮ట నున్న నెనిమిదిసంవత్సరములకు పిదప ముందుచెప్పిన దుష్ఫలము గలుగును చంద్రుఁడు ౬, ౮, ౧౨ ఈస్థానములయందున్న గృహపతి యపత్నీకుఁడగును. కావున ౮ట నేగ్రహంబు నుండఁగూడదనుట.

అవ. గ్రహాణాం దృష్టినిర్ణయ మాహ.—

పాదాఖ్యా దశమే తృతీయభవనే దృష్టి ర్ద్విపాదాభిధా
ఖేటాద్యా నవమే చ పంచమగృహే రాశౌ చతుర్థేఽష్టమే,
దృష్టి స్సాస్య త్రిపదాఽథ సప్తమగృహే సంపూర్ణదృష్టిః క్రమా
దేకద్విత్రిచతుష్పదేషు బలినో మందార్యభౌమాః పరే. 281

వ్యా.—పాదేతి. ఖేటాద్యా ఖేటః ఆదిర్యస్యా స్సాతథోక్తా గ్రహాదికాదృష్టిః దశమేతృతీయభవనే తృతీయలగ్నేచపాదాఖ్యా పాదసంజ్ఞికా భవతి. గ్రహాణామితి శేషః.నవమేపంచమగృహేచ ద్విపదాభిధాచతుర్థే అష్టమేచరాశౌ త్రిపదా అథసప్తమ గృహే సంపూర్ణదృష్టిః.మందార్యభౌమాః శనిగుర్వంగారకాః పరేచక్రమాత్ ఏకద్వి కుజస్త్రిపాదదృష్టిస్సన్ బలవాన్ పరే సూర్యచంద్రబుధశుక్రాః పూర్ణదృష్టిమంతో బలవంత ఇత్యనేన సంపూర్ణదృష్టిమంత ఇత్యవగంతవ్యమ్.

అవ. గ్రహములదృష్టినిర్ణయమును దెలుపుచున్నాఁడు.—

తా. గ్రహములకు తమరాశి మొదలుకొని, ౩, ౧౦ ఈ రాసులయందు పాదదృష్టియు ౫, ౯ ఈరాసులయం దర్ధదృష్టియు ౪, ౮ ఈరాసులయందు త్రిపాదదృష్టియు, ౭-వరాశియందు పూర్ణదృష్టియుం గలిగియుండును. అందు పాదదృష్టిచే శనియు అర్ధదృష్టిచే గురుండును, త్రిపాదదృష్టిచే కుజుండును, పూర్ణదృష్టిచే సూర్యచంద్రబుధశుక్రులు నధికవీక్షణము గలవారు.

అవ. ప్రవేశలగ్నస్య గ్రహస్థితిఫల మాహ.—

ఏక స్స్వే త్వరభాగగో దశమగో జాయాస్థితో వా గ్రహ
స్తద్గేహం పరహ స్తయాత మథవా తత్సద్మ వేశాలయాత్,
క్రూరా లాభరిపుత్రిగా శ్శుభఫలాః కేంద్రత్రికోణస్థితాః
సౌమ్యా స్సౌమ్యనిరీక్షితే స్థిరగృహే రాత్రౌ దివా వా విశేత్.

వ్యా —ఏక ఇతి. ఏకశ్శుభోవా పాపోవా గ్రహః పరభాగగః శత్రుభాగగత స్సన్ వేశాలయాత్ ప్రవేశలగ్నాత్ దశమగః జాయాస్థిత స్సప్తమరాశిగతోవాయది తద్గేహం పరహస్తయాతం పరాయత్తం స్యాత్. అథవా ప్రవేశలగ్నాత్ క్రూరాః పాపగ్రహాః లాభరిపుత్రిగాః ఏకాదశషష్ఠతృతీయస్థానగతాస్సంతః శుభఫలాః శుభఫలదా భవంతి. సౌమ్యాశ్శుభగ్రహాస్తు కేంద్రత్రికోణస్థితా శ్శుభఫలాః సౌమ్యనిరీక్షితే శుభగ్రహదృష్టే స్థిరలగ్నే రాత్రౌవా దివా దివాభాగేవా తత్సద్మనూతనగృహం విశేత్ ప్రవిశేత్.

అవ. గృహప్రవేశలగ్నమునకు గ్రహస్థితిని జెప్పుచున్నాఁడు.—

తా. ఒక గ్రహము శత్రువుయొక్క అంశమును బొందియుండి లగ్నమునకు ౭-౧౦ ఈస్థానములయందుండెనేని యాగృహము పరాధీనమగును. పాపగ్రహములు ౩-౬-౧౧ ఈస్థానములయందును శుభగ్రహములు కేంద్రత్రికోణస్థానములయందునుండఁగ శుభగ్రహములచేఁ జూడఁబడుచున్న స్థిరలగ్నమునందు నూతనగృహమును బ్రవేశించిన శుభఫలంబులు గలుగుననుట.

అవ. తత్తద్రాశిజాతానాం తత్తద్దిగీశగృహే ప్రవేశనిషేధమాహ.—

అష్టౌ మేషకుళీరచాపఘటగోకుంభాళిమీనాః క్రమాత్
జ్ఞేయా యామ్యదిగాదయః ప్రతిదిశం త్వేకైకరాశి ర్భవేత్,
తత్తద్రాశిభవస్య తద్దిశి గృహే మృత్యుప్రదం నో విశే
ద్బ్రహ్మస్థానగృహం తు కేసరిమృగస్త్రీయుగ్మజానాం తథా 283

వ్యా —అష్టావితి. మేషకుళీరచాపఘటగోకుంభాళిమీనాః మేషకర్కటధనుస్తులావృషభకుంభవృశ్చికమీనా ఇత్యష్టౌ రాశయః యామ్యదిగాదయశ్చ క్రమాత్ జ్ఞేయాః తథాచసతి ఏకైకరాశిః ప్రతిదిశం ప్రత్యధిపో భవేత్. తత్తస్మాత్తద్రాశిభవస్య పుంసః తద్దిశి గృహే తద్రాశిదిశి గృహేప్రవేశనం మృత్యుప్రదం తస్మాత్తస్మిన్నోవిశేత్ నప్రవిశేద్యో యద్రాశిభవస్తద్రాశిదిశి గృహే తల్లగ్నే నప్రవిశేదితిభావః. యథా మేషః దక్షిణదిగీశః అతో మేషరాశిజాతః మేషరాశౌ దక్షిణదిశి గృహం న ప్రవిశేత్. కర్కటో నైరృతిదిగీశః అతః కర్కటరాశిజాతః కర్కటరాశౌ నైరృతిదిశిగృహం నప్రవిశేత్. ఏవం సర్వత్ర యోజ్యం. బ్రహ్మస్థానగృహం మధ్యమగృహంతు కేసరిమృగస్త్రీయుగ్మజాతానాం సింహమకరకన్యామిథునరాశిషు జాతానాం నృణాం ఏతద్రాశిషు తథా మృత్యుప్రదత్వాన్న ప్రవిశేత్.

అవ. జన్మరాశియందు గృహప్రవేశమునఁ గొరగానివిషయమును జెప్పుచున్నాఁడు —

తా. మేష కర్కట ధనుః తులా వృషభ వృశ్చిక మీనరాసులు క్రమంబున దక్షిణదిక్కు మొదలుగ నెనిమిదిదిక్కులకు నధిపతులుగాన గృహపతిజన్మరాశి యేదిక్కున కధిపతియైయుండునో యాదిక్కునం దుండెడిగృహమును, జన్మరాశిలగ్నమునందును మధ్యమగృహమును సింహ మకర కన్యా మిథునరాసులయందుఁ బుట్టిననరులు ఈలగ్నములయందును ప్రవేశించిరేని మరణము గలుగును.


అవ. అథ ద్వాభ్యాం గృహప్రవేశవిషయే వృషభచక్రగతనక్షత్రాణాం ఫలమాహ.—

యస్మిన్ భేఽర్కయుత స్తదాది గణయే చ్చంద్రాన్వితర్క్షాం తతః
కుర్యా న్మృత్యు ముడుత్రయం శిరసిచ ప్రాక్పాదయో ర్దుర్దశామ్,
చత్వా ర్యేవతు పశ్చిమాంఘ్రియుగళే స్థైర్యంచ చత్వారి త
త్పుచ్ఛేతు భ్రమణంత్రయంచతురధో వామేతు పార్శ్వేఽర్థకృత్.

వ్యా.—యస్మిన్నితి వృషభాకారం చక్రం విలిఖ్య మస్తకావ్యవయవేషు వక్ష్యమాణక్రమేణ సర్వనక్షత్రాణి విన్యసేత్, ఏవంచ సతి యస్మిన్ భే నక్షత్రే అర్కయుతః యస్మిన్నక్షత్రే సూర్య స్తిష్ఠ తీత్యర్థః. తదాదితన్నక్షత్రమారభ్య చంద్రాన్వితర్క్షాంతతః నిత్యనక్షత్రపర్యంతం గణయేత్. ఏవంచసతి వృషభశిరస్స్థితముడుత్రయం నక్షత్రత్రయం మృత్యుంకుర్యాత్. గృహపతేరితిశేషః. ప్రాక్పాదయో రగ్రపాదయోః చత్వారినక్షత్రచతుష్టయం దుర్దశాంకుర్యాత్ పశ్చిమాంఘ్రియుగళే చరమపాదద్వంద్వే స్థితాని చత్వారి నక్షత్రచతుష్టయం, స్థైర్యం చిరకాలస్థితిం, తత్పుచ్ఛే వృషభలాంగూలే స్థితంత్రయం నక్షత్రత్రయం భ్రమణం కుర్యాత్. అధోవామపార్శ్వే చత్వారినక్షత్రచతుష్టయం, అర్థకృత్ సంపత్కరం చ స్యాత్.

ధాన్యం దక్షిణపార్శ్వకే చతు రధో హృష్టే త్రయం సంపదం
వక్త్రే భత్రితయం పశూన్ ప్రకురుతే చక్రం వృషాఖ్యం త్విదమ్,
వేందా ఖ్యేఽగ్నిభయాదికేచ నృపతే గాత్రాణి పృత్తా పున
స్సంవేశే చ విధి స్స్వనిర్మితగృహే సర్వం విచింత్యం బుధైః. 285

వ్యా.—ధాన్య మితి. దక్షిణపార్శ్వకే స్థితం అభిజిత్సహితనక్షత్రచతుష్టయం ధాన్యం ప్రకురుతే అధో అనంతరం పృష్ఠే చరమాంగే త్రయం నక్షత్రత్రితయం సంపదం ప్రకురుతే వక్త్రే ఆననే భత్రితయం నక్షత్రత్రితయం పశూన్ ప్రకురుతే. ఇదమేవ వృషాఖ్యం చక్రం వృషభచక్రమిత్యుచ్యతే ఇదం చక్రం ద్వంద్వాఖ్యే ద్వంద్వయుద్ధే, అగ్నిభయాదికే చ నృపతేః రాజ్ఞః యాత్రానివృత్తౌ ప్రతిప్రయాణే పునస్సంవేశే రాజ్ఞాం యాత్రానివృత్తానాం పునర్గృహప్రవేశేచ స్వనిర్మితగృహే నూతనగృహప్రవేశేచ అయం విధిః పర్యాలోచనీయః. బుధైః పండితైః సర్వం పూర్వోక్తం విచింత్యం సమ్యగ్విచార్యమ్.



అవ. రెండుశ్లోకములచే గృహప్రవేశవిషయమై వృషభచక్రగత నక్షత్రములకు ఫలములఁ జెప్పుచున్నాఁడు —

తా. వృషభాకార మగుచక్రమును వ్రాసి దానిశిరస్సు మొదలగు నవయవంబులయందీచెప్పఁబోయెడి తెఱంగున సూర్యుఁడున్న నక్షత్రము మొదలుగ వ్రాసి యది మొదలు నిత్యనక్షత్రమునకును గణనఁ జేయఁగా నానక్షత్రము చక్రరూపమై వృషభముయొక్క శిరస్థ్సములగు 3 నక్షత్రములలోనున్న మృత్యువును, ముందరికాళ్లలోనున్న ర నక్షత్రములైన దురవస్థను, వెనుకటికాళ్లయందున్న ర నక్షత్రములు చిరకాలముండుటను, తోఁకయందున్న మూఁడునక్షత్రములు దేశభ్రమణమును, ఎడమపార్శ్వమందున్న ర నక్షత్రములు ధనమును, కుడిప్రక్కనున్న ర నక్షత్రములు ధాన్యమును, పృష్ఠభాగమందున్న 3 నక్షత్రములు సంపదను, ముఖమందున్న 3 నక్షత్రములు పశువులనుం గలుగఁజేయుననియు, ఇదివృషభచక్రమనియు, నీచక్రము ద్వంద్వయుద్ధము జేయునప్పుడును, రాజులు యాత్రఁబోవునప్పుడును, మరల వచ్చునప్పుడును, నూతనగృహప్రవేశకాలమందును ఇత్యాదికార్యములయందుఁ బండితులచేఁ జూడఁదగిన దనియు ననుట.

అవ. అథ ద్వాభ్యాం కలశచక్రస్వరూపం నిరూపయన్ తద్గతనక్షత్రాణాం గృహప్రవేశవిషయే ఫలాన్యాహ —

చక్రం స్యాత్కలశస్వరూప మథ తత్సంలిఖ్య మూర్ధ్న్యేకభం
ప్రాగాద్యాసు చతుశ్చతుః ప్రతిదిశం చత్వారి తన్మధ్యమే,
కంఠే త్రీణి గుదే త్రయంచ విలిఖే ద్భానాం క్రమా త్తత్ఫలం
వక్ష్యేఽర్కాన్వితభాదిత శ్చ గణయే త్సంవేశధిష్ణ్యాంతతః. 286
శీర్షచ్ఛేద మథ ప్రవాస మభయం ధాన్యం తతో నిర్ధనం
గర్భస్రావ మథ శ్రియం గృహపతే ర్దద్యా చ్ఛతాయు స్సదా,
సంగ్రామాఖిలదుర్గశైలనగరప్రాసాదదేవాలయ
క్షేత్రారామగృహప్రవేశసమయే జ్ఞేయం హి చక్రద్వయమ్. 287

షష్ఠబిన్దు స్సమాప్తః.


వ్యా.—చక్ర మితి-శీర్షచ్ఛేద మితిచ. కలశస్వరూపం ఘటాకారం చక్రం యథా స్యా త్తథా సంలిఖ్య, అథ చక్రలేఖనానంతరం అర్కాన్వితభాదితః సూర్యాధిష్ఠిత నక్షత్రమారభ్య సంవేశధిష్ణ్యాంతతః గృహప్రవేశనక్షత్రపర్యంతం గణయేత్. అథ మూర్ధ్ని కలశశిరసి ఏకభం ఏకనక్షత్రం ప్రాగాద్యాసు ప్రాచీప్రభృతిచతుర్దిక్షు ప్రతిదిశం చతుశ్చతు ర్నక్షత్రాణి తన్మధ్యే చత్వారి కంఠే త్రీణి గుదే త్రయం చాభిజి ద్వర్జ్యం విలిఖేత్. భానాం మూర్ధాదిగతనక్షత్రాణాం క్రమా త్ఫలం వక్ష్యే యథా శిరోగతనక్షత్రే ప్రవేశశ్చే ద్గృహపతే శ్శిరశ్ఛేదం, కలశస్య ప్రాగ్భాగస్థితనక్షత్రచతుష్టయం ప్రవాసం సర్వదా దేశాంతరగమనం, దక్షిణభాగస్థితనక్షత్రచతుష్టయం అభయం భయాభావం, పశ్చిమభాగగతనక్షత్రచతుష్టయం ధాన్యం, ఉదగ్భాగగతనక్షత్రచతుష్టయం నిర్ధనం దారిద్ర్యం, మధ్యమగతనక్షత్రచతుష్టయం గర్భస్రావం, యజమానభార్యాయా ఇతి వేద్యం కంఠగతనక్షత్రత్రయం శ్రియం సంపదం, గుదస్థితనక్షత్రత్రియం శతాయు ర్దద్యాత్. సంగ్రామాఖిలదుర్గశైలనగరప్రాసాదదేవాలయక్షేత్రారామగృహప్రవేశసమయే యుద్ధదుర్గపర్వతపురప్రాసాదదేవాలయకృషిభూమ్యుద్యానవనగృహప్రవేశకాలే చక్రద్వయం వృషభకలశచక్రయో ర్ద్వయం జ్ఞేయం విచింత్యం హి.

శ్లో. యజ్వనా వేంకటాఖ్యేన రచితాయాం సతాం ముదే,
కాలామృతస్య టీకాయాం షష్ఠోఽయం బిన్దు రప్యభూత్.

అవ. రెండుశ్లోకములచేత కలశచక్రమునొందిన నక్షత్రములను ఫలములఁ జెప్పుచున్నాఁడు.—

తా. కలశాకారంబగు నొకచక్రమువ్రాసి యందు నీచెప్పఁబోయెడి క్రమంబున సూర్యుఁడున్న నక్షత్రము మొదలుగా, ౨౭ నక్షత్ర

ములును వ్రాసి యదిమొదలు గృహప్రవేశనక్షత్రమువఱకు నెంచఁగా నా ప్రవేశనక్షత్రము కలశశిరస్థ్సం బగు నొకనక్షత్రమై యున్న గృహపతి శిరచ్ఛేదంబును, కలశమునకు ప్రాగ్భాగమందున్న ౪ నక్షత్రములలో నొకటియైన నెల్లకాలము పరదేశగమనమును,దక్షిణభాగమందు



న్న ౪ లో నొకటియైన నిర్భయమును, పశ్చిమంబుననున్న౪-లో నొకటియైన ధాన్యమును, ఉత్తరంబుననున్న ౪-లో నొకటియైన దారిద్ర్యమును, మధ్యభాగముననున్న ౪-లో నొకటియైన గృహపతిభార్యకు గర్భస్రావంబును, కంఠస్థానమందున్న ౩-లో నొకటియైన సంపదయు, అధఃప్రదేశమందున్న ౩-లో నొకటియైనపూర్ణాయువుం గలుగును. ఈచెప్పఁబడిన వృషభకలశచక్రములు రెండును, యుద్ధ, దుర్గ, పర్వత, పుర, సౌధ, దేవతాలయ, కృషిభూమి,ఉద్యానవన,నూతనగృహములఁ బ్రవేశించునపుడు చూడవలయు ననుట.

షష్ఠబిందువు సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయ నమః.

కాలామృతే-సవ్యాఖ్యానే

సప్తమబిన్దుః.

అవ. అథ సకలదేవతాప్రతిష్ఠాకాలమాహ.—

శ్లో. వారేష్వేవ కవిజ్ఞజీవశశినాం శ్రోణత్రయే చోత్తరా
మైత్రాదిత్యకరద్వయాన్త్యశశభృద్దస్రప్రజేశోడుషు,
భద్రాపూర్ణజయాసు చోదగయనే శుక్రేజ్యయో ర్వ్యక్తయోః
కుర్యాత్కామదినం విహాయ చ కుహూం దేవప్రతిష్ఠాం శుభామ్.

వ్యా.—వారేష్వితి. కవిజ్ఞజీవశశినాం శుక్రబుధగురుచన్ద్రాణాం వారేషు, శ్రోణత్రయే శ్రవణధనిష్ఠాశతభిషక్త్రయే, ఉత్తరామైత్రాదిత్యకరద్వయాన్త్యశశభృద్దస్రప్రజేశోడుషు ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రానూరాధాపునర్వసూహస్తచిత్రారేవతీమృగశీర్షాశ్వినీరోహిణీనక్షత్రేషు, భద్రాపూర్ణజయాః భద్రతిథయః పూర్ణతిథయో జయతిథయశ్చ తాసు, ఉదగయనే ఉత్తరాయణే, శుక్రేజ్యయోః శుక్రబృహస్పత్యోః వ్యక్తయోః అనస్తంగతయో స్సతోః గురుశుక్రమౌఢ్యరాహిత్యే సతీత్యర్థః. జయతిథిషు కామదినం త్రయోదశీం, బూర్ణతిథిషు కుహూ మమావాస్యాం చ త్యక్త్వా పూర్వోక్తశుభదివసే శుభాం దేవప్రతిష్ఠాం కుర్యాత్.

అవ. సకలదేవతాప్రతిష్ఠలకు కాలమును జెప్పుచున్నాఁడు —

తా. ఉత్తరాయణమందు గురుశుక్రు లస్తమించకయుండఁగా, శుక్ర బుధ గురు సోమవారములును, శ్ర, ధ, శత, ఉఫ, ఉషా, ఉభా, అనూ, పున, హ, చి, రే, మృ, అశ్వి, రో ఈనక్షత్రములును, భద్రతిథులును, అమావాస్యావ్యతిరిక్తపూర్ణతిథులును, త్రయోదశీవ్యతిరిక్తజయతిథులును, ఇవి సకలదేవతాప్రతిష్ఠలకు ప్రశస్తము లనుట.

అవ. అథ పశుబన్ధనకాలమాహ.—

శ్లో. ఆర్ద్రాజైకపదాన్త్యమూలశశభృత్తోయాగ్నిభే ష్వర్థదం
శస్తం స్యాత్పశుబన్ధనం గురుభృగుబ్రధ్నాఖ్యవారేష్వపి,

త్యక్త్వా త్వష్ట్రజనార్దనోత్తరవిధీన్ దర్శం కలిం చాష్టమీం
చాంద్రం వా పశుజన్మవారమపి తచ్ఛేషా తిథిః శోభనా. 289

వ్యా—ఆర్ద్రేతి ఆర్ద్రాద్వైకపదాంత్యమూలశశభృత్తోయాగ్నిభేషు ఆర్ద్రాపూర్వాభాద్రారేవతీమూలామృగశీర్షపూర్వాషాఢాకృత్తికాను ఏతేషు సప్తనక్షత్రేషు గురుభృగుబ్రధ్నాఖ్యవారేషు గురుశుక్రాదిత్యవారేషు పశుబంధనం అర్థదం సంపత్కరం శస్తం ముఖ్యంస్యాత్. బంధనమితి గోష్ఠప్రవేశాదీనా ముపలక్షణం. త్వష్ట్రజనార్దనోత్తరవిధీన్ చిత్రాశ్రవణోత్తరాత్రయరోహిణీః దర్శ మమావాస్యాం కలిం చతుర్దశీం అష్టమీంచ కించ చాంద్రం సోమవాసరం పశుజన్మవాసరంచ త్యక్త్వా తచ్ఛేషా ఉక్తాతిరిక్తా తిథిః శోభనా శుభకరా. తిథి రిత్యుక్తాతిరిక్తవాసరర్క్షాదీనాము ప్యుపలక్షణమ్.

అవ. పశుబంధనకాలమును జెప్పుచున్నాఁడు.—

తా. ఆర్ద్ర, పూభా, రే, మూ, మృ, పూషా, కృ ఈ 7 నక్షత్రములును, గురుశుక్రభానువారములును, పశుబంధనగోష్ఠప్రవేశాదులకు ముఖ్యంబు లనియు, చి, శ్ర, ఉఫ, ఉషా, ఉభా, రోహిణి ఈనక్షత్రములును, అమావాస్య, చతుర్దశి, అష్టమి, సోమవారము పశుజన్మవారము లివి నిషిద్ధంబు లనియు, తక్కినతిథివారాదులు శుభకరము లనియు నభిప్రాయము. (గోష్ఠ మనఁగా బశువులదొడ్డి.)

అవ. అథ పైతృకప్రసంగం వివక్షుస్తావ త్తిథినిర్ణయ మాహ.—

యావంత్యో ఘటికా దినే విఘటికా స్సర్వాశ్చ కుర్యా త్సమం
కాలం పంచవిధం క్రమాచ్చ గణనా ప్రాత స్తత స్సంగవః,
మధ్యాహ్నోఽప్యపరాహ్ణ ఇత్యథ భవే త్సాయంతనీ మాసికే
దర్శే చాబ్దిక ఏవ వా పితృతిథి స్సా సర్వకాలా యది. 290

వ్యా—యావంత్య ఇతి. దినే దివాభాగే ఘటికా విఘటికాశ్చ యావంత్యః యావత్సంఖ్యాకా భవంతి తా స్సర్వా దినప్రమాణఘటికా విఘటికాశ్చ సమం ఆన్యూనానతిరిక్తం యథాతథా గణయేత్ కాలం పంచవిధం కుర్యాత్. స కాలః క్రమాత్ ప్రాతః సంగవః మధ్యాహ్నః అపరాహ్ణః, అథానంతరం సాయంతనీ చేతి పంచవిధో భవతి. యా తిథిః సర్వకాలా ఉక్తపంచవిధకాలవ్యాప్తా సా తిథిః మాసికే దర్శే ఆబ్దికే సాంవత్సరికే చయోగ్యా భవే దితి సామాన్యోక్తిః.

అవ. పితృక్రియావిధానమును దెలుపువాఁడై ముందు తిథినిర్ణయమును సామాన్యముగాఁ దెలియఁజేయుచున్నాఁడు.—

తా. అహఃప్రమాణఘటికల విఘటికలతోఁగూడ సమంబుగ నైదుభాగములు చేయఁగా నవి క్రమంబున ప్రాతస్సంగవమధ్యాహ్నాపరాహ్ణసాయంకాలము లనంబడును. ఈ ౫ విధములగు కాలముల యందు వ్యాపించియున్నతిథులుఆబ్దికాదిపితృక్రియలకు యోగ్యంబులు

అవ. అథ మాసికాదీనాం విశేష కాల మాహ.—

కార్యా సా ద్వ్యపరాహ్ణయో స్సమధికా సామ్యే తు పూర్వా ద్వయోః, పూర్వా సా యది న ద్వయో రథ పరా ప్రాగస్తకాలా ద్రవేః, సా నో చే త్త్రిముహూర్తగా పితృతిథి స్సాయంతనీ చే ద్ద్వయో స్స్యా దే వాత్ర పరాఽబ్దికే విధి రయం దర్శేఽథవా మాసికే. 291

వ్యా.—కార్యేతి. ద్వ్యపరాహ్ణయోః ద్వయో రపరాహ్ణయో ర్మధ్యే యా సమధికా యత్రాపరాహ్ణే అధికకాలవ్యాపినీ సా తిథిః కార్యా శ్రాద్ధే కార్యా. ద్వయో రపరాహ్ణయో స్సామ్యే తుల్యవ్యాపినీ తు పూర్వా పూర్వతిథిః. అత్రాయం విశేషః.తిథిక్షయే తు పూర్వా వృద్ధౌ సామ్యేఽపి పరేతి.తథా చోక్తం సుమంతునా. 'క్షీయమాణే తు పూర్వైవ వర్ధమానే తు వై పరా, సమత్వేపి తథైవాసా వపరాహ్ణద్వయే య దీతి. సా పితృతిథిః యది న ద్వయోః, ద్వయో రపరాహ్ణయోః న వ్యాపినీయది తదా రవే రస్తకాలాత్ ప్రాక్ సూర్యాస్తమయా త్పూర్వం సా తిథిః త్రిముహూర్తగా ముహూర్తత్రయవ్యాపినీ చేత్తదాఽపి పూర్వైవ. నోచేత్ రవేర స్తమయా త్ప్రాక్ త్రిముహూర్తగా న యది తదా పరా కార్యా. తిథే రపరాహ్ణవ్యాపిత్వాభావేఽపి కుతపకాలవ్యాపిత్వాత్. పితృతిథిః ద్వయో స్తిథ్యోః సాయంతనీ సాయంతనవ్యాపినీ స్స్యా ద్యది అత్రాపి పక్షే పరా ఆబ్దికే ప్రతిసాంవత్సరికే దర్శే అమావాస్యాయాం మాసికే చ సర్వవర్ణానాం అయం విధిః గ్రాహ్యః.

అవ రెండుదినములయం దొకతిథి వ్యాపించియుండుటవలనఁ గలిగెడి తిథిసందేహమును నివర్తింపఁ జేయుచున్నాఁడు.—

